www.navabhoomi.in | epaper.navabhoomi.in
RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక
Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
Navabhoomi daily fallows..
హైదరాబాద్ | 23 బుధవారం | ఏప్రిల్ 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 219
Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal, Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur






# భారీ ఉగ్రదాడి

- అనంతనాగ్ జిల్లాలోని పహల్‌గామ్‌లో దుర్ఘటన
- టూరిస్టులపై విచక్షణారహితంగా కాల్పులు
- 2 పర్యాటక బృందాలపై ఉగ్రవాదులు యథేచ్ఛగా కాల్పులు
- 26 మంది మృతి..39 మందికి గాయాలు..ఖండించిన మోదీ

2



న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో

జమ్మూ కాశ్మీర్‌లో భారీ ఉగ్రదాడి చోటు చేసుకుంది. ఈ ఘటనలో 26 మంది మృతి చెందారు. 39కి పైగా పర్యాటకులు, స్థానికేతరులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. సమాచారం అందిన వెం టనే భారీగా సైన్యం సంఘటన స్థలానికి తరలి వెళ్లింది. అనంతనాగ్ జిల్లాలోని పహల్‌గామ్‌లో మంగళవారం మధ్యాహ్నం ఈ ఘటన సంభవించింది. వేసవి సీజన్ కావడం వల్ల జమ్మూ కాశ్మీర్‌కు పర్యాటకుల తాకిడి భారీగా పెరిగింది. ఎడ తెరిపి లేకుండా అక్కడ మంచు కురుస్తోంది. మంచుకొండల అందాలను తిలకించడానికి వచ్చే సందర్శకులతో అక్కడి పర్యాటక ప్రాంతాలన్నీ కూడా పోటెత్తుతున్నాయి. హిల్ స్టేషన్ పహల్‌గామ్‌లో రద్దీ మరింత అధికంగా ఉంటోంది. ఈ పరిస్థితుల్లో ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. కాల్పులకు తెగబడ్డారు. ఈ మధ్యాహ్నం పహల్‌గావ్‌లో రెండు పర్యాటక బృందాలపై ఉగ్రవాదులు యథేచ్ఛగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో పలువురు పర్యాటకులు గాయపడ్డారు. వారిని హుటాహుటిన ఆసుపత్రులకు తరలించారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. పహల్‌గామ్‌లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందిన వెంటనే భద్రత బలగాలు సంఘటన స్థలానికి చేరుకున్నాయి. ఈ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తెచ్చుకున్నాయి. పికెట్‌ను ఏర్పాటు చేశాయి. పహల్‌గా మ్‌లోకి సాధారణ ప్రజలు, బయటి వ్యక్తులను ఎవ్వరినీ పంపించట్లేదు. ఒక్కడే ఈ కాల్పులు జరిపినట్లు ప్రత్యక్షసాక్షులు తెలియజేశారు. అతి సమీపం నుంచి అతను

# చైనా చేతికి కొత్త ఆయుధం



- చైనా చేతిలో కొత్త ఆయుధం.. ప్రయోగిస్తే బూడిదే!
- చైనా స్టేట్ షిప్‌బిల్డింగ్ కార్పొరేషన్ కొత్తగా అభివృద్ధి చేసిన
- హైడ్రోజన్ ఆధారిత విస్ఫోటక ఆయుధ ప్రయోగం విజయవంతం
- ఈ కొత్త పరికరం మెగ్నీషియం హైడ్రైడ్ అనే పదార్థాన్ని
- ఉపయోగించే రసాయనిక ప్రక్రియ ద్వారా వినియోగం

2

న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో

సైనిక ఆయుధ రంగంలో చైనా మరో కీలక, సంచలనాత్మక ముందడుగు వేసింది. చైనా స్టేట్ షిప్‌బిల్డింగ్ కార్పొరేషన్ కొత్తగా అభివృద్ధి చేసిన హైడ్రోజన్ ఆధారిత విస్ఫోటక ఆయుధాన్ని విజయవంతంగా పరీక్షించినట్లు ప్రకటించింది. ఇది తమ సైనిక సామర్థ్యాలలో ఒక అద్భుతమైన పురోగతికి తోడ్పడుతుందని చైనా తెలిపింది. అయితే, సంప్రదాయ హైడ్రోజన్ బాంబుల మాదిరిగా ఇది అణు సంలీనం పై ఆధారపడదు . ఈ కొత్త పరికరం మెగ్నీషియం హైడ్రైడ్ అనే పదార్థాన్ని ఉపయోగించే రసాయనిక ప్రక్రియ ద్వారా పనిచేస్తుంది. దీని ఫలితంగా శక్తివంతమైన అగ్నిగోళం ఏర్పడుతుంది, ఇది అణు పదార్థాలు ఏవీ లేకుండానే నిరంతరాయంగా అధిక ఉష్ణాన్ని ఉత్పత్తి చేయగలదు. అణు రహిత, విప్లవాత్మక ఆయుధం: చైనా పరీక్షించిన ఈ విప్లవాత్మక ఆయుధం కేవలం 2 కిలోల బరువు మాత్రమే ఉంటుంది. సంప్రదాయ అణు బాంబులు అణు చర్యల ద్వారా పనిచేస్తే, ఇది పూర్తిగా భిన్నమైన యంత్రాంగాన్ని కలిగి ఉంది. ఇది మెగ్నీషియం హైడ్రైడ్‌ను ఉపయోగిస్తుంది, ఇది సంప్రదాయ పీడన ట్యాంకుల కంటే గణనీయంగా అధిక సాంద్రతతో హైడ్రోజన్‌ను నిల్వ చేయగలదు. సాధారణ విస్ఫోటకంతో దీనిని పేల్చినప్పుడు, మెగ్నీషియం హైడ్రైడ్ వేగంగా విస్ఫోటనం చెంది హైడ్రోజన్ వాయువును విడుదల చేస్తుంది. ఈ వాయువు గాలితో కలవగానే మండటం ప్రారంభిస్తుంది. దీని ద్వారా

# లేడీ అఘోరీ అరెస్ట్

- 10 లక్షల రూపాయల మోసం కేసులో లేడీ అఘోరీని అరెస్ట్
- ఉత్తరప్రదేశ్,మధ్య ప్రదేశ్ సరిహద్దుల్లో అదుపులోకి
- లేడీ అఘోరీతో పాటు వర్షిణిని కూడా అక్కడినుంచి హైదరాబాద్‌కు
- పూజలు చేస్తానంటూ పదిలక్షలు వసూలు చేసినట్లు రంగారెడ్డి జిల్లా, శంకర్ పల్లి మండలం, ప్రొద్దుటూర్ మహిళ ఫిర్యాదు

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

కొత్త జంటకు హైదరాబాద్ పోలీసులు షాక్ ఇచ్చారు. ఉత్తరప్రదేశ్,మధ్య ప్రదేశ్ సరిహద్దుల్లో లేడీ అఘోరీతో పాటు వర్షిణిని కూడా అదుపులోకి తీసుకున్నారు. వారిద్దరినీ ప్రస్తుతం ఉత్తర ప్రదేశ్ నుంచి హైదరాబాద్ తీసుకుని వస్తున్నారు.

గత కొన్ని నెలల నుంచి లేడీ అఘోరీ పేరు సోషల్ మీడియాతో పాటు మీడియాలోనూ మారు మోగుతూ ఉంది. ఎప్పుడూ ఏదో ఒక వివాదంతో అఘోరీ వార్తలో నిలుస్తూ ఉంది. కొద్ది రోజుల క్రితం వర్షిణి అనే అమ్మాయిని పెళ్లి చేసుకుని అందరినీ ఆశ్చర్యపరిచింది. ప్రస్తుతం ఈ జంట ఉత్తర ప్రదేశ్‌లో ఉంది. కొత్తగా పెళ్లయిన ఈ జంటకు హైదరాబాద్ పోలీసులు షాక్ ఇచ్చారు. 10 లక్షల రూపాయల మోసం కేసులో లేడీ అఘోరీని అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్,మధ్య ప్రదేశ్ సరిహద్దుల్లో అదుపులోకి తీసుకున్నారు. లేడీ అఘోరీతో పాటు వర్షిణిని కూడా అక్కడినుంచి హైదరాబాద్‌కు తీసుకు వస్తున్నారు.

**నగ్న పూజల పేరుతో మోసం**

నగ్న పూజల పేరుతో లేడీ అఘోరీ తనను

# సుదీర్ఘ విచారణ

- లిక్కర్ స్కాంలో రాజ్ కసిరెడ్డిని 12 గం.పాటు సిట్ విచారణ
- పలు కీలక విషయాలను అధికారులు రాబట్టినట్లు సమాచారం

2



**విజయవాడ-నవభూమిబ్యూరో:** ఏపీ లిక్కర్ స్కాంలో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డి విచారణ ముగిసింది. సిట్ కార్యాలయంలో దాదాపు 12 గంటల పాటు విచారణ సాగింది. ఈ కేసుకు సంబంధించి సిట్ సేకరించిన ఆధారాలను చూపించి రాజ్ కసిరెడ్డిని అధికారులు ప్రశ్నించారు. కొన్ని అంశాలు తనకు తెలియదని, సంబంధం లేదని కసిరెడ్డి చెప్పినట్లు సమాచారం. మద్యం కుంభకోణంలో కసిరెడ్డి నుంచి సిట్ బృందం కీలక సమాచారం రాబట్టినట్లు తెలుస్తోంది. విచారణ ముగిసిన తర్వాత వైద్య పరీక్షల నిమిత్తం రాజ్‌ను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం కసిరెడ్డిని విజయవాడ కోర్టులో సిట్ అధికారులు హాజరుపర్చనున్నారు.గత ప్రభుత్వ హయాంలో మద్యం కుంభకోణానికి సంబంధించి రాజ్ కసిరెడ్డి కీలక సూత్రధారిగా సిట్ అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో పలుమార్లు రాజ్‌కు నోటీసులు ఇచ్చినప్పటికీ దుమ్మాకొట్టేశారు. సిట్ అధికారులకు సహకరించకుండా తప్పించుకుని తిరుగుతుండటంతో అతడిపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ క్రమంలో నిన్న శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కసిరెడ్డిని అరెస్ట్ చేశారు పోలీసులు. రాత్రి సమయంలో హైదరాబాద్ నుంచి విజయవాడ సిట్ కార్యాలయానికి తీసుకొచ్చారు. ఈరోజు తెల్లవారుజామున నాలుగు

# పీఎస్ఆర్ అరెస్ట్

- ముంబై నటి జెత్వానీ కేసులో పీఎస్ఆర్ అరెస్ట్
- హైదరాబాద్‌లోని కుందన్‌బాగ్‌లో పీఎస్ఆర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- అక్కడనుండి విజయవాడ సీఐడీ కార్యాలయానికి తీసుకొచ్చి విచారించిన పోలీసులు

2



**అమరావతి-నవభూమిబ్యూరో:** ఇంటెలిజెన్స్ మాజీ డీజీ పీఎస్ఆర్ ఆంజనేయులును ఏపీ పోలీసులు విజయవాడకు తీసుకువచ్చారు. కాసేపటి క్రితమే విజయవాడ సీఐడీ రీజినల్ కార్యాలయానికి ఆంజనేయులును తరలించారు. ముంబై నటి జెత్వానీ కేసుకు సంబంధించి, వైసీపీ హయాంలో అనేక కేసుల్లో పాల్పడిన అక్రమాలకు సంబంధించి విచారణ జరుగనుంది. నటి జెత్వానీ వేధింపుల కేసులో పీఎస్ఆర్‌ను హైదరాబాద్‌లో అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం విజయవాడ సీఐడీ కార్యాలయంలో పీఎస్ఆర్‌ను విచారించి ఆయన స్టేట్‌మెంట్‌ను రికార్డు చేయనున్నారు. అయితే ఈ కేసుకు సంబంధించి ఇప్పటి వరకు ఆయన బెయిల్‌కు కూడా అప్లై చేయలేదు. సోమవారం ఉదయం హైదరాబాద్‌లోని కుందన్‌బాగ్‌లో పీఎస్ఆర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు అక్కడి నుంచి మొయినాబాద్ పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇచ్చి.. ఆపై

# హిరోషిమాలో సీఎం టీమ్

- జపాన్‌లోని హిరోషిమా ప్రి ఫెక్చర్ (రాష్ట్ర ప్రభుత్వం)ను సందర్శించిన సీఎం టీం
- హిరోషిమా డిప్యూటీ గవర్నర్‌తో సమావేశం:పరస్పర సహకారంపై చర్చ
- తెలంగాణ, హిరోషిమా కలిసి పని చేయగలిగే రంగాలపై విస్తృతంగా చర్చలు
- హిరోషిమాకు పలు ప్రతిపాదనలను సిద్ధం చేసిన రేవంత్ టీం



హైదరాబాద్-నవభూమిబ్యూరో

రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డితో పాటు పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు నేతృత్వంలోని తెలంగాణ అధికారుల బృందం జపాన్‌లోని హిరోషిమా ప్రి ఫెక్చర్ (రాష్ట్ర ప్రభుత్వం) ను సందర్శించింది. ఈ సందర్భంగా హిరోషిమా డిప్యూటీ గవర్నర్‌తో సమావేశమయ్యారు. రెండు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హిరోషిమా ప్రభుత్వ ఆతిథ్యానికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శాంతితో పాటు సాంకేతిక పురోగతిలో హిరోషిమా ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు సాధించిందని అన్నారు. తెలంగాణ కూడా కొత్త ఆవిష్కరణలు, సుస్థిర విధానాలు, శాంతియుత వాతావరణానికి కట్టుబడి ఉందని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, తెలంగాణ, హిరోషిమా కలిసి పని చేయగలిగే రంగాలపై విస్తృతంగా చర్చలు జరిపారు. దేశంలోనే మొదటి రాష్ట్రంగా తెలంగాణ" వ్యర్థాల నుంచి ఇంధనం లాంటి క్లీన్ టెక్నాలజీ, మున్సిపాలిటీల్లో వ్యర్థాల ప్రాసెసింగ్, మురుగు నీటి శుద్ధి, పునరుత్పాదక విద్యుత్తు ప్రాజెక్టులు, అర్బన్ ఇన్నోవేషన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, హైదరాబాద్లో విపత్తుల నివారణ డిజైన్లు, భూగర్భ మెట్రో ఇంజనీరింగ్, స్మార్ట్ సిటీ సొల్యూషన్స్, పారిశ్రామిక సహకారం, ఎలక్ట్రిక్ వాహనాలు, ఎలక్ట్రానిక్స్, అధునాతన ఉత్పత్తుల తయారీకి హిరోషిమా-తెలంగాణ ఆటోమోటివ్ అండ్ మొబిలిటీ కారిడార్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలను ప్రస్తావించారు.

వీటితో పాటు విద్య, సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాలు, హిరోషిమా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో తెలంగాణలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల మధ్య సంబంధాలు, పరిశోధనలకు సహకారం, తెలంగాణ సంస్కృతి, శాంతి, పర్యాటకం, పీస్ పార్క్, సాంస్కృతిక ప్రదర్శనలు, బౌద్ధ వారసత్వానికి సహకరించాలని కోరారు.

# పిల్లాడి కడుపులో 100 గ్రా. గోల్డ్

- చైనాకు చెందిన క్షియాన్ అనే 11 ఏళ్ల బాలుడు కొద్దిరోజుల
- క్రితం 100 గ్రాముల బంగారం బారుతో ఆడుకుంటూ మింగేశాడు
- ఆపరేషన్ చేసి వెలికితీసిన డాక్టర్లు..బాలుడు సేఫ్

2



**విజయవాడ-నవభూమిబ్యూరో:** బంగారం ధరలు జెట్టు స్పీడులో దూసుకుపోతున్నాయి. 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర లక్ష రూపాయలకు చేరింది. రానున్న రోజుల్లో బంగారం ధరలు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. ఫంక్షన్ల కోసం పెద్ద మొత్తంలో బంగారం కొనాలనుకునే వారికి చుక్కలు కనిపిస్తున్నాయి. మరీ ముఖ్యంగా పేద, మధ్య తరగతి వాళ్లు బంగారం కొనే పరిస్థితి లేకుండా పోయింది. ఓ వైపు బంగార ధరలు పెరిగి పేద, మధ్య తరగతి వాళ్లు ఇబ్బందులు పడుతుంటే.. ఓ పిల్లాడి కడుపులో ఏకంగా పది లక్షల రూపాయలు విలువ చేసే బంగారం బయటపడింది. కడుపులో బంగారం చూసి డాక్టర్లు కూడా షాక్ అయ్యారు.

ఈ సంఘటన చైనాలో ఆలస్యంగా వెలుగు చూసింది. ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. చైనాకు చెందిన క్షియాన్ అనే 11 ఏళ్ల బాలుడు కొద్దిరోజుల క్రితం 100 గ్రాముల బంగారం బారుతో ఆడుకుంటూ ఉన్నాడు. ఈ నేపథ్యంలోనే పొరపాటున దాన్ని మింగేశాడు. అది కాస్తా పెద్ద పేగుల్లోకి వెళ్లి ఆగింది. బయటకు రాలేదు. దీంతో అతడి కడుపు ఉబ్బిపోయింది. నొప్పి కానీ, ఇతర ఏ ఇబ్బంది కలుగలేదు. పిల్లాడు బంగారం మింగేశాడని తెలియగానే తల్లిదండ్రులు అతడ్ని ఆస్పత్రికి తీసుకెళ్లారు. అతడ్ని ఎక్స్ రే చేసిన డాక్టర్లు అంత పెద్ద బంగారం బారు కడుపులో ఉండంతో ఆశ్చర్యపోయారు.

మొదట మందుల ద్వారా దాన్ని బయటకు రప్పించే ప్రయత్నం చేద్దామని భావించారు. 2 రోజులు గడిచినా అది బయటకు రాలేదు. అది అలాగే ఉంటే ప్రేగు దెబ్బ తింటుందని

# నిర్మిస్తే కూల్చేస్తాం..

- హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ వార్నింగ్!
- ఇటీవల హఫీజ్ పేట, రాయదుర్గం ప్రాంతాలలో
- రూ.4 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూమి స్వాధీనం
- ఏపీ రాష్ట్రానికి చెందిన ఒక ఎమ్మెల్యే ఆక్రమించిన భూములు గుర్తించి చర్యలు

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

హైదరాబాద్ నగరంలో అక్రమ నిర్మాణాలపైన హైడ్రా అధికారులు ఉక్కు పాదం మోపుతున్నారు. అక్రమంగా భూములు కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టే వారికి నోటీసులు ఇచ్చి కూల్చివేతలకు పాల్పడుతున్నారు. హైదరాబాద్ నగర పరిధిలో సరైన అనుమతులు లేని భవనాల కూల్చివేతలు తప్పవని పదేపదే హెచ్చరిస్తున్నారు. అక్రమార్కుల వెన్నులో వణుకు పుట్టిస్తున్నారు హైడ్రా అధికారులు. ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతున్న హైడ్రా ముఖ్యంగా చెరువుల పరిధిలో, ఎఫ్ టి ఎల్ పరిధిలో చేపట్టిన నిర్మాణాలను బుల్డోజర్ లతో తొలగిస్తున్నారు. నిర్మాణాలను తొలగించకూడదని చేసే ఒత్తిడి లను లెక్కచేయకుండా హైడ్రా అధికారులు ఉక్కు పాదం మోపుతున్నారు. చిన్నా, పెద్దా అన్న తేడా లేకుండా ఎవరైనా కబ్జా చేస్తే వదిలేదే లేదని తేల్చి చెప్తున్నారు. ఎవరినైనా ఆక్రమణలకు పాల్పడితే వదలమంటున్న హైడ్రా ఇటీవల హఫీజ్ పేట, రాయదుర్గం ప్రాంతాలలో దాదాపు నాలుగు వేల కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. ఆంధ్రప్రదేశ్

# లెక్చరర్‌ను చెప్పుతో కొట్టిన విద్యార్థిని

- ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లాలో ఘటన
- ఫోన్ తీసుకొని తిరిగి ఇవ్వలేదన్న కోపంతో లెక్చరర్‌ని చెప్పుతో దాడి చేసిన విద్యార్థిని
- సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన వీడియో

2



విజయనగరం-నవభూమిబ్యూరో

ఈ కాలంలో గురువులు, విద్యార్థుల మధ్య సంబంధాలు బాగా దెబ్బతిన్నాయి. పిల్లలు చదువు చెప్పే గురువులంటే లెక్కచేయటం లేదు. ఒకప్పుడు గురువులు పిల్లల్ని చావగొట్టినా.. నోరు మెదిపేవారు కాదు. తల్లిదండ్రులు కూడా 'చదువు చెప్పే వాడు కొడితే ఏముంది?' అనే వారు. ఇప్పుడు పరిస్థితి మారింది. తల్లిదండ్రులు కొట్టినా పిల్లలు సహించటం లేదు. అలాంటిది గురువులు ఇబ్బంది పెడితే ఊరుకుంటారా?.. తాజాగా, ఓ కాలేజీలో ఓ విద్యార్థిని లెక్చరర్‌పై చెప్పుతో దాడి చేసింది. తన మొబైల్ ఫోన్ తీసుకుని ఇవ్వలేదన్న కోపంతో ఆ విద్యార్థిని ఈ పని చేసింది.


ఈ సంఘటన ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లాలో చోటుచేసుకుంది. ఆ వివరాల్లోకి వెళితే.. విజయనగరంలో ఓ కాలేజీలో చదువుతున్న విద్యార్థిని ఫోన్‌ను లెక్చరర్ తీసుకుంది. విద్యార్థిని తన ఫోన్ తిరిగి ఇవ్వమని అడిగింది. ఆ లెక్చరర్ ఇందుకు ఒప్పుకోలేదు. ఈ నేపథ్యంలోనే విద్యార్థిని లెక్చరర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆమెను తిట్టసాగింది. తన ఫోన్ తిరిగి ఇవ్వకపోతే చెప్పుతో కొడతానని విద్యార్థిని అంది. ఆ వెంటనే తన చెప్పు తీసి లెక్చరర్‌పై దాడి చేసింది. ఇష్టం వచ్చినట్లు కొట్టసాగింది. దీంతో అక్కడున్న వారంతా షాక్ అయ్యారు.

పీటీ టీచర్‌తో పాటు ఇంకో లేడీ వచ్చి విద్యార్థినిని పక్కకు తీసుకువచ్చారు. ఈ గొడవకు లెక్చరర్ ఫోన్ తీసుకోవటం ఓ కారణం అయితే.. ఫోన్లను తీసుకుని అధికంగా ఫైన్లు వేయటం మరో కారణంగా తెలుస్తోంది. 12 వేల రూపాయల ఫోన్ తీసుకుని ఇవ్వకపోవటంతో విద్యార్థిని గొడవకు దిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా

# గద్దర్ తెలంగాణ చలనచిత్ర అవార్డులు..



**హైదరాబాద్-నవభూమి:** గద్దర్ తెలంగాణ చలనచిత్ర అవార్డులు సినీ నిర్మాత దిల్ రాజు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో .. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు.. జూన్ 14న భారీ స్దాయిలో ఈ అవార్డుల వేడుక జరగనుంది. మంగళవారం నుంచి జ్యూరీ సభ్యులు సినిమాలను చూసిన అనంతరం ఎంపిక చేస్తారు. ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి మాట్లాడుతూ.. జూన్ 14న హైటెక్స్‌లో గద్దర్ అవార్డుల వేడుకను జరపనున్నట్లు చెప్పారు. తెలంగాణా రాష్ట్రంలో మొదటిసారిగా గద్దర్ పేరుతో అవార్డులు ఇస్తున్నామని చెప్పారు.
భట్టి విక్రమార్క మాట్లాడుతూ..
తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత తొలిసారిగా జరగనున్న అవార్డుల వేడుకని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. దురదృష్టం .. దశాబ్దకాలంలో ఎలాంటి అవార్డులు పోత్సాహకాలు సినీ పరిశ్రమ చూడలేకపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సినీ పరిశ్రమను ప్రోత్సహించిందని, ఎక్కడో ఉన్న సిని పరిశ్రమను ఇక్కడకు తీసుకురావటం.. ఫిలింనగర్ ఏర్లాటు.. కార్మికులకు హౌసింగ్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేసిందని అన్నారు. విలువలతో కూడిన సమాజ నిర్మాణం కోసం తనవంతు కృషి చెస్తున్నానని, సినిమా పరిశ్రమను ఎంకరేజ్ చేయాల్సిన అవసరం ఉందని సిఎం రేవంత్ రెడ్డి గద్దర్ చలనచిత్ర అవార్డులను ఇవ్వాలని నిర్ణయించారని భట్టి విక్రమార్క అన్నారు.
ఎన్ని విమర్శలు వచ్చినా..గద్దర్ తెలంగాణా సంస్కృతి భావాజాలాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పారని, ఒక శతాబ్దానికి ఓ మనిషి అలాంటివారు పుడతారని భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావానికి గద్దర్ తన పాటలతో కృషి చేశారని కొనియాడారు. అలాంటి వ్యక్తి పేరు మీద అవార్డులు ఇస్తున్నామన్నారు.



## తెలంగాణలో భానుడి భగభగలు.. వడదెబ్బతో ఒక్కరోజే 9 మంది మృతి



**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణలో భానుడు ఉగ్రరూపం దాల్చుతున్నాడు. పలు ప్రాంతాల్లో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం 9 తర్వాత బయటకు వెళ్లే పరిస్థితి లేకుండా ఉంది. 10 గంటలకే రాష్ట్రంలోని ప్రధాన రహదారులు నిర్మానుష్యంగా మారుతున్నాయి. మధ్యాహ్నం వేళల్లో అయితే నిప్పుల కుంపటిగా మారుతోంది. తీవ్రమైన ఎండలు, ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. తెలంగాణ వ్యాప్తంగా సోమవారం (ఏప్రిల్ 21) ఒక్కరోజే వడదెబ్బతో 9 మంది మరణించారు. ఖమ్మం, కరీంనగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ముగ్గురు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ముగ్గురు, వరంగల్ జిల్లాలో ముగ్గురు చొప్పున ప్రాణాలు కోల్పోయారు. కామారెడ్డి జిల్లా బిచ్కుందలో అత్యధికంగా 44 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. నేటి నుంచి వచ్చే మూడు రోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలను టచ్ చేస్తుందని అంటున్నారు. మిగతా జిల్లాల్లోనూ చాలా ప్రాంతాల్లో 42 నుంచి 44 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఛాన్స్ ఉందని పేర్కొంటున్నారు. హైదరాబాద్ నగరంలో 41-42 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదుకావొచ్చునని హెచ్చరిస్తున్నారు. మధ్యాహ్నం పూట అవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దని, తరచూ నీళ్లు తాగుతూ ఉండాలని నిపుణులు సూచించారు.
వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు
నీరు ఎక్కువగా తాగాలి. మజ్జిగ, కొబ్బరి నీరు, నిమ్మరసం వంటి ద్రవాలు తీసుకోవాలి.
వదులుగా ఉండే దుస్తులు ధరించాలి. లేత రంగుల్లో, కాటన్ వంటి తేలికపాటి దుస్తులు వేసుకోవాలి.
ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో బయటకు వెళ్లకపోవడం మంచిది. ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల మధ్య ఎండ తీవ్రంగా ఉంటుంది. అత్యవసరమైతే గొడుగు, టోపీ వంటివి ఉపయోగించాలి.
శరీరాన్ని చల్లగా ఉంచుకోవాలి. తరచుగా చల్లటి నీటితో ముఖం, మెడ కడుక్కోవాలి లేదా స్నానం చేయాలి.
ఆల్కహాల్, కెఫీన్ కలిగిన పానీయాలకు దూరంగా ఉండాలి. ఇవి శరీరాన్ని డీహైడ్రేట్ చేస్తాయి.
మసాలా ఫుడ్స్ కాకుండా తేలికపాటి ఆహారం తీసుకోవాలి. సులభంగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవడం మంచిది.
బయటకు వెళ్లేటప్పుడు నీళ్ల బాటిల్ తప్పకుండా తీసుకెళ్లాలి.
పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలి.
ఎండలో శారీరక శ్రమను తగ్గించుకోవాలి.కళ్లు మంటగా అనిపించినా, తల తిరిగినట్టు అనిపించినా వెంటనే చల్లని ప్రదేశానికి వెళ్లి విశ్రాంతి తీసుకోవాలి. అత్యవసరమైతే డాక్టర్ వద్దకు వెళ్లాలి.

## లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి



**హైదరాబాద్-నవభూమి:** హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. రేపు (బుధవారం) ఉదయం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరుగనుంది. బ్యాలెట్ పద్దతిలో ఎన్నికల జరుగనుంది. ఏప్రిల్ 25న (శుక్రవారం) కౌంటింగ్ జరుగనుంది. జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలోనే పోలింగ్, కౌంటింగ్ నిర్వహించనున్నారు. కౌంటింగ్ కోసం ఓ మైక్రో అబ్జర్వర్, ఓ కౌంటింగ్ సూపర్‌వైజరు, ఇద్దరు సహాయకులతో ఓ బృందాన్ని నియమించారు. ఎన్నికల కోసం జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒకటి కార్పొరేటర్లకు, మరొకటి ఎక్స్ ఆఫీషియో సభ్యులకు పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంఐఎం, బీజేపీ పార్టీలు పోటీలో ఉన్నాయి. ఎంఐఎం అభ్యర్థిగా మీర్జా రియాజ్ ఉల్ హాసన్, బీజేపీ అభ్యర్థి గా గౌతమ్ రావు బరిలో ఉన్నారు. హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లుగా హైదరాబాద్ జిల్లాకు చెందిన జీహెచ్‌ఎంసీ కార్పొరేటర్లు, ఎక్స్ ఆఫీషియో మెంబర్స్‌గా జిల్లాలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మొత్తం ఓటర్లు 112, కార్పొరేటర్లు 81,ఎక్స్ ఆఫీషియో సభ్యులు 31 మంది ఓటు వేయనున్నారు.
**పార్టీల బలాబలాలు**
ఈ ఎన్నికల్లో పోటీ చేయబోయే పార్టీ బలాబలాను ఇప్పుడు చూద్దాం. ఎంఐఎం పార్టీకి 41 కార్పొరేటర్లు, 9 ఎక్స్ ఆఫీషియో సభ్యులు కలిపి మొత్తం 50 మంది ఉన్నారు. అలాగే బీజేపీకి 18 మంది కార్పొరేటర్లు, 6గురు ఎక్స్ ఆఫీషియో సభ్యులతో కలిపి మొత్తం 24 మంది ఉన్నారు. ఇటు కాంగ్రెస్‌కు ఏడుగురు కార్పొరేటర్లు, ఏడుగురు ఎక్స్ ఆఫీషియో సభ్యులు సహా మొత్తం 14 మంది ఉన్నారు. బీఆర్‌ఎస్‌కు 15 మంది కార్పొరేటర్లు, 9 మంది ఎక్స్ ఆఫీషియో సభ్యులు కలిపి మొత్తం 24మంది ఉన్నారు. సరిపడా సంఖ్యా బలం లేకపోయినప్పటికీ హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ తొలిసారి బరిలో నిలిచింది. ఇరవై రెండేళ్లుగా ఏకగ్రీవం అవుతున్న హైదరాబాద్ జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికలు ఏకగ్రీవం అవుతున్న విషయం తెలిసిందే. 22 ఏళ్ళ తర్వాత హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలకు పోలింగ్ జరుగుతోంది. దీంతో ఈ ఎన్నికల్లో ఎవరు నెగ్గుతారు అనే ఉత్కంఠ నెలకొంది.కాగా.. మే 1న ప్రస్తుత ఎమ్మెల్సీ ప్రభాకర్ పదవీకాలం ముగియనుండటంతో హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు మార్చి 24న ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. మార్చి 28న నోటిఫికేషన్ వచ్చింది. ఏప్రిల్ 4 వరకు నామినేషన్లను స్వీకరించడం జరిగింది. ఏప్రిల్ 7న నామినేషన్లను పరిశీలించగా.. ఏప్రిల్ 9 నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువుగా నిర్ణయించారు. ఇక ఏప్రిల్ 23 పోలింగ్, ఏప్రిల్ 25న ఓట్ల లెక్కింపు జరుగనుంది.

# హైదరాబాద్‌కు అఘోరి



**హైదరాబాద్-నవభూమి:** తెలుగు రాష్ట్రాలను కుదిపేసిన అఘోరి-వర్షిణి ఉదంతంలో అనూహ్యమైన ట్విస్ట్ చోటు చేసుకుంది. తాను అఘోరి మొదటి భార్యనంటూ తెరపైకి వచ్చిన రాధిక ఫిర్యాదుతో తెలంగాణ పోలీసులు రంగంలోకి దిగారు. ఉత్తరప్రదేశ్‌లో మకాం వేసిన లేడీ అఘోరిని అదుపులోకి తీసుకున్నారు. అంతేకాదు.. అతడితో సహజీవనం చేస్తున్న బి.టెక్ విద్యార్థిని శ్రీ వర్షిణిని కూడా పోలీసులు తమ అదుపులో ఉంచుకున్నారు. వీరిద్దరినీ ప్రస్తుతం హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది.గత కొంతకాలంగా అఘోరి, వర్షిణిల వ్యవహారం మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. వీరిద్దరి మధ్య ఉన్న సంబంధంపై అనేక అనుమానాలు, ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో రాధిక అనే మహిళ సంచలన ప్రకటన చేశారు. తాను అఘోరి మొదటి భార్యనని, అతడు తనను మోసం చేశాడని ఆమె మోకిలా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును ప్రాథమికంగా స్వీకరించిన పోలీసులు వెంటనే దర్యాప్తు ప్రారంభించారు.
దర్యాప్తు కొనసాగుతుండగానే.. అఘోరి, వర్షిణిలు ఉత్తరప్రదేశ్‌లో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వెంటనే తెలంగాణ పోలీసులు అక్కడికి చేరుకుని స్థానిక పోలీసుల సహకారంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. రాధిక ఫిర్యాదుతో పాటు.. అఘోరిపై మరికొన్ని తీవ్రమైన ఆరోపణలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా ఒక మహిళా సినీ నిర్మాతను పూజల పేరుతో భారీగా డబ్బులు తీసుకుని మోసం చేశారన్న ఆరోపణపై కూడా పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.
**అసలు ఈ అఘోరి ఎవరు..?**
అతడి అసలు పేరు శ్రీనివాస్ అని తెలుస్తోంది. అతడి అఘోరి వేషధారణపై కూడా అనేక అనుమానాలు ఉన్నాయి. కొన్ని అఘోరి అఖారాలు సైతం ఇతడిని అఘోరిగా గుర్తించలేదని వార్తలు వినిపిస్తున్నాయి. మరోవైపు.. వర్షిణి తల్లిదండ్రులు కూడా తమ కుమార్తెను అఘోరి మోసం చేశాడని ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేయడం ఈ కేసును మరింత జటిలం చేసింది. తమ కుమార్తెను మాయమాటలతో లోబరుచుకున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం అరెస్టయిన అఘోరి, వర్షిణిలను హైదరాబాద్‌కు తీసుకువచ్చేందుకు పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారు. వారు నగరానికి చేరుకున్న తర్వాత వారిని విచారించే అవకాశం ఉంది. ఈ అరెస్టుతో ఈ సంచలనాత్మక వ్యవహారంలో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. అఘోరి మోసాలు ఒక్క రాధిక, సినీ నిర్మాతకు మాత్రమే పరిమితమా లేక మరికొందరు కూడా బాధితులుగా ఉన్నారా అనే కోణంలో కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసు తెలుగు రాష్ట్రాల్లో ఎలాంటి సంచలనాలకు దారి తీస్తుందో వేచి చూడాలి.

## పర్యాటకులకు అలర్ట్.. అంబేద్కర్ విగ్రహ సందర్శన నిలిపివేత..



**హైదరాబాద్-నవభూమి:** హైదరాబాద్ నడిబొడ్డున కొలువుదీరిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం.. రాజ్యాంగ నిర్మాతకు ఘనమైన నివాళిగా నిలుస్తోంది. ఈ స్ఫూర్తిదాయకమైన విగ్రహాన్ని సందర్శించేందుకు ప్రజలు ఎంతో ఉత్సాహం చూపుతున్నప్పటికీ.. అధికారులు తాత్కాలికంగా సందర్శనను నిలిపివేశారు. ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రత్యేకంగా అనుమతించిన తర్వాత.. సోమవారం నుంచి మళ్లీ నిలిపివేయడానికి కారణం మ్యూజియంలో కొన్ని అత్యాధునిక పరికరాలు ఏర్పాటు చేయవలసి ఉండటమే కాకుండా.. స్వల్ప మరమ్మతులు కూడా చేపట్టవలసి ఉంది.ఈ పనులు పూర్తయిన వెంటనే విగ్రహ ప్రాంగణం పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి వస్తుందని అధికారులు తెలియజేశారు. ఈ విషయాన్ని నగర పౌరులు గమనించవలసిందిగా వారు విజ్ఞప్తి చేస్తున్నారు. డాక్టర్ అంబేద్కర్ ఆశయాలకు, ఆయన చేసిన అవిరళ పోరాటానికి ఒక సజీవ సాక్ష్యం ఈ విగ్రహం. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి మరువలేనిది. ఆయన రూపొందించిన భారత రాజ్యాంగం ఈ దేశానికి ఒక దిక్సూచిలాంటిది. అలాంటి మహనీయుడి స్మారక చిహ్నం హైదరాబాద్‌లో నెలకొల్పడం ప్రతి తెలంగాణా పౌరుడికి గర్వకారణం.
**విగ్రహం బేస్‌మెంట్‌లోనూ మ్యూజియం**
హైదరాబాద్‌లో 2013 సంవత్సరం ఏప్రిల్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని నాటి సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఆవిష్కరించిన విషయం తెలిసిందే. 125 అడుగుల ఎత్తయిన ఈ విగ్రహం కోసం తెలంగాణ ప్రభుత్వం రూ.146 కోట్లు ఖర్చు చేసింది. ట్యాంక్ బండ్ ఎదురుగా కొలువుదీరిన అంబేద్కర్ విగ్రహం ఎత్తు 125 అడుగులు కాగా.. బేస్‌మెంట్ ఎత్తు 50 అడుగులు. ఎన్టీఆర్ గార్డెన్స్ పక్కన 11.4 ఎకరాల విస్తీర్ణంలో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహం బేస్‌మెంట్‌లోనూ మ్యూజియం, లైబ్రరీ, కాన్ఫరెన్స్ హాల్ ఏర్పాటు చేశారు. అంబేద్కర్ విగ్రహం నిర్మాణం కోసం 791 టన్నుల స్టీల్, 96 మెట్రిక్ టన్నుల ఇత్తడిని ఉపయోగించారు.
**దేశంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహం.. ప్రత్యేకతలు ఇవే..!**
ప్రముఖ శిల్పులచే అత్యంత కళాత్మకంగా ఈ విగ్రహాన్ని మలచారు. అంతేకాకుండా.. విగ్రహం చుట్టూ ఒక విశాలమైన ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. ఈ ప్రాంగణంలో అంబేద్కర్ జీవిత చరిత్రను తెలిపే ఒక అద్భుతమైన మ్యూజియం, వివిధ సమావేశాల కోసం ఒక పెద్ద సమావేశ మందిరం వంటి సౌకర్యాలు కూడా ఉన్నాయి.
సందర్శకులు అంబేద్కర్ జీవితంలోని ముఖ్య ఘట్టాలను తెలుసుకోవడానికి... ఆయన గొప్ప ఆశయాలను గుర్తుచేసుకోవడానికి ఈ ప్రదేశం ఒక ఉత్తమ వేదికగా నిలుస్తుంది. మ్యూజియంలో మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించనున్నారు. దీని తర్వాత మళ్లీ ప్రజలకు అందుబాటులోకి రానుందని అధికారులు తెలిపారు. అప్పటివరకు నగరవాసులు సహకరించాలని, అధికారులు తీసుకుంటున్న చర్యలను అర్థం చేసుకోవాలని కోరుతున్నారు.

# చైనా చేతికి కొత్త ఆయుధం

**(1వపేజీ తరువాయి)**1,000 కంటే ఎక్కువ ఉష్ణోగ్రతను చేరుకోగల శక్తివంతమైన అగ్నిగోళం ఏర్పడుతుంది. ఇది పేలుళ్ల ద్వారా ఉత్పత్తి అయ్యే ఉష్ణోగ్రత కంటే చాలా రెట్లు అధికం. %జూాజ% లోని ప్రముఖ పరిశోధకుడు వాంగ్ జుఫెంగ్ ప్రకారం, హైడ్రోజన్ వాయువు చాలా తక్కువ శక్తితో మండటం ప్రారంభించడమే కాకుండా, విశాలమైన పేలుడు పరిధిని కలిగి ఉంటుంది . మంటలు అత్యంత వేగంగా బయటకు విస్తరిస్తాయి. ఈ ప్రత్యేకమైన విస్ఫోటకం అల్యూమినియం మిశ్రమాల వంటి పదార్థాలను కూడా కాల్చివేయగలదు, సైనిక కార్యకలాపాలలో కచ్చితమైన లక్ష్యాలను నాశనం చేయడానికి ఇది చాలా విలువైనదని పేర్కొన్నారు. "డొనాల్డ్ ట్రంప్‌పై చుట్టుముట్టిన మరో వివాదం" శక్తివంతమైన వేడి - సైనిక అవసరాలకు: క్షేత్రస్థాయి పరీక్షలో, ఈ పరికరం రెండు మీటర్ల దూరంలో 428.43 కిలోపాస్కల్స్ గరిష్ట పీడనాన్ని ప్రదర్శించింది. ఇది %ఊీ% బాంబు యొక్క పేలుడు శక్తిలో సుమారు 40% మాత్రమే. అయితే, దీని ప్రధాన బలం పేలుడు శక్తి కాదు, తీవ్రమైన, నిరంతర ఉష్ణాన్ని ఉత్పత్తి చేయగల సామర్థ్యం. సంప్రదాయ విస్ఫోటకాలు తక్కువ సేపు ఉండే షాక్‌వేవ్‌ను సృష్టిస్తే, ఈ పరికరం రెండు సెకన్ల కంటే ఎక్కువసేపు అత్యంత అధిక ఉష్ణోగ్రతల వద్ద మండటం కొనసాగించగలదు. ఇది విస్తృత ప్రాంతాల్లో నష్టాన్ని కలిగించడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఈ కొత్త విస్ఫోటక ఆయుధం తమ సైనిక అవసరాలను విస్తృతం చేస్తుందని చైనా వెల్లడించింది. ఇది పవర్ స్టేషన్లు, కమ్యూనికేషన్ కేంద్రాలు వంటి కీలక మౌలిక సదుపాయాలను కచ్చితత్వంతో లక్ష్యంగా చేసుకుని నాశనం చేయడానికి దీనిని ఉపయోగించవచ్చు. అదనంగా, రోడ్లు లేదా రవాణా మార్గాలను కాల్చివేయడం ద్వారా శత్రు దళాలు వ్యూహాత్మక మార్గాలను ఉపయోగించకుండా నిరోధించవచ్చు తోడ్పడుతుంది. మెగ్నీషియం హైడ్రైడ్ - సులభంగా లభ్యం: గతంలో మెగ్నీషియం హైడ్రైడ్ దాని అత్యంత క్రియాశీల స్వభావం కారణంగా తక్కువ పరిమాణంలో ఉత్పత్తి అయ్యేది. ఇప్పుడు చైనా దీనిని భారీ స్థాయిలో ఉత్పత్తి చేస్తోంది. షాన్డీ ప్రావిన్స్‌లో సంవత్సరానికి 150 టన్నుల మెగ్నీషియం హైడ్రైడ్‌ను ఉత్పత్తి చేయగల సామర్థ్యం గల కేంద్రాన్ని చైనా ఏర్పాటు చేసింది. డాలియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ ఫిజిక్స్ అభివృద్ధి చేసిన కొత్త "వన్-పాట్ సింథసిస్" పద్ధతి ద్వారా ఇది సాధ్యమైంది. ఈ పురోగతి మెగ్నీషియం హైడ్రైడ్ ఉత్పత్తిని సురక్షితంగా , గణనీయంగా చౌకగా మార్చింది. ఈ పదార్థం విస్ఫోటకాలకే కాకుండా, సబ్‌మెరైన్ ఫ్యూయల్ సెల్స్, ఎక్కువసేపు పనిచేసే డ్రోన్‌ల వంటి సైనిక అవసరాలకు శక్తి వనరుగా కూడా ఉపయోగపడవచ్చు.

# సుదీర్ఘ విచారణ

**(1వపేజీ తరువాయి)**గంటల వరకు కసిరెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నించారు. మద్యం కుంభకోణానికి సంబంధించి వివిధ రూపాల్లో రాజ్‌ను విచారించారు. విచారణలో భాగంగా సాంకేతికపరమైన అంశాలతో పాటు మద్యం లావాదేవీలపై కూడా, డిస్టరీ కంపెనీలకు అనుమతులు ఏ విధంగా ఇచ్చారు అనే దానిపై ప్రశ్నించినట్లు తెలుస్తోంది.
ఇప్పటికే ఈ కేసులో పలువురి వద్ద నుంచి సేకరించిన స్టేట్‌మెంట్లను కసిరెడ్డి ముందు ఉంచి విచారించారు సిట్ అధికారులు. కొన్ని మంతనాలు చేసినట్టు కసిరెడ్డి ఒప్పుకున్నప్పటికీ మరికొన్నింటిలో తనకు ఎటువంటి సంబంధం లేదని చెప్పినట్లు తెలుస్తోంది. మరోవైపు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, మరికొంత మంది నుంచి సేకరించిన స్టేట్‌మెంట్ల ఆధారంగా మరికొన్ని ప్రశ్నలు సంధించినప్పటికీ కసిరెడ్డి తనకు తెలియదు అనే సమాధానం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈక్రమంలో మరోసారి ఈరోజు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రెండో విడతగా విచారణ జరిపారు. పదే పదే అనేక అంశాలు ప్రస్తావించినప్పటికీ కూడా కసిరెడ్డి పూర్తి స్థాయిలో సమాచారం ఇవ్వనట్లు తెలుస్తోంది.
ఇక నిన్న సాయంత్రం 6 గంటల ముందే ఆయనను అదుపులోకి తీసుకున్న నేపథ్యంలో ఈరోజు సాయంత్రం ఆరు గంటలలోపు కోర్టులో హాజరుపర్చాల్సి ఉంది . దీంతో విచారణను ముగించి కసిరెడ్డి నేరుగా విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వైద్య పరీక్షల అనంతరం నేరుగా విజయవాడ

## పీఎస్ఆర్ అరెస్ట్

**(1వపేజీ తరువాయి)**విజయవాడకు తీసుకొచ్చారు.
నటి జెత్వానీ కేసులో పీఎస్ఆర్ స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసిన అనంతరం వైద్య పరీక్షల నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలిస్తారు. తరువాత న్యాయమూర్తి ముందు హాజరుపరిచే అవకాశం ఉంది. అర్ధరాత్రి వరకు ఈ ప్రక్రియ కొనసాగే అవకాశం ఉంది. గతంలో నటి కాదంబరి జెత్వానీని అప్పటి ప్రభుత్వం పెద్దలు చెప్పిన మేరకు ముంబై నుంచి ఇక్కడకు తీసుకొచ్చి.. వీటీపీఎస్‌కు సంబంధించిన గెస్ట్‌హౌస్‌లో ఉంచి వేధింపులకు గురిచేసిన విషయం తెలిసిందే. అంతే కాకుండా నటి కుటుంబసభ్యులపై కూడా కేసులు పెట్టి వేధించారు. ఓ పారిశ్రామికవేత్తపై ఉన్న కేసును విత్‌డ్రా చేసేందుకు తనను ఇలా ఇబ్బందులకు గురిచేశారని నటి ఆరోపించారు కూడా. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక తనకు న్యాయం చేయాలంటూ నటి కోరారు. ఆ సమయంలో ఈ వ్యవహారాన్ని అధ్యయనం చేసిన కూటమి ప్రభుత్వం.. సీఐడీకి ఈ కేసును అప్పగించింది. కేసు నమోదు చేసిన సీఐడీ.. ఈ కేసులో భాగ్యస్వాములైన పీఎస్ఆర్ ఆంజనేయులు, విశాల్ గున్నీ, క్రాంతి రాణా టాటాను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. అయితే విశాల్ గున్నీ, క్రాంతి రాణా టాటా కోర్టుకు వెళ్లి బెయిల్ తెచ్చుకోగా.. పీఎస్ఆర్ మాత్రం బెయిల్ కూడా దరఖాస్తూ చేసుకోలేదు.అలాగే మాజీ ఎంపీ రఘురామకృష్ణం రాజు కస్టోడియల్ టార్చర్ కేసుకు సంబంధించి కూడా పీఎస్ఆర్‌పై అభియోగాలు ఉన్నాయి.

## భారీ ఉగ్రదాడి

**(1వపేజీ తరువాయి)**జరిపినట్లు చెప్పారు. ఈ కాల్పుల్లో ఇప్పటివరకు అయిదుమంది మరణించినట్లు తెలుస్తోంది. మరో 12 మందికి పైగా బుల్లెట్ గాయాలైనట్లు సమాచారం. " గాయపడ్డ వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నందున మృతుల సంఖ్య మరింత పెరగొచ్చనే ఆందోళనలు వ్యక్తమౌతోన్నాయి. మృతుల సంఖ్యను ఇంకా ఎవరూ ధృవీకరించట్లేదు. కాల్పుల ఘటన అనంతరం పహల్‌గామ్‌లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అంబులెన్సులు, ఆర్మీ వాహనాల సైరన్ మోతలతో భీతావహంగా మారింది.

## లేడీ అఘోరీ అరెస్ట్

**(1వపేజీ తరువాయి)**మోసం చేసిందని రంగారెడ్డి జిల్లా, శంకర్ పల్లి మండలం, ప్రొద్దుటూర్ మండలానికి చెందిన ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. తన దగ్గరినుంచి ఏకంగా 10 లక్షల రూపాయలు మోసం చేసిందని ఫిర్యాదులో పేర్కొంది. బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్న వివరాల మేరకు.. 6 నెలల క్రితం ఆ మహిళకు లేడీ అఘోరీకి పరిచయం ఏర్పడింది. పరిచయం అయిన రెండు నెలల తర్వాత ఇద్దరూ ప్రగతి రిసార్ట్స్‌లో డిన్నర్‌కు కలిశారు. ఆ తర్వాతి నుంచి ఇద్దరూ ఫోన్లో మాట్లాడుకునేవారు. అఘోరీ మహిళ కష్టాలు అడిగి తెలుసుకునేది.
ఓ పూజ చేస్తే కష్టాలు మొత్తం తీరిపోతాయని కూడా చెప్పింది. మహిళను నమ్మించింది. ఈ నేపథ్యంలోనే పూజ కోసం 5 లక్షల రూపాయల్ని అఘోరీ అకౌంట్‌లో వేసింది. ఆ తర్వాత యూపీలోని ఉజ్జయిని తీసుకెళ్లి అక్కడ పూజ చేసింది. మరుసటి రోజు మరో 5 లక్షలు అడిగింది. డబ్బులు ఇవ్వకపోతే పూజ విఫలం అవుతుందని భయపెట్టింది. అఘోరీ మాటలతో భయపడిపోయిన మహిళ మరో ఐదు లక్షలు అకౌంట్‌లో వేసింది. ఇలా మొత్తం పది లక్షలు స్వాహా అయ్యాయి. అఘోరీ అంతటితో ఆగకుండా.. మరో ఐదు లక్షలు కావాలంటూ బెదిరింపులకు దిగాడు. దీంతో మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

## నిర్మిస్తే కూల్చేస్తాం..

**(1వపేజీ తరువాయి)**రాష్ట్రానికి చెందిన ఒక ఎమ్మెల్యే భూములను ఆక్రమించినట్లు గుర్తించి చర్యలు చేపట్టిన హైడ్రా అధికారులు ఎంతటి వారైనా ఆక్రమణలకు పాల్పడితే వదిలిపెట్టేది లేదని తేల్చి చెప్పారు. ప్రజావాణికి ఫిర్యాదులు,, కమీషనర్ ఆదేశాలు ఇక తాజాగా హైడ్రా కమిషనర్ ఏ.వి రంగనాథ్ నగరంలోని ఆక్రమణలకు పాల్పడే వారికి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. హైదరాబాద్ నగరంలోని లేఅవుట్లు, నివాస ప్రాంతాలలో రహదారులకు అడ్డంకులు కలిగిస్తే కూల్చివేస్తామని హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ వార్నింగ్ ఇచ్చారు. కొంతమంది రహదారులపైన గోడలు నిర్మించి, రాకపోకలకు అడ్డంకులు కలిగిస్తున్నారని, ప్రజా స్థలాలను ఆక్రమిస్తున్నారు అని ప్రజావాణి కార్యక్రమంలో అందిన ఫిర్యాదులతో కమిషనర్ అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు.

## పిల్లాడి కడుపులో 100 గ్రా. గోల్డ్

**(1వపేజీ తరువాయి)**భావించిన డాక్టర్లు ఆపరేషన్ చేయడానికి సిద్ధమయ్యారు. ఎండోస్కోపీ ప్రొసిజర్ ద్వారా 30 నిమిషాల్లో బంగారాన్ని బయటకు తీశారు. ఆపరేషన్ జరిగిన 48 గంటల్లోనే పిల్లాడు సాధారణంగా తినటం మొదలెట్టాడు. డాక్టర్లు అతడ్ని ఇంటికి పంపేశారు. కాగా, 2021లో వియత్నాంలో ఓ తొమ్మిదేళ్ల పిల్లాడు అనుకోకుండా స్క్రూలు, ఆయస్కాంతం మింగేశాడు. డాక్టర్లు ఆపరేషన్ చేసి వాటిని బయటకు తీశారు.

## లెక్చరర్‌ను చెప్పుతో కొట్టిన విద్యార్థిని

**(1వపేజీ తరువాయి)**మారింది. వైరల్‌గా మారిన వీడియోపై స్పందిస్తున్న నెటిజన్లు ' ఇక్కడ పిల్లలది తప్పు కాదు.. వాళ్ల తల్లిదండ్రులదే తప్పు. పిల్లల్ని చాలా గారాభం చేసి పెంచుతున్నారు. వాళ్లు ఇలా తయారవుతున్నారు' అని కామెంట్లు చేస్తున్నారు.

## అనంత కోర్టు వద్ద బోరుగడ్డ సంచలన కామెంట్స్

**అనంతపురం-నవభూమి:** వైసీపీ నేత, రౌడీ షీటర్ బోరుగడ్డ అనిల్‌ను పోలీసులు అనంతపురం కోర్టులో హాజరుపర్చారు. అనంతపురం నగరంలోని మూడవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో బోరుగడ్డపై కేసు నమోదు అయ్యింది. 2018లో రామచంద్రనగర్‌లోని చర్చ్ స్థలం వివాదంలో సీఐ మురళీకృష్ణను బెదిరించాడంటూ అనిల్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. చర్చ్‌కు సంబంధించిన ఆర్థిక లావాదేవీలపై తన వర్గానికి సహకరించాలంటూ అప్పటి త్రీటౌన్ సీఐ మురళీ కృష్ణ దృష్టికి తీసుకెళ్లారు. అయితే సీఐ మురళీ కృష్ణ సహకరించడం లేదంటూ ఆయనకు ఫోన్ చేసి మరీ బెదిరింపులకు పాల్పడ్డాడు బోరుగడ్డ అనిల్. ఆ బెదిరింపులకు సంబంధించి 2018లో త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఈ కేసుకు సంబంధించి బెయిల్‌పై ఉన్న అనిల్ వాయిదాలకు హాజరుకాకపోవడంతో అనంతపురం మొబైల్ కోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. దీంతో రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న బోరుగడ్డ అనిల్‌ను పీటి వారెంట్‌తో అనంతపురం పోలీసులు ఈనెల 4న తీసుకువచ్చి అనంత కోర్టులో హాజరుపర్చారు. ఈ కేసు విచారణలో భాగంగా వాయిదా కోసం బోరుగడ్డను రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి అనంతపురం కోర్టుకు తీసుకువచ్చారు.
ఈ సందర్భంగా బోరుగడ్డ అనిల్ కోర్టు వద్ద మాట్లాడుతూ.. బెయిల్ కోసం ఎలాంటి దొంగ సర్టిఫికెట్లు పెట్టలేదని స్పష్టం చేశారు. డాక్టర్ రాఘవ శర్మ ఒరిజినల్ సర్టిఫికెట్ ఇచ్చారని.. దీనిపై కోర్టుకు వెళ్లి ప్రూవ్ చేసుకుంటానని తెలిపారు. సీసీ కెమెరాకు కూడా తీపిస్తామని.. అవసరమైతే గూగుల్ టేక్ అవుట్ కూడా బయటకు తీసుకువస్తానని అన్నారు. దీని కోసం ఎంత దూరమైనా వెళ్తామని బోరుగడ్డ అనిల్ స్పష్టం చేశారు. అలాగే తాను ఇప్పటికే 30 కేజీల వరకు బరువు తగ్గినట్లు మీడియాతో బోరుగడ్డ తెలిపారు. ప్రస్తుతం అనంత కోర్టు హాజరుపరిచిన పోలీసులు తిరిగి బోరుగడ్డను రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి

**నార్కట్‌పల్లి-నవభూమి:** ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలని వైశ్య కార్పోరేషన్ ఛైర్మన్ కాల్వ సుజాత పిలుపునిచ్చారు. చట్టసభల్లో ఆర్యవైశ్యుల ప్రాతినిధ్యం పెరగాలని ఆమె ఆకాంక్షించారు. నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని వాసవీ భవన్‌లో ఆదివారం రాత్రి జరిగిన నార్కట్‌పల్లి మండల ఆర్యవైశ్య మహాసభ నూతన మండల, పట్టణ, యువత, మహిళా కమిటీల ప్రమాణ స్వీకారోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. నూతనంగా పదవీ ప్రమాణం చేసిన వారంతా మీకంటే ముందు పనిచేసిన సంఘ నాయకుల సలహాలు సూచనలు తీసుకుని వాసవీభవన్ అభివృద్దితో పాటు వైశ్యుల సంక్షేమానికి పాటుపడాలన్నారు.

## రూహ్ అఫ్జాపై వ్యాఖ్యలు.. బాబా రాందేవ్‌పై ఢిల్లీ హైకోర్టు సీరియస్



**న్యూఢిల్లీ-నవభూమి:** పతంజలి కంపెనీ వ్యవస్థాపకుడు బాబా రాందేవ్‌పై ఢిల్లీ హైకోర్టు ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. ఫార్మసీ కంపెనీ హమ్‌దర్ద్‌కి చెందిన పాపులర్ డ్రింక్ రూహ్ అఫ్జాపై రాందేవ్ చేసిన వ్యాఖ్యలను కోర్టు తప్పుపట్టింది. రూహ్ అఫ్జాను షర్బత్ జిహాద్ అని రాందేవ్ వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో హమ్‌దర్ద్ కంపెనీ రాందేవ్‌పై కేసు దాఖలు చేసింది. దానిపై ఇవాళ కేసు విచారణ జరిగింది. జస్టిస్ అమిత్ బన్సల్ తన ఆదేశాల్లో కఠినమైన వార్నింగ్ ఇచ్చారు. ఇది కోర్టు అంతరాత్మనే షాక్‌కు గురి చేస్తోందని, క్షమించరానిది అని కోర్టు అభిప్రాయపడింది.
ఏప్రిల్ 3వ తేదీన బాబా రాందేవ్.. రూహ్ అఫ్జాపై విమర్శలు చేశారు. తమ కంపెనీకి చెందిన గులాబ్ షర్బత్ ఉత్పత్తిని ప్రమోట్ చేసే క్రమంలో రూహ్ అఫ్జాపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. హమ్‌దర్ద్ కంపెనీ తన సంపాదన అంతా మసీదులు, మదరసాలు కట్టేందుకు వినియోగిస్తున్నట్లు కూడా రాందేవ్ ఆరోపించారు. షర్బత్ జిహాద్ అన్న పదాన్ని కూడా ఆయన వాడారు. హమ్‌దర్ద్ కంపెనీపై రాందేవ్ అనుచిత వ్యాఖ్యలు చేశారని, కంపెనీ ఓనర్స్‌కు చెందిన మతాన్ని ఆయన అటాక్ చేస్తున్నారని సీనియర్ న్యాయవాది ముఖుల్ రోహత్గీ పేర్కొన్నారు.

## బంధువుల పెళ్లిలో 10వ భార్య దొంగతనం.. తట్టుకోలేని ఆ భర్త ఎంత పని చేశాడంటే?

**న్యూఢిల్లీ-నవభూమి:** ఆ వ్యక్తికి ఇప్పటికే 10 వివాహాలు జరిగాయి. ముందు పెళ్లి చేసుకున్న 9 మంది భార్యలు.. అతడి ప్రవర్తన నచ్చక వదిలేసి వెళ్లిపోయారు. కానీ చివరామె మాత్రం అతడిని కలిసి ఉంటోంది. అయితే ఇటీవలే వీరిద్దరూ కలిసి బంధువుల పెళ్లికి వెళ్లారు. అక్కడే సదరు మహిళ దొంగతనానికి పాల్పడింది. బట్టలతో పాటు నిత్యావసర సరుకులను కొట్టేసి అక్కడి నుంచి పారిపోయింది. విషయం తెలుసుకున్న భర్త సైతం అక్కడి నుంచి వచ్చేసి భార్య కోసం వెతుకులాడాడు. చివరకు ఆమె ఓ అడవిలో విశ్రాంతి తీసుకున్నట్లు గుర్తించి అక్కడకు వెళ్లాడు. దొంగతనం ఎందుకు చేశావంటూ గొడవ పడ్డాడు. ఆపై ఏం జరిగిందో తెలియాలంటే మీరే కథ చదివేయాల్సిందే.ఛత్తీస్‌గఢ్‌లోని జాష్‌పూర్ జిల్లా సులేసా గ్రామానికి చెందిన 38 ఏళ్ల ధూలారామ్‌కు ఇప్పటికే 10 సార్లు వివాహం జరిగింది. అయితే మొదటి 9 మంది భార్యలు అతడి తీరు నచ్చక వదిలేసి వెళ్లిపోయారు. దీంతో అతడు 10వ భార్యగా బసంతి బాయిని పెళ్లి చేసుకున్నాడు. వీరిద్దరి మధ్య కాపురం బాగానే సాగుతుండగా.. ఇటీవలే బంధువులు పెళ్లికి ఆహ్వానించారు. దీంతో ఏప్రిల్ 16వ తేదీ రోజు ధూలా రామ్, బసంతి బాయి ఇద్దరూ కలిసి బాగిచా ప్రాంతంలో జరుగుతున్న వివాహానికి హాజరయ్యారు. ఉదయమే వెళ్లగా.. సాయంత్రం వరకు అక్కడే ఉన్నారు. అయితే ఇదే పెళ్లిలో బసంతి బాయి దొంగతనం చేసింది.

ముఖ్యంగా కొత్త బట్టలు, నిత్యాసవర సరుకులు అయిన పప్పులు, బియ్యం, వంట నూనె వంటివి తీసుకుని పరారైంది. అయితే ఇదంతా చూసిన కొందరు అక్కడున్న వారందరికీ విషయం చెప్పారు. ముఖ్యంగా భార్య దొంగతనం చేసిన పారిపోయిన విషయం తెలియని ధూలా రామ్ అక్కడే ఉండగా.. అతడిని కూడా పలువురు ప్రశ్నించారు. దీంతో అవమానం తట్టుకోలేని అతడు వెంటనే అక్కడి నుంచి బయటకు వచ్చేశాడు. ఇక భార్య బసంతి బాయి ఎక్కడ ఉందో తెలుసుకునే ప్రయత్నం చేశాడు. ఈక్రమంలోనే స్థానికంగా ఉన్న ఓ అడవిలో ఆమె నిద్రిస్తున్నట్లు గుర్తించాడు. వెంటనే అక్కడకు చేరుకుని ఆమెతో గొడవకు దిగాడు. బసంతి బాయి కూడా అతడికి గట్టిగానే సమాధానం చెప్పింది. ఇలా భార్యభర్తలిద్దరి మధ్య తీవ్రంగా గొడవ జరగ్గా.. విపరీతమైన కోపానికి గురైన అతడు.. బసంతి బాయిపై దాడికి పాల్పడ్డాడు. ఇష్టం వచ్చినట్లుగా కొడుతుండగా ఆమె ప్రాణాలు కోల్పోయింది. దీంతో భయపడిపోయిన ధూలారామ్ ఆమెను అక్కడే పడేసి.. పైనుంచి ఎండిన ఆకులు, చెత్తా చెదారం కప్పేసి పారిపోయాడు. అయితే 5 రోజుల తర్వాత అక్కడ నుంచి తీవ్రమైన దుర్వాసన రావడంతో.. స్థానికంగా ఉన్న కొందరు అక్కడికెళ్లి చూశారు. మృతదేహాన్ని గుర్తించగా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు పూర్తిగా కుళ్లిపోయిన మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి పంపించారు.సంఘటనా స్థలం వద్దే మహిళకు చెందిన ఫోన్ దొరకగా.. ఆమెను బసంతి బాయిగా గుర్తించారు. ఆపై ఆమె భర్త ధూలా రామ్‌ను అదుపులోకి తీసుకున్నారు. తమదైన స్టైల్లో విచారించగా.. అతడు నేరాన్ని ఒప్పుకున్నాడు. దొంగతనం చేసిందనే కోపంతో తానే భార్యను హత్య చేశానిని.. బసంతి బాయి తన 10వ భార్య అని వెల్లడించాడు. దీంతో షాకైన పోలీసులు అతడు గతంలోనూ ఏమైనా నేరాలు చేశాడా అనే కోణంలో విచారిస్తున్నారు.

## ఉషా, జేడీ వాన్స్ మొదట ఎలా కలిశారు.. వీరి లవ్ స్టోరీ ఏంటి?



**న్యూఢిల్లీ-నవభూమి:** అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తన కుటుంబంతో పాటు భారత్‌లో పర్యటిస్తున్నారు. వాన్స్‌తో పాటు ఆయన సతీమణి, అమెరికా సెకండ్ లేడీ ఉషా చిలుకూరి కూడా ఉండటంతో వీరి పర్యటన పట్ల ఇరు దేశాల్లో ఆసక్తి నెలకొంది. ఉషా వాన్స్ మూలాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉండటంతో ఈ జంట గురించి, వారి పెళ్లి గురించి తెలుసుకునేందుకు ఎక్కువ మంది ఆసక్తి కనబరుస్తున్నారు. ఏపీలో ఉషా ఏ ప్రాంతానికి చెందిన వారు? ఆమె అమెరికాకు ఎప్పుడు వెళ్లారు? జేడీ వాన్స్‌తో ఆమెకు పరిచయం ఎలా ఏర్పడింది? ఇద్దరూ ఎలా ప్రేమలో పడ్డారు? అసలు వారిద్దరూ తొలిసారి ఎక్కడ కలుసుకున్నారు? లాంటి అంశాలను తెలుసుకునేందుకు ఇంటర్నెట్‌లో సెర్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జేడీ వాన్స్, ఉషా చిలుకూరిల ప్రేమకథ మీ కోసం..జేడీ వాన్స్.. అమెరికా ఉపాధ్యక్షుడిగా ఎన్నిక అయినప్పటి నుంచి అందరి దృష్టి ఆయన సతీమణి ఉషాపై పడింది. ముఖ్యంగా ఆమె తెలుగు అమ్మాయి కావడంతో ఆమె గురించి తెలుసుకునేందుకు ఎక్కువ మంది ఆసక్తి కనబరిచారు. ఇక వీరిది ప్రేమ వివాహం అని తెలియడంతో ఈ జంట గురించి ఎక్కువ మంది సెర్చ్ చేశారు. ఉషా చిలుకూరి తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా ఉయ్యూరు మండలంలోని సాయిపురం గ్రామానికి చెందిన వారు కాగా.. 1980లోనే అమెరికాకు వలస వెళ్లారు. వారక్కడికి వెళ్లాకే ఉషా చిలుకూరి పుట్టారు. కాలిఫోర్నియాలోని శాన్ డియాగోలే పెరిగారు. ముఖ్యంగా విద్య కూడా అక్కడే సాగింది. అయితే ఉషా చిలుకూరి.. యేల్ లా స్కూల్‌లో తొలిసారి జేడీ వాన్ను కలుసుకున్నారు. ఇద్దరూ ఒకే చోట చదవడంతో పరిచయం ఏర్పడింది. మొదట్లో హాయ్, బాయ్ మాత్రమే చెప్పుకునే వీరికి రైటింగ్ ప్రాజెక్టుపై కలిసి పని చేయాల్సిన అవసరం వచ్చింది. ఈక్రమంలోనే వీరిద్దరూ మంచి స్నేహితులు అయ్యారు. ఆ తర్వాత సాన్నిహిత్యం పెరిగి ప్రేమికులుగా మారారు. అయితే ఉషను చూసిన మొదటి సారే తాను ఆమెతో ప్రేమలో పడినట్లు జేడీ వాన్స్ తన హిల్‌బిల్లీ ఎలిజీ పుస్తకంలో తెలిపారు. ఆమె సింగిల్ అని తెలుసుకున్న వెంటనే డేట్‌కు కూడా పిలిచినట్లు వెల్లడించారు. అయితే తాను కాలేజీలో చదువుతున్న రోజుల్లో తనకు దేవుడిపై నమ్మకం లేదని, కానీ ఉషను కలిశాకే దేవుడిపై నమ్మకం ఏర్పడిందని వెల్లడించారు.ఓహియోలోని ఓ నిరు పేద కుటుంబంలో పుట్టిన తాను.. చిన్నప్పటి నుంచి చాలా కష్టపడ్డానని జేడీ వాన్స్ చెప్పారు. ముఖ్యంగా తన తల్లి మత్తు పదార్థాలకు బానిస కాగా.. అమ్మమ్మే పెంచినట్లు వివరించారు. చిన్నప్పటి నుంచి చాలా కష్టపడి చదువుకున్నానని.. ఉష పరిచయం తర్వాత తన జీవితం మరింత అందంగా మారిందని చెప్పుకొచ్చారు. కలిసే తామిద్దరూ అనేక కష్టాలు, సవాళ్లను ఎదుర్కొని.. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగినట్లు వివరించారు. ఆర్థికంగా కూడా బాగానే సంపాదించుకున్నామని చెప్పారు. ఇలా చాలా రోజుల పాటు ప్రేమాయణం సాగించిన వీరు.. పెళ్లి చేసుకోవాలనుకున్నప్పుడు ఇరు కుటుంబ సభ్యులకు చెప్పారు. మతాలు వేరు అయినప్పటికీ.. తమ మనసులు కలిశాయని తల్లిదండ్రులకు అర్థమయ్యేలా వివరించారు. వారి ప్రేమను అర్థం చేసుకున్న ఇరు కుటుంబాలు 2014లో వీరికి పెళ్లి చేశారు.

# ఎయిర్‌ఫోర్స్ వింగ్ కమాండర్‌పై దాడి కేసులో బిగ్ ట్విస్ట్..



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత వైమానిక దళానికి చెందిన వింగ్ కమాండర్‌పై బెంగళూరులో సోమవారం రోజు దాడి జరిగిన విషయం అందరికీ తెలిసిందే. ముఖ్యంగా ఆయనే తన భార్యతో కలిసి కారులో కూర్చుని మరీ.. రక్తం కారుతుండగానే ఓ వీడియో చేసి నెట్టింట పెట్టారు. కావాలనే కొందరు తమపై దాడికి పాల్పడ్డారని, పోలీస్ స్టేషన్‌కు వెళ్తే పోలీసులు కూడా సరిగ్గా స్పందించలేదని ఆరోపించారు. అయితే తాజాగా ఈ కేసులో షాకింగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది. బైకర్లు ఎవరూ వీరిని వెంబడించి, అడ్డుకోలేదని.. వీరే ఫుట్‌పాత్‌పై ఆగి కొందరు వ్యక్తులపై దాడికి పాల్పడ్డట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఆఫీసర్ బోస్‌యే ముందుగా బైకర్ ముఖంపై పంచులు విసిరినట్లు సీసీటీవీ ఫుటేజీలో రికార్డు అయింది. మరి పోలీసులు ఏమంటున్నారో మనం ఇప్పుడు తెలుసుకుందాం పదండి.భారత వైమానికి దళానికి చెందిన వింగ్ కమాండర్ బోస్, ఆయన భార్య మధుమితలు సోమవారం రోజు సోషల్ మీడియా వేదికగా ఓ వీడియోను విడుదల చేశారు. అందులో బోస్ ముఖం, మెడా, చేతుల నిండి రక్తం కారుతుండగా.. ఆయన పక్కనే కూర్చుని భార్య కారు నడుపుతూ కనిపించారు. అయితే తాము కారులో వెళ్తుండగా కొందరు బైకర్లు తమను వెంబడించి అడ్డగించారని చెప్పారు. ఎలాంటి కారణం లేకపోయినా తమను ఇష్టం వచ్చినట్లు తిట్టారని.. భార్యను దుర్భాషలాడుతుంటే తట్టుకోలేక తాను కిందకు దిగానని తెలిపారు. అప్పుడే బైకర్లు తనపైకి వచ్చి దాడి చేశారని పేర్కొన్నారు. తన కారు అద్దాలతో పాటు తల కూడా పగులగొట్టేందుకు యత్నించారన్నారు.ఆపై నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేస్తే వారు కూడా పట్టించుకోలేదన్నారు. ఇలా ఎలాంటి చికిత్స తీసుకోకుండా రక్తం కారుతుండగానే వీడియో చేసి సోషల్ మీడియాలో పెట్టడంతో తెగ వైరల్ అయింది. ఈ వీడియో చూసిన పోలీసులు రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. ముఖ్యంగా స్థానికంగా ఉన్న సీసీటీవీ కెమెరాలను పరిశీలించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ముఖ్యంగా ఆ వీడియోల్లో ఫుట్‌పాత్‌పై నిల్చుని ఉన్న నిందితుడు వికాస్ కుమార్‌పై తొలుత ఆఫీసర్ బోస్‌యే దాడి చేసినట్లుగా కనిపిస్తోంది. అయితే ఆయన్ను ఆపేందుకు వచ్చిన వారిపై కూడా దాడికి పాల్పడినట్లు క్లియర్‌గా కనిపిస్తోంది. అయితే ఇవన్నీ పరిశీలించిన పోలీసులు.. వింగ్ కమాండర్ లక్ష్యంగా చేసుకుని ఈ దాడి జరగలేదని, పరస్పరం జరిగిన దాడని అర్థం అవుతుందని చెప్పారు.ముఖ్యంగా ఈ ఘటనపై డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ దేవరాజ్ స్పందించారు. సీసీటీవీ ఫుటేజీ పూర్తిగా పరిశీలించామని ఇదంతా చూస్తుంటే ఇరు వర్గాలు దాడి చేసుకున్నట్లు తెలుస్తోందన్నారు. అలాగే కమాండర్ రక్తస్రావం అవుతుండగానే పోలీస్ స్టేషన్‌కు వచ్చారని.. వెంటనే ప్రాథమిక చికిత్స అందించి, ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని సూచించినట్లు తెలిపారు.

## సివిల్స్‌లో మెరిసిన వరంగల్ బిడ్డలు

**వరంగల్-నవభూమిబ్యూరో:** ఎప్పటిలాగానే సివిల్స్ పరీక్షల్లో తెలుగువారు మరోసారి సత్తా చాటారు. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన 57 మంది అభ్యర్థులు క్వాలిఫై అయ్యారు. టాప్-100 జాబితాలో ఏడుగురు తెలుగువారు ఉండగా.. వారిలో ఇద్దరు వరంగల్‌జిల్లా వాసులు! ఓరుగల్లు బిడ్డ ఇట్టబోయిన సాయిశివాని 11వ ర్యాంకుతో అదరగొట్టగా.. రావుల జయసింహారెడ్డి 46వ ర్యాంకు సాధించారు. ఏపీలోని శ్రీకాకుళం జిల్లాకు చెందిన బన్నా వెంకటేశ్ 15వ ర్యాంకుతో టాప్-20లో నిలిచారు. అభిషేక్ శర్మ (38), చింతకింది శ్రవణ్ కుమార్ రెడ్డి (62), సాయి చైతన్య జాదవ్ (68), చక్కా స్నేహిత్ (94), ఎన్.చేతనరెడ్డి (110), చెన్నంరెడ్డి శివగణేశ్ రెడ్డి (119), చల్లా పవన్ కల్యాణ్ (146), నెలటూరు శ్రీకాంత్ రెడ్డి (151), నెల్లూరు సాయితేజ (154), కొలిపాక శ్రీకృష్ణసాయి (190) తదితరులు మెరుగైన ర్యాంకులు సాధించారు. అఖిల భారత సర్వీసుల్లో నియామకాల కోసం నిర్వహించిన 'సివిల్స్ 2024' తుది ఫలితాలను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) మంగళవారం విడుదల చేసింది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌కు చెందిన శక్తి దూబె తన తొలి ప్రయత్నంలోనే టాపర్‌గా నిలవగా.. హరియాణాలో జన్మించి గుజరాత్‌లో పెరిగిన హర్షిత గోయల్ రెండోస్థానంలో నిలిచారు. తర్వాతి స్థానాల్లో వరుసగా అర్చిత్ పరాగ్ (3), షా మార్గి చిరాగ్ (4), ఆకాశ్ గార్గ్ (5) నిలిచారు. ఈ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి టాప్ 25 జాబితాలో నిలిచినవారిలో 14 మంది పురుషులు, 11 మంది మహిళలు ఉన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి మొత్తం 42,560 మంది ప్రిలిమినరీ పరీక్షకు హాజరు కాగా.. వారిలో 600 మంది మెయిన్స్‌కు అర్హత సాధించారు. వారిలో దాదాపు 100 మంది ఇంటర్వ్యూకు ఎంపికయ్యారు.

## జమ్మూ కాశ్మీర్ టెర్రరిస్ట్ దాడి..
### కన్నీళ్లు పెట్టిస్తున్న ఫొటో..



**పహల్‌గామ్-నవభూమి:** పర్యాటకులే లక్ష్యంగా ముగ్గురు టెర్రరిస్టులు కాల్పులకు పాల్పడ్డారు. అతి సమీపం నుంచి పర్యాటకుల్ని కాల్చి చంపారు. వారు ముస్లింలా కాదా తెలుసుకుని మరీ కాల్పులకు పాల్పడ్డారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.జమ్మూ కాశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో టెర్రరిస్టులు దాడికి పాల్పడ్డారు. పర్యాటకుల్ని లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిపారు. అతి సమీపం నుంచి పర్యాటకుల్ని కాల్చి చంపారు. మిలటరీ డ్రెస్సు ధరించిన ఆ టెర్రరిస్టులు బైస్‌రన్‌లోని పర్యాటకులపై కాల్పులు జరిపారు. పర్యాటకులు ముస్లింలా కాదా అని తెలుసుకుని మరీ కాల్చి చంపారు. ప్రస్తుతం టెర్రరిస్టుల కాల్పుల్లో గాయపడ్డ, చనిపోయిన, క్షేమంగా బయటపడ్డ వారికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ వీడియో మనసును కలిచి వేసే విధంగా ఉంది.టెర్రరిస్టుల దాడికి గురైన వారంతా హనీమూన్ కోసం అక్కడికి వచ్చిన వారు కావటం గమనార్హం. ఇక, ఆ వీడియోలో ఓ మహిళ తాను టెర్రరిస్టుల నుంచి ఎలా తప్పించుకుందో చెప్పుకొచ్చింది. ' నేను సైడుకు కూర్చుని భేల్ పూరి తింటూ ఉన్నాను. నా భర్త పక్కనే ఉన్నాడు. ఓ వ్యక్తి నా భర్త దగ్గరకు వచ్చాడు. 'నువ్వు ముస్లింవా' అని అడిగాడు. నా భర్త కాదని చెప్పాడు. అంతే కాల్చి చంపాడు' అంటూ కన్నీరు మున్నీరు అయింది. మరో మహిళ తన భర్తను కాపాడండి అంటూ ప్రాథేయపడుతూ ఉంది. అయితే, వీడియో విడుదలైన కొన్ని గంటల్లోనే ట్విటర్‌లో డిలీట్ చేసేశారు.

## 30,500 ఉద్యోగాలు

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జపాన్ పర్యటన విజయవంతమైందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. వారంరోజుల పర్యటనలో సుమారు 30,500 ఉద్యోగాలు, రూ.12,062 కోట్ల పెట్టుబడులు సాధించారని వెల్లడించింది. ఈ మేరకు జపాన్‌కు చెందిన పలు దిగ్గజ కంపెనీలు తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నట్లు పేర్కొంది. కంపెనీల రాకతో పరోక్షంగా వేల మందికి ఉపాధి అవకాశాలు మెరుగు పడనున్నాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి జపాన్ పర్యటన మంగళవారంతో ముగిసింది.ఈ నెల 16న తెలంగాణ రైజింగ్ బృందంతో కలిసి ముఖ్యమంత్రి జపాన్ వెళ్లిన విషయం తెలిసిందే. బుధవారం ఉదయం ఆయన రాష్ట్రానికి రానున్నారు. చివరి రోజైన మంగళవారం హిరోషిమాలో రేవంత్ బృందం పర్యటించింది. హిరోషిమా శాసన సభ్యుల బృందం రేవంత్‌రెడ్డిని గాంధీ మెమోరియల్, హిరోషిమా పీస్ మెమోరియల్ పార్క్, అణుబాంబు డోమ్‌ల వద్దకు తీసుకెళ్లి ంది. గాంధీ విగ్రహానికి పూలమాల వేసి రేవంత్ నివాళి అర్పించారు. శాంతి స్మృతి వనం వద్ద అణుబాంబు ఘటనలో మృతిచెందిన వారికి పుష్పాంజలి ఘటించారు. 1945లో హిరోషిమాపై జరిగిన దాడి నాటి భవన శిథిలం 'ఆటమిక్ బాంబ్ డోమ్'ను కూడా రేవంత్ సందర్శించారు. అనంతరం హిరోషిమా డిప్యూటీ గవర్నర్ మికాయొకాటాతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయనతో సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్‌బాబు తెలంగాణ, హిరోషిమా కలిసి పని చేయగలిగే రంగాలపై చర్చలు జరిపారు. వ్యర్థాల నుంచి ఇంధనం లాంటి క్లీన్ టెక్నాలజీ, మున్సిపాలిటీల్లో వ్యర్థాల ప్రాసెసింగ్, మురుగు నీటి శుద్ధి, పునరుత్పాదక విద్యుత్తు ప్రాజెక్టులు, అర్బన్ ఇన్నోవేషన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, హైదరాబాద్లో విపత్తుల నివారణ డిజైన్లు, భూగర్భ మెట్రో ఇంజినీరింగ్, స్మార్ట్ సిటీ సొల్యూషన్స్, పారిశ్రామిక సహకారం, ఎలక్ట్రిక్ వాహనాలు సహకారం అందనుంది.

## టీడీపీ నేత దారుణ హత్య



**ఒంగోలు-నవభూమి:** ప్రకాశం జిల్లాలో ప్రముఖ టీడీపీ నాయకుడు, మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్యచౌదరి (47)ని గుర్తుతెలియని వ్యక్తులు కిరాతంగా హత్య చేశారు. ఆయన మంగళవారం రాత్రి 7.45 గంటల సమయంలో ఒంగోలులోని తన వ్యాపార కార్యాలయంలో ఉన్న సమయంలో నలుగురు దుండగులు ప్రవేశించి కత్తులతో విచక్షణా రహితంగా 38 సార్లు పొడిచారు. చివరగా గొంతు కోశారు. వచ్చిన దుండగులు 2 నిమిషాల్లోనే హత్య చేసి పరారయ్యారు. వీరయ్యను ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అందిన సమాచారం మేరకు.. ఒంగోలు మంగమూరు రోడ్డు సర్కిల్‌కు సమీపంలో ఉన్న భవనంలోని రెండో అంతస్తులో వీరయ్య వ్యాపార కార్యాలయం ఉంది. అందులో మంగళవారం సాయంత్రం ఆయన ఒక్కరే కూర్చొని ఉన్నారు. ఆ సమయంలో రెండు మోటారు సైకిళ్లపై వచ్చిన నలుగురు దుండగులు మెట్ల మీదుగా పైకి వెళ్లి వీరయ్య గదిలోకి ప్రవేశించి తలుపులు మూసేశారు. ఆ వెంటనే కత్తులతో ఆయన మెడ మీద, గుండెలపైన విచక్షణా రహితంగా పొడిచారు.తర్వాత నలుగురూ మోటారుసైకిళ్లపై గుంటూరు వైపు పరారయ్యారు. వీరయ్య గది పక్కనే మరో గదిలో ఉన్న వ్యక్తి ఈ ఘటనను గుర్తించి వెంటనే కేకలు వేయడంతో స్థానికులు అక్కడికి చేరుకున్నారు. వీరయ్యను సమీపంలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించి అక్కడి నుంచి రిమ్స్ వైద్యశాలకు తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆయన మృతి చెందినట్లు తెలిపారు.

## బియ్యంలో ఆర్సెనిక్.. ప్రపంచంలో 20 శాతం మందికి క్యాన్సర్ ముప్పు!



**న్యూఢిల్లీ-నవభూమి:** వాతావరణ మార్పుల వల్ల బియ్యంలో ఆర్సెనిక్ స్థాయిలు పెరుగుతున్నాయని, క్యాన్సర్‌కు ప్రధాన కారకాల్లో ఆర్సెనిక్ ఒకటి అని శాస్త్రవేత్తలు తెలిపారు. 2050 నాటికి ప్రపంచంలో ప్రతి ఐదుగురిలో ఒకరు తమ జీవితంలో ఏదో ఒక దశలో క్యాన్సర్ బాధితులవుతారని చెప్పారు. ఈ అధ్యయన నివేదిక లాన్సెట్ ప్లానెటరీ హెల్త్ జర్నల్‌లో ప్రచురితమైంది. ప్రపంచ ఉష్ణోగ్రతలు 2 డిగ్రీల సెల్సియస్ పెరిగితే, నేల నిర్మాణంలో మార్పులు వస్తాయని, కార్బన్ డయాక్సైడ్ స్థాయిలు పెరుగుతాయని ఈ అధ్యయనం తెలిపింది. ఈ పరిస్థితుల్లో వరి మొక్కలు ఆర్సెనిక్‌ను పీల్చుకునే శక్తి పెరుగుతుందని వివరించింది.

**వాతావరణ మార్పులతో..**

ప్రపంచవ్యాప్తంగా ఏటా 54 కోట్ల మెట్రిక్ టన్నుల వడ్లు పండుతాయి. దీనిలో 27 శాతం భారత దేశంలో పండుతుంది. ఆర్సెనిక్ స్థాయిలు పెరగడం వల్ల తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వస్తాయి. కొలంబియా విశ్వవిద్యాలయం, ఎన్విరాన్‌మెంటల్ హెల్త్ ప్రొఫెసర్ లూయిస్ జిస్కా మాట్లాడుతూ, ఆసియాలో, ముఖ్యంగా ఆగ్నేయాసియాలో, వరి పండించే ప్రాంతాల్లో కాలుష్య కారకంగా ఆర్సెనిక్ అందరికీ సుపరిచితమేనని చెప్పారు. వాతావరణ మార్పులు ఈ సమస్యను మరింత తీవ్రతరం చేస్తాయన్నారు. ఫలితంగా క్యాన్సర్, గుండె జబ్బులు వంటి ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు.

**క్యాన్సర్ ముప్పు..**

కలుషిత మట్టి, సాగునీటిలో ఆర్సెనిక్ ప్రధానంగా కనిపిస్తుంది. కార్బన్‌డయాక్సైడ్ స్థాయిలు పెరిగితే, వరి మొక్కల నిర్మాణం మారుతుంది. ఆర్సెనిక్‌ను పీల్చుకునే శక్తి వాటికి పెరుగుతుంది. ఆర్సెనిక్‌తో కలుషితమైన నీటిని అన్నం వండటానికి ఉపయోగించడం వల్ల ముప్పు మరింత తీవ్రమవుతుంది. 2050 నాటికి ఆసియా దేశాల్లో లక్షలాది మంది ఊపిరితిత్తులు, ప్రొస్టేట్ క్యాన్సర్ వంటి క్యాన్సర్లతో బాధపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అదే సమయానికి చైనాలో 1.34 కోట్ల ఆర్సెనిక్ సంబంధిత క్యాన్సర్ కేసులు నమోదుకావచ్చు. అంతేకాకుండా, గుండె జబ్బులు, మధుమేహం కూడా పెరగవచ్చు.

## కుమార్తె అలా చేయడం వల్లే.. హత్యకు గురైన మాజీ డీజీపీ.. కీలక విషయాలు వెలుగులోకి..



**న్యూఢిల్లీ-నవభూమి:** అనుమానాస్పద రీతిలో దారుణ హత్యకు గురైన మాజీ డీజీపీ ఓం ప్రకాష్ (68) కేసులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. 1981 బ్యాచ్ కు చెందిన ఐపీఎస్ అధికారి నిన్న బెంగళూరులోని తన ఇంట్లో శవమై కనిపించారు. ఆస్తి తగాదాల కారణంగా భార్య పల్లవి చేతిలో హతమైన సంగతి కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. ఆస్తి విషయమై భార్య పల్లవి భర్తతో తీవ్రంగా గొడవపడింది. ఈ క్రమంలో అతడి ముఖంపై కారం పొడి చల్లి, కట్టేసి, ఆపై కత్తితో పొడిచి చంపినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. వాగ్వాదం జరిగిన సమయంలో ఒక గాజు సీసాతో కూడా దాడి చేసినట్లు సమాచారం.హత్య తర్వాత మాజీ డీజీపీ భార్య పల్లవి మరొక పోలీసు భార్యకు ఫోన్ చేసింది. తానే ఈ హత్య చేసినట్లు చెప్పింది. ఆ మహిళ తన భర్తకు విషయం చెప్పగా అతడు పోలీసులకు సమాచారం ఇచ్చాడు. తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని భార్య పల్లవిని, కుమార్తెను అదుపులోకి తీసుకున్నారు. తల్లీకూతుళ్లను దాదాపు 12 గంటలుగా విచారించిన పోలీసులకు దిగ్భ్రాంతికరమైన నిజాలు తెలిశాయి.మాజీ పోలీస్ చీఫ్ ఓం ప్రకాష్ శరీరంపై కడుపు, ఛాతీపై అనేక కత్తిపోట్లు ఉన్నాయి. దాడిలో రెండు కత్తులను ఉపయోగించినట్లు తెలుస్తోంది. ఓం ప్రకాష్ పల్లవి బంధువుకు బదిలీ చేసిన ఆస్తి విషయంలో గొడవ జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మాటలతో మొదలైన వాగ్వాదం చేతల్లోకి, ఆపై హత్యకు దారితీసిందని సమాచారం. ఓం ప్రకాష్ కొడుకు ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు.. ఆయన కుమార్తె పాత్రపై ఆరా తీస్తున్నారు. హత్యలో తన తల్లి, సోదరి డిప్రెషన్‌తో బాధపడుతున్నారని.. తన తండ్రిని చంపేస్తామని బెదిరించారని మాజీ డీజీపీ కుమారుడు కార్తికేయ తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. బెదిరింపులకు భయపడి తండ్రి ఓం ప్రకాష్ తన సోదరి ఇంటికి వెళ్లాడని.. హత్యకు రెండు రోజుల ముందు చెల్లి కృతి ఆయనను కలిసి తిరిగి రావాలని పట్టుబట్టడంతో ఇష్టం లేకపోయినా ఇంటికి వచ్చారని కార్తికేయ చెప్పారు."నా తల్లి శ్రీమతి పల్లవి గత వారం రోజులుగా నా తండ్రి శ్రీ ఓంప్రకాష్ (రిటైర్డ్ డీజీపీ, ఐజీపీ)ని చంపేస్తానని బెదిరిస్తోంది. ఈ బెదిరింపుల కారణంగా నా తండ్రి తన సోదరి శ్రీమతి సరిత కుమారి ఇంట్లో ఉండటానికి వెళ్ళాడు. రెండు రోజుల క్రితం నా చెల్లెలు కృతి అత్తయ్య సరిత కుమారి ఇంటికి వెళ్లి నా తండ్రి శ్రీ ఓంప్రకాష్‌ను ఇంటికి తిరిగి రమ్మని ఒత్తిడి చేసింది. ఆయన ఇష్టానికి విరుద్ధంగా ఇంటికి తీసుకువచ్చింది" అని కార్తికేయ చెప్పాడు. నేరం జరిగిన సమయంలో తాను ఇంట్లో లేనిని, తన పొరుగువారు ఫోన్ చేసి తన తండ్రి కింద పడుకున్నాడని చెప్పారని పోలీసులకు తెలిపాడు.

## అణ్వాయుధాల సంఖ్యలో పాకిస్థాన్‌ను దాటేసిన భారత్..



**న్యూఢిల్లీ-నవభూమి:** దాయాది పాకిస్తాన్ దేశానికి దిమ్మతిరిగి పోయే న్యూస్ ఒకటి వెలుగు చూసింది. భారత్‌తో కయ్యానికి కాలు దువ్వే పాకిస్తాన్.. ఈ వార్త విన్నాక కాస్త జంకాల్సిందే. ఇంతకు పాక్‌ను అంతలా భయపెట్టే వార్త ఏంటంటే.. ఇప్పటి వరకు తన దగ్గర ఉన్న అణ్వాయుధాలను చూసుకుని విర్రవీగిన పాకిస్తాన్ ఇప్పుడు తోక ముడవాల్సిన పరిస్థితి తలెత్తింది. అణ్వాయుధాల రేసులో భారత్.. దాయాది పాకిస్తాన్‌ని దాటేసి.. ముందంజలో ఉంది. ఫెడరేషన్ ఆఫ్ అమెరికన్ సైంటిస్ట్స్‌కు చెందిన శాస్త్రవేత్తలు ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రస్తుతం ఇండియా దగ్గర ఉన్న అణ్వాయుధాల సంఖ్య 180కి పెరిగిందని వారు తెలిపారు. అదే పాకిస్తాన్ విషయానికి వస్తే.. దాయాది దేశం వద్ద ఉన్న అణ్వాయుధాల సంఖ్య 170. అంటే పాక్ కన్నా మన దగ్గరే 10 అణ్వాయుధాలు అధికంగా ఉన్నాయి.

నాటికి పాకిస్థాన్ దగ్గరున్న అణ్వాయుధాల సంఖ్య 200కి చేరుతుందని ఫెడరేషన్ ఆఫ్ అమెరికన్ సైంటిస్ట్స్ రెండేళ్ల క్రితం అంచనా వేసింది. అయితే ఆర్థిక పరిస్థితి దిగజారడంతో పాకిస్థాన్ వార్ హెడ్లను పెంచుకోలేకపోయిందని భావిస్తున్నారు.

ఇక ప్రపంచవ్యాప్తంగా చూసుకుంటే.. మొత్తం 9 దేశాలు అణ్వాయుధాలను కలిగి ఉన్నాయి. ఈ తొమ్మిది దేశాల దగ్గర కలిపి 12,331 అణ్వాయుధాలు ఉన్నాయి. మన పొరుగున ఉన్న చైనా వద్ద ఏకంగా 600 అణ్వాయుధాలున్నాయి. స్టేట్స్ ఆఫ్ వరల్డ్ న్యూక్లియర్ ఫోర్సెస్ అనే పేరుతో విడుదలైన ఈ నివేదికను పరిశీలిస్తే.. చైనా, భారత్ దేశాలు రెండు క్రమంగా అణ్వాయుధాల సంఖ్యను పెంచుకున్నట్లుగా అర్థం అవుతుంది. అలానే ఉత్తర కొరియా, బ్రిటన్, పాకిస్తాన్, రష్యా దేశాలు న్యూక్లియర్ సామర్థ్యాలను పెంచుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు నివేదిక వెల్లడించింది. తాజా నివేదికల ప్రకారం చూసుకుంటే.. ప్రపంచంలో ఉన్న మొత్తం అణ్వాయుధాల్లో సుమారు 88 శాతం వరకు అమెరికా, రష్యా దేశాల వద్దనే ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా అణ్వాయుధాలను తగ్గించేందుకు జరుగుతున్న కృషి క్రమంగా తగ్గిపోతుంది.ప్రపంచవ్యాప్తంగా 12,331 న్యూక్లియర్ వార్ హెడ్స్ ఉన్నట్లుగా నివేదికలు వెల్లడిస్తున్నాయి. వీటిల్లో 9604 వార్ హెడ్స్‌ని క్షిపణులు, యుద్ధ విమానాలు, యుద్ధనౌకలు, జలాంతర్గాములు వినియోగానికి వాడేలా మిలిటరీ ఆధీనంలో ఉంచారు. అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలన్నింటి దగ్గర కలిపి సుమారు 2100 అణ్వాయుధాలున్నట్లు సమాచారం. అత్యంత తక్కువ సమయంలోనే వీటిని వాడి విధ్వంసాన్ని సృష్టించవచ్చు. అణ్వాయుధాలు కలిగి ఉన్న దేశాలు వాటి సంఖ్యను తగ్గించడం పై దృష్టి సారించడం లేదు. పైగా ఆయా దేశాలు వాటి దగ్గర ఉన్న అణ్వాయుధాలను మరింత ఆధునికంగా మార్చుకునే ప్రయత్నాల్లో ఉన్నాయి.

ఇక ఇండియా విషయానికి వస్తే.. గతేడాది నాటికి మన దగ్గర ఉన్న అణ్వాయుధాల సంఖ్య 174 కాగా ప్రస్తుతం ఆ సంఖ్య 180కి పెరిగింది. పాకిస్తాన్ దగ్గర మాత్రం 170 అణ్వాయుధాలే ఉన్నాయి. యురేనియం , ఆయుధ-గ్రేడ్ ప్లూటోనియం ఉత్పత్తి చేయగల అతి కొద్ది దేశాల్లో ఇండియా ఒకటి. హెచ్‌ఈయూను అణు జలాంతర్గాముల్లో వినియోగిస్తారు.2023లో ఓ అంతర్జాతీయ పానెల్ ఇండియా దగ్గర అణ్వాయుధాల తయారీ కోసం 680 కిలోల ప్లూటోనియం అందుబాటులో ఉందని అంచనా వేసింది. దీనితో సుమారు 130-210 అణ్వాయుధాలను తయారు చేయగలదని చెప్పుకొచ్చింది. భూమి, గాలి, నీటి ద్వారా అణు దాడులు చేయగల సామర్థ్యం భారతదేశానికి ఉంది. ఇండియా వద్ద అగ్ని సిరీస్ అణు క్షిపణులతో పాటు.. అణు బాంబులను వేయగల మిరాజ్ ఫైటర్ జెట్స్ కూడా ఉన్నాయి. భారతదేశం సముద్రం నుంచి అణు దాడులు చేయగల అణు జలాంతర్గాములను అభివృద్ధి చేస్తోంది.

భారత్ మొదటగా 1974లో స్మైలింగ్ బుద్ధ పేరిట అణు పరీక్షలు నిర్వహించగా.. అప్పటి నుంచే పాకిస్థాన్ కూడా అణ్వస్త్రాలు సమకూర్చుకునే పనిలో నిమగ్నమైంది.


నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
4 | హైదరాబాద్
బుధవారం
23 । ఏప్రిల్ । 2025



## ఇస్రో ఖాతాలో మరో ఘనత.. స్పేడెక్స్ రెండో డాకింగ్ ప్రక్రియ సక్సెస్..



భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చేపట్టిన స్పేడెక్స్ మిషన్‌లో మరో కీలక ముందడుగు పడింది. తొలి ప్రయోగంలో అంతరిక్షంలోనే ఉపగ్రహాలను అనుసంధానం చేసిన శాస్త్రవేత్తలు.. రెండో డాకింగ్ ప్రక్రియను కూడా సక్సెస్‌ఫుల్ గా పూర్తి చేశారు. ఈ విషయాన్ని ఇస్రో అధికారికంగా ప్రకటించింది. "ఉపగ్రహాల రెండవ డాకింగ్ విజయవంతంగా పూర్తయిందని తెలియజేయడానికి సంతోషంగా ఉంది" అని పేర్కొంటూ కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ వేదికగా ఇలా ట్వీట్ చేశారు."స్పేస్-బేస్డ్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ మిషన్‌ను PSLV-C60 ద్వారా డిసెంబర్ 30, 2024న ప్రయోగించాం. ఈ మిషన్‌లో భాగంగా ఇస్రో శాస్త్రవేత్తలు జనవరి 16, 2025న అంతరిక్షంలో తొలిసారి ఉపగ్రహాలను విజయవంతంగా డాక్ చేసి సృష్టించారు. అనంతరం మార్చి 13, 2025న ఉదయం 9:20 గంటలకు అన్‌డాక్ చేశాం" అని ఎక్స్ పోస్ట్ ద్వారా కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ఈ మిషన్ కింద రాబోయే రెండు వారాల్లో మరిన్ని ప్రయోగాలు జరగనున్నట్లు వెల్లడించారు.మార్చి 13న, ఇస్రో తన %SpaDeX% మిషన్ లో భాగంగా స్పేస్ డీ-డాకింగ్‌ను విజయవంతంగా పూర్తి చేసింది. మన దేశం సొంతంగా అంతరిక్ష నౌకలు డాక్ చేయడానికి వీలు కల్పించే దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగు. భూమి నుంచి నావిగేషన్ చేయాల్సిన అవసరం లేకుండా ఈ టెక్నాలజీ ఉపయోగపడుతుంది. చంద్రయాన్-4, 2035 కల్లా అంతరిక్షంలో భారత స్పేస్ స్టేషన్ నిర్మాణం, మానవ సహిత అంతరిక్ష మిషన్లు వంటి భవిష్యత్ ప్రాజెక్టులకు ఈ సాంకేతికత చాలా అవసరం.



## వెన్నాడుతున్న 'ఇంద్రవెల్లి' జ్ఞాపకాలు

అది ఏప్రిల్ 20, 1981. ఆదివాసీ గూడేలు, పల్లెలలో నివసిస్తున్న ప్రజల సమస్యలను పరిష్కరించే సభ ఉందని, అదే రోజు అంగడి కూడా ఉండడంతో రెండు పనులూ చూసుకువద్దామని, మన కొరకు పెట్టిన సంఘం వారు చెప్పేది విందాం అన్న ఉత్సాహంతో ఇంద్రవెల్లి సభకు గుంపులు గుంపులుగా కదిలారు ఆదివాసీలు. ఈ సభకు వారం రోజుల ముందు నుంచే నిర్మల్, ఉట్నూర్, ఆదిలాబాద్ డివిజన్ ప్రజలకు రైతు కూలీ సంఘం వారు కరపత్రాలు పంచి, గూడేల ప్రజల సమస్యల పరిష్కారానికి సభకు రావాలని చాటింపు వేయించారు. పోలీసు అధికారుల అనుమతి కూడా తీసుకున్నారు. ఆ సభకు జనం తండోపతండాలుగా కదలడం చూసి ఇంద్రవెల్లి షావుకార్లు, దోపిడీదారులు, వలసవాదుల గుండెలు అదిరాయి. వెంటనే పోలీసు, రెవెన్యూ అధికారులకు అబద్ధపు సమాచారం ఇచ్చారు. 'ఆదివాసులు దాడులు చేయడానికి ఇంద్రవెల్లిని చుట్టుముడుతున్నారు. పల్లెలు, గోండు గూడేలు కదిలినాయి. మాకు ప్రాణభయం ఉంది రక్షించండ'ని చెప్పడంతో, అప్పటి ఆదిలాబాద్ ఎస్పీ పోలీసు బలగాలను దించి, ఆదివాసీలను చుట్టుముట్టారు. అమాయక గోండు ప్రజలకు ఇదంతా అర్థం కాలేదు. దీనికి తోడు వారికి తెలుగు భాష అర్థం కాదు. పోలీసులకు గోండు భాష అర్థం కాలేదు. ఒక పోలీసు అధికారి వచ్చి 'ఇక్కడ (ఇంద్రవెల్లి) చుట్టపక్కల కూర్చోవడానికి, గుంపులు గుంపులుగా ఉండడానికి అనుమతి లేదు. వెళ్లిపోండి' అని హెచ్చరికలు జారీచేశారు. తొడసం కట్టి అనే ఆదివాసీ నాయకుడు లేచి ఆరు రోజుల ముందే సభ అనుమతి తీసుకున్నాం అన్నాడు. అతన్ని అరెస్టు చేశారు. కొంత మంది ముఖ్య నాయకులను 19వ తేదీనే అరెస్టు చేశారు. పోయినోళ్లను పోయినట్లే అరెస్టు చేస్తున్నారు. ఏం జరుగుతుందో వచ్చిన ప్రజలకు అర్థం కావడం లేదు. సభలో ఏం చెబుతారో, సమస్యలకు పరిష్కారం దొరుకుతుందేమోనని గుంపులు.. గుంపులుగా ఇంకా జనం వస్తూనే ఉన్నారు. సభ అయిన తరువాత అంగడి చేద్దామనుకున్నారు.

కనక హన్మంతు (నిజాం గూడ) రైతుకూలి సంఘం నాయకత్వంలో జనాన్ని కంట్రోల్ చేస్తున్నారు. జనం సభ స్థలానికి పోవడానికి తహతహలాడుతున్నారు. పోలీసులు పంపడం లేదు. విసుగు చెంది మన సభ, మన స్థలం ఎవరిదైనా గుంజుకుంటున్నామా! మన సభలో ఈ పోలీసులు ఎందుకూ! సభ స్థలంకై పోదం పదండని మహిళలు దండు పిట్టబొంగరం, వెట్టి ఇస్రూబాయి ధైర్యంతో ముందడుగు వేశారు. మహిళా దండు కదిలింది. అంతలోనే మగ పోలీసులు సభకు వెళ్లొద్దని ఆపే క్రమంలో మహిళల ఛాతీపై చేతులు వేసి వెనక్కి దొబ్బడంతో, కోపంతో ఆమె ఆ పోలీసును కొట్టి చంపింది. ఇదే అదునుగా పోలీసులు గోండు ప్రజలపై విచ్చలవిడిగా కాల్పులు జరిపారు. భయంకరమైన శబ్దాలతో సభా ప్రదేశం దద్దరిల్లుతోంది. హాహాకారాలు, అరుపులు, కేకలు, ఏం జరుగుతుందో తెలియని స్థితి. గంట, గంటన్నర తరువాత చూస్తే భయంకరమైన దృశ్యాలు రక్తంతో భూమి తడిసింది. శరీరాల నుంచి రక్తం కారుతూనే ఉంది. శవాలు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. ఒకే లారీలో శవాలతో పాటు గాయాలతో ఉన్నవారిని, కొన ఊపిరితో కొట్టుకుంటున్నవారిని ఒకరి మీద ఒకరిని కట్టెల మోపులాగా వేయడంతో ఇంకొందరు ఊపిరాడక చనిపోయారు. ఆ కాల్పుల్లో 130 మంది వరకు చనిపోయారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. కనిపించకుండా పోయిన వారి సంఖ్యకు అంతులేదు. ఆ ?సంఘటన తరువాత నుంచి వడ్గాం గ్రామం కనకరాము కనిపించకుండా పోతే కొన్ని నెలల తరువాత పోలీసులు వచ్చి అతడు కాల్పుల్లో మరణించాడని చెప్పి ఐదు వందల రూపాయలు చేతిలో పెట్టి పోయారు. ఇలా దాదాపు నాలుగున్నర దశాబ్దాల నుంచి జ్ఞాపకాలు వెంటాడుతూనే ఉన్నాయి.ప్రభుత్వాలు మారుతున్నాయి. నాయకులు మారుతున్నారు. అన్ని పార్టీలలో ఆదివాసీ నాయకులున్నారు. అయినా ఈ రోజుకీ అమరులందరినీ గుర్తించలేకపోతున్నారు. సమస్యల్ని పరిష్కరించలేకపోతున్నారు. గుర్తించిన అమరుల కుటుంబాలకైనా పరిహారం ఇచ్చారా అంటే అదీ లేదు. దోపిడీలు, షావుకార్ల, వడ్డీ వ్యాపారుల, చౌకీదార్ల, పోలీసుల బూటకపు హత్యలు, ఏజెన్సీ, ఆదివాసీ రక్షణ చట్టాల ఉల్లంఘన... 45 సంవత్సరాల క్రితం ఉన్న స్థితే నేటికీ కొనసాగుతోంది. రూపాలు వేరు కాని దోపిడి పాతదే. ఆదివాసీ గోండుల సాంప్రదాయం ప్రకారం చనిపోయిన వారికి పూజలు కూడా చేయనీయకుండా, స్థూపాలు కట్టకుండా చేశారు. ఒకవేళ కట్టినా దొంగచాటుగా వాటిని కూల్చేసేవారు. 1982 నుంచి 1999 వరకు ఉన్న ప్రభుత్వాలు గ్రామాల్లో పోలీసు బలగాల పహారా ఏర్పరచి, నిషేధాజ్ఞలు పెట్టాయి. తెలంగాణ ఉద్యమంలో స్థూపం వద్దకు వచ్చిన నాయకులు ప్రమాణాలు చేసి, ఇంద్రవెల్లి అమరులు ఏ ఆశయం కోసం ప్రాణాలర్పించారో... తెలంగాణ వస్తే వారి ఆశయాలను నెరవేరుస్తామని చెప్పారు. నిషేధాజ్ఞలను ఎత్తివేస్తామని, ఆ ప్రదేశాన్ని స్మృతి వనం చేస్తామని, అటవీ హక్కుల చట్టాలు అమలుపరుస్తామని చెప్పారు. 2017లో ప్రస్తుతం ఉన్న అమరవీరుల స్థూపం స్థలంలో స్మరించుకోవడానికి, పూజకు అనుమతి కొరకు హైకోర్టులో ఈ వ్యాస రచయిత, తదితరులు కోర్టులో పిటిషన్ వేసి అనుమతి తీసుకున్నారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఏప్రిల్, -20న పూజలు జరుగుతున్నాయి. 2017 నుంచి కోర్టు ఆదేశాలతో గూడేలలో పోలీసు కూంబింగ్ తగ్గించారు కానీ, 144 సెక్షన్ ఇప్పటికి అమలు చేస్తూనే ఉన్నారు.ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఏజెన్సీ అటవీ హక్కుల చట్టాలు అమలుచేస్తామని నమ్మబలికి, పారిశ్రామికవేత్తలకు ధారాదత్తం చేస్తున్నారు. ఇదేమిటని అడిగితే గ్రీన్ హంట్, ఆపరేషన్ కగార్. ఇది ఎవరి అభివృద్ధి కోసం? ఆదివాసులు ఈ దేశ పౌరులు కాదా? అడవి, ఆదివాసులకు రక్షణ లేదు. ఎప్పుడేం జరుగుతుందోనని అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని బిక్కు బిక్కుమంటు ఆదివాసులు రోజులు గడుపుతున్నారు. వారిని రక్షించడం ప్రభుత్వాల బాధ్యత కాదా?

# విశ్వ వేదికపై ఆంగ్ల ప్రాముఖ్యత



**ఏప్రిల్ 23 ఆంగ్ల భాషా దినోత్సవం సందర్భంగా..**

ప్రపంచ పరస్పరం అర్థం చేసుకోవడానికి భాష ఒక బలమైన వారధి. భాష అంటే మానవాళి భావాలను ఒకరితో ఒకరు తమ ఆలోచనలను, భావాలను, సమాచారాన్ని పంచుకోవడానికి ఉపయోగించే ఒక వ్యవస్థ. భాష ద్వారానే మనుషులు తమ సంస్కృతిని, జ్ఞానాన్ని తరతరాలకు బదిలీ చేస్తారు. ఒకనాటి బ్రిటిష్ సామ్రాజ్య విస్తరణ ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా ఆంగ్లం మాట్లాడే వారి సంఖ్య అనూహ్యంగా పెరిగింది. భాష కేవలం భావ వ్యక్తీకరణకు ఒక సాధనమే కాదు ! అంతకు మించి ఒక గొప్ప సాంస్కృతిక సంపద అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

**ఆంగ్ల భాషా దినోత్సవం వెనుక కథ:**

ప్రతి సంవత్సరం ఏప్రిల్ 23న ఆంగ్ల సాహిత్య శిఖరం, నాటక చక్రవర్తి విలియం షేక్స్పియర్ పుట్టినరోజుతోపాటు మరణించిన రోజు కూడా కావడంతో ఈ రోజును ఆంగ్ల భాషా దినోత్సవంగా జరుపుకోవడం విశేషం. 1564 ఏప్రిల్ 23న జన్మించిన ఆయన విధి విచిత్రంగా సరిగ్గా 52 ఏళ్ల తర్వాత 1616 ఏప్రిల్ 23న కన్నుమూశారు. ఆంగ్ల సాహిత్యంలో తిరుగులేని రచయితగా షేక్స్పియర్ ఆధునిక ఆంగ్ల భాషపై చెరగని ముద్ర వేశారు. భాషతో ఆయన చేసిన సృజనాత్మక ప్రయోగాలు అద్భుతం. వందలాది కొత్త పదాలు, పదబంధాలను ఆంగ్ల భాషకు అందించారు. నేడు మనం విరివిగా వాడే 'గాసిప్', 'ఫ్యాషన్', 'లోన్లీ' వంటి పదాలు మొదట షేక్స్పియర్ కలం నుండి జాలువారినవే. అంతేకాదు, 'బ్రేక్ ది ఐస్', 'ఫైంట్-హార్టెడ్', 'లవ్ ఈజ్ బ్లైండ్' వంటి ఎన్నో అందమైన పదబంధాలను ఆయనే పరిచయం చేశారు. ఆయన రచించిన 39 నాటకాలు, 154 సొనెట్‌లు, మూడు సుదీర్ఘ కథన పద్యాలు ఆంగ్ల సాహిత్యానికి దివ్యమైన కానుకలు. నిపుణులు భావించేదాని ప్రకారం ఆయన రచనల్లోని విషాద ఛాయలు ఆయన వ్యక్తిగత జీవితంలోని దురదృష్టకర సంఘటనలకు అద్దం పడతాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే షేక్స్పియర్ సుమారు 1700 కొత్త పదాలను ఆంగ్ల భాషకు బహుకరించారు.

**ఈ ఏడాది ప్రత్యేక ఇతివృత్తం:**

2025 సంవత్సరానికి ప్రపంచ ఆంగ్ల భాషా దినోత్సవం యొక్క ఇతివృత్తం "ఇంగ్లీష్: నిజంగా ప్రపంచ భాష". ఈ అంశం ప్రపంచ భావ వ్యక్తీకరణ, సహకారం కోసం ఆంగ్లం పోషిస్తున్న కీలక పాత్రను నొక్కి చెబుతుంది. అంతేకాకుండా, ఆంగ్లం విభిన్న సంస్కృతులను ఎలా కలుపుతుంది ? భావ వ్యక్తీకరణ అడ్డంకులను ఎలా తగ్గిస్తుంది ? అనే విషయాలపై చర్చలు జరుగుతాయి. అంతర్జాతీయ దౌత్యం, సాహిత్యం, శాస్త్ర విజ్ఞానం, విద్య వంటి అనేక రంగాలలో ఆంగ్లం ప్రాముఖ్యతను ఈ రోజున గుర్తు చేసుకుంటారు. నేటి ప్రపంచంలో బహుభాషావాదం యొక్క ప్రాధాన్యతను, సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రోత్సహించడంతో పాటు ప్రపంచంలో ఆంగ్ల భాష ప్రత్యేక స్థానాన్ని చాటి చెప్పడం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశం. యునెస్కో 2010లో మొదటిసారిగా ఈ దినోత్సవాన్ని నిర్వహించింది. ప్రపంచంలోని 75 కంటే ఎక్కువ దేశాలు ఆంగ్లాన్ని తమ అధికారిక భాషగా గుర్తించాయి. భాషను అన్వేషించడం ద్వారా బహుభాషావాదం సాంస్కృతిక వైవిధ్యాన్ని ఎలా పరిరక్షిస్తుందో తెలియజేయడం ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యం. ఆంగ్ల భాషా దినోత్సవం చరిత్ర, సంస్కృతి, భాషతో ముడిపడి ఉన్న విజయాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం దీని ముఖ్యోద్దేశం.




**నేటి ప్రపంచంలో ఆంగ్లం యొక్క అనివార్యత:**

ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా మాట్లాడే రెండవ భాషగా ఆంగ్లం తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. ప్రపంచీకరణ యుగంలో ఆంగ్లం నేర్చుకోవడం ఒక అనివార్య అవసరంగా మారింది. వివిధ దేశాల ప్రజలు ఒకరితో ఒకరు సులభంగా సంభాషించడానికి ఇది ఒక విశ్వ వేదికగా ఉపయోగపడుతుంది. బహుళజాతి కంపెనీలు ఆంగ్లంపై పట్టు ఉన్న ఉద్యోగులకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నాయి. ప్రపంచంలోని అనేక ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల్లో ఆంగ్ల మాధ్యమంలోనే విద్యా బోధన కొనసాగుతోంది. సైన్స్, ఏవియేషన్, కంప్యూటర్లు, దౌత్యం, పర్యాటకం వంటి అనేక కీలక రంగాలకు సంబంధించిన ప్రామాణిక గ్రంథాలు అధికంగా ఆంగ్లంలోనే అందుబాటులో ఉన్నాయి. కంప్యూటర్ ప్రోగ్రామింగ్, ఇతర అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలకు ఆంగ్లమే ప్రాథమిక ఆధారం. నేటి డిజిటల్ యుగంలో ప్రపంచవ్యాప్తంగా కంప్యూటర్లలో నిక్షిప్తం చేయబడిన సమాచారంలో 80 శాతానికి పైగా ఆంగ్లంలోనే ఉండటం విశేషం. దాదాపు అన్ని ముఖ్యమైన వెబ్‌సైట్‌లు ఆంగ్లంలోనే రూపొందించబడ్డాయి. అంతర్జాతీయ వ్యాపార లావాదేవీలకు ఆంగ్లం ఒక కీలకమైన సాధనం. ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య సంబంధాలు విజయవంతంగా కొనసాగించడానికి ఆంగ్ల భాషా పరిజ్ఞానం అవసరం. ఆంగ్లం నేర్చుకోవడం కేవలం ఉద్యోగ అవకాశాలనే కాకుండా ఇతర సంస్కృతులను అర్థం చేసుకోవడానికి, విభిన్న ప్రాంతాల ప్రజలతో నిజమైన అనుబంధం ఏర్పరచుకోవడానికి, వారి జీవనశైలిని తెలుసుకోవడానికి కూడా సహాయపడుతుంది.

**ప్రపంచ పటంలో ఆంగ్ల స్థానం:**

ప్రపంచవ్యాప్తంగా దాదాపు 150 కోట్ల మంది ప్రజలు ఈ భాషను మాట్లాడుతున్నారు. ఈ సంఖ్య 2050 నాటికి 200 కోట్లకు చేరుకుంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. మన భారతదేశంలో దాదాపు 14 కోట్ల మంది అంటే జనాభాలో 10 శాతం మంది ఆంగ్లం మాట్లాడేవారు ఉన్నారు. ఆంగ్లం మాట్లాడే వారిని "ఆంగ్లోఫోన్స్" అని పిలుస్తారు. ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాషల్లో రెండవ స్థానంలో ఉన్న మాండరిన్ చైనీస్ కంటే ఆంగ్లం మాట్లాడే వారి సంఖ్య 28 శాతం అధికంగా ఉండటం గమనార్హం. సుమారు 1500 సంవత్సరాల క్రితం కేవలం మూడు తెగల ప్రజలు మాత్రమే ఈ భాషను మాట్లాడేవారు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 95 కోట్ల మంది ఆంగ్లాన్ని వారి మొదటి భాషగా, మరో 60 కోట్ల మంది రెండవ భాషగా మాట్లాడుతున్నారు. ఆంగ్లం ప్రపంచంలో అత్యంత విస్తృతంగా మాట్లాడబడుతున్నందున దీనిని తరచుగా "ప్రపంచ భాష"గా అభివర్ణిస్తారు. ఇది ఆధునిక యుగం యొక్క భాష. అనేక దేశాలలో అధికారిక భాష కానప్పటికీ ప్రస్తుతం ఇది ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా బోధించే ఒక విదేశీ భాషగా ప్రాచుర్యం పొందింది. ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీతో సహా అనేక ముఖ్యమైన అంతర్జాతీయ సంస్థల అధికారిక భాషల్లో ఆంగ్లం ఒకటి. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో పనిచేసే వ్యోమగాములకు రష్యన్‌తో పాటు ఇది ఒక సహ అధికారిక భాష కావడం దీని ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా ఆంగ్లం మాట్లాడే వారి సంఖ్య పెరుగుతూనే ఉంది. ఆంగ్లం ఇతర భాషల నుండి అనేక పదాలను స్వీకరించింది.

**ఆంగ్లంలోని కొన్ని ఆసక్తికరమైన విషయాలు:**

ఆంగ్ల భాషలో వ్యాకరణపరంగా సరైన అతి చిన్న వాక్యం "గో". కేవలం ఒక అక్షరం కలిగిన 'ఐ' అతి చిన్నదైనప్పటికీ అత్యంత పురాతనమైన సాధారణంగా ఉపయోగించే పదం. ఆంగ్లంలో ఎక్కువగా ఉపయోగించే విశేషణం 'గుడ్', సాధారణంగా ఉపయోగించే నామవాచకం 'టైమ్'. 'సెట్' అనే పదానికి అత్యధిక సంఖ్యలో నిర్వచనాలు ఉన్నాయి. ఇప్పటికీ వాడుకలో ఉన్న పురాతన ఆంగ్ల పదం 'టౌన్'. "- జి ఆర్ వై"తో ముగిసే ఆంగ్ల పదాలు కేవలం 'యాంగ్రీ', 'హంగ్రీ' మాత్రమే. మనం తరచుగా వాడే 'గుడ్‌బై' అనే పదం 'గాడ్ బి విత్ యూ' అనే పాత ఆంగ్ల పదబంధం నుండి వచ్చింది. మొత్తం ఆంగ్ల భాషలోని పదాలలో 11 శాతం అక్షరాలు 'ఈ'ని కలిగి ఉంటాయి. ప్రపంచంలోని అత్యంత సంతోషకరమైన భాషల్లో ఇంగ్లీషు ఒకటిగా పరిగణించబడుతుంది. 'సాడ్' అనే పదం కంటే 'హ్యాపీ' అనే పదం మూడు రెట్లు ఎక్కువగా ఉపయోగిస్తారు! "ది క్విక్ బ్రౌన్ ఫాక్స్ జంప్స్ ఓవర్ ది లేజీ డాగ్" అనే వాక్యంలో ఆంగ్లంలోని అన్ని అక్షరాలు ఉండటం విశేషం. ప్రతి 98 నిమిషాలకు ఒక కొత్త ఆంగ్ల పదం డిక్షనరీలో చేరుతుంది. హార్వర్డ్ విశ్వవిద్యాలయం, గూగుల్ సమాచారం ప్రకారం ఆంగ్లంలో మొత్తం 1,022,000 పదాలు ఉన్నాయి. అయితే ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ ప్రకారం ప్రస్తుతం వాడుకలో ఉన్న పదాలు కేవలం 170,000 మాత్రమే.

**ఆకాశ భాష - ఆంగ్లం:**

విమానాలు నడిపే పైలట్‌లు తమ మాతృభాష ఏదైనాప్పటికీ, గాలిలో వాహనాలను నడిపేటప్పుడు తప్పనిసరిగా ఆంగ్లంలోనే మాట్లాడాలి. అందుకే ఆంగ్లాన్ని సరదాగా "ఎయిర్ భాష" అని కూడా అంటారు. ఆంగ్ల భాష నేర్చుకోవడం ద్వారా వ్యక్తిగత, విద్యా, వృత్తిపరమైన జీవితంలో అనేక అవకాశాలను అందిపుచ్చుకోవచ్చు. ఇది ప్రపంచంతో అనుసంధానం కావడానికి ఒక శక్తివంతమైన సాధనం.

**-జనక మోహన రావు దుంగ**
**ఫోన్: 8247045230**

# పెళ్లంటే నూరేళ్ల పంట



80వ దశకంలో హై స్కూల్ చదువులకు రోజు క్రమంగా బడికి వెళ్లే క్రమంలో భుజంపై పుస్తకాల మూటతో నడుచుకుంటూ వెళ్లేవారము. నడుస్తూ వెళ్లే సమయంలో దారి వెంట గల గృహాలలో రేడియో పాటలు వినబడేవి. అప్పటి రోజుల్లో అమితంగా ఆకర్షించి ఇప్పటి వరకు గుర్తున్న పాటలు... తాళికట్టు శుభవేళ... మెడలో కళ్యాణమాల.... పెళ్ళంటే నూరేళ్ల పంట, అది పండాలి కోరుకున్న వారితోనే పండాలి. ఇవే క్రమంగా, ప్రముఖంగా నాడు రోజు వినిపించేవి. వీటి గురించి నేడు ఎందుకు చెబుతున్నానంటే, ఈ రెండు పెళ్లి (వివాహము) నకు సంబంధించినవే! అవును పెళ్లంటే ఆషామాషి వ్యవహారం కాదు. వివాహం అనేది అన్నింటిలో ఘనమైనదిగా, పవిత్రమైనదిగా పేర్కొనబడింది. వివాహం అనేది ఒక బాధ్యతాయుతమైన సంస్కార వ్యవస్థ అయితే నేడు వివాహం శాశ్వత బాంధవ్యం అనే భావన క్రమంగా తగ్గిపోతుంది. నేటి వార్తలను, విషయాలను గమనిస్తే ప్రస్తుత పోకడ అర్థమవుతుంది. కొందరైతే వివాహం అంటే ఆషామాషి వ్యవహారంగా అనుకుంటున్నారు. అది ఒక పవిత్రమైన కార్యంగా భావించవలెను. అపరిపక్వతతో, మిడిమిడి జ్ఞానంతో, మానసికంగా, శారీరకంగా మెచ్యూరిటీ లేకుండానే ఏదో ప్రేమ అంటూ అన్నింటినీ ముఖ్యంగా చదువును నిర్లక్ష్యం చేయడం ఏమాత్రం శ్రేయస్కరం కాదు. కొన్ని పరిస్థితులు ఎలాగున్నాయంటే, వివాహం తర్వాత కొన్నాళ్లకు, బెదిరింపులు, కేసులు, విడాకులు, చివరికి అనైతిక చర్యలకు పాల్పడుతూ జీవిత భాగస్వామిని సైతం వదిలించుకోవాలనే దుష్ట తలంపులు మానవత్వానికే మచ్చ తెస్తున్నాయి. కొన్ని కేసుల్ని గమనిస్తే, మిడిమిడి జ్ఞానంతో, తొందరపాటుతో అవగాహన రాహిత్యంతో ట్రాప్ కాబడి జీవితాలను ప్రశ్నార్థకం చేసుకున్న వారిని గమనించవచ్చు.



వివాహమనే పవిత్ర బంధం ద్వారా ఏకమై తదుపరి దుష్ట చర్యలు, ఆలోచనలతో జీవిత భాగస్వామిని సైతం సుపారీ ద్వారా వదిలించుకోవాలనే తలంపులతో ఉన్న వార్తలను గమనిస్తున్నా. చాలా దురదృష్టకరం. బాధాకరం. భార్యాభర్తల కలహాలు పిల్లల చదువులపై తీవ్ర ప్రభావాలను చూపిస్తాయి. పిల్లలకు స్వతహాగానే అంతర్గత నైపుణ్యాలు సామర్థ్యాలు ఉంటాయి. వారికి చదువుకోవాలనే ఆశవున్నా, వారిలో సత్తావున్నా, ఇంట్లో ఆయా పరిస్థితులు ప్రతిబంధకంగా వారికి మారుతున్నాయి. ఇక్కడ ఒకటి స్పష్టం చేయదల్చాను, వివాహం ద్వారా సంసారం నిర్వహిస్తూ, పిల్లల్ని కనడం మాత్రం కాదు, విధిగా వారిని ప్రయోజకులుగా, ఉత్తమ పౌరులుగా సమాజానికి అందించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే! తండ్రి సకల గృహావసరాలను సమకూర్చుతూ కుటుంబ సంక్షేమ నిమిత్తం కృషిచేస్తే, తల్లి అన్ని విషయాలను సమన్వయ పరుస్తూ ఉత్తమ యాజమాన్య పద్ధతులను అవలంబిస్తూ కుటుంబ శ్రేయస్సుకై ఇరువురు అంకితభావంతో కృషిచేస్తే గృహమే స్వర్గసీమగా మారుతుంది. దీనికి విరుద్ధంగా ప్రవర్తించడమే పలు సమస్యలకు హేతువుగా మారుతుంది. ఎవరి బాధ్యతలను వారు సవ్యంగా నిర్వహిస్తే సదరు వ్యవస్థకు తిరిగే లేదు. అసలు ప్రాథమిక బాధ్యతలను విస్మరిస్తూ హక్కుల గూర్చి ఆలోచించడం హాస్యాస్పదమే అవుతుంది. ఒకరికొకరు అర్థం చేసుకుంటూ సామరస్య ధోరణి, ఓపికతో, తోడుగా ఆప్యాయతతో ప్రవర్తిస్తే జీవితం పూల పాన్పు వలె ఉంటుంది. మొదట్లో చెప్పినట్లు వివాహమనేది ఘనమైనది. పవిత్రమైనది. వివాహ వ్యవస్థ మన సమాజంలో ప్రాచీన కాలం నుండే అమలులో ఉంది. వివాహం అనేది ఒక సార్వత్రిక సామాజిక వ్యవస్థ. వివాహం ద్వారా ఒకచోట నివసించడం, పరస్పర ఆర్థిక సహకారాన్ని కలిగి ఉండటం, చక్కటి కుటుంబాన్ని రూపొందించే అంశాలతోనే కలిగి ఉండే విశ్వవ్యాపితమైనది. వివాహం. ఇది బహిరంగ తీర్మానంతో ప్రారంభమై శాశ్వత సంబంధాన్ని కొనసాగించుటకు కృత నిశ్చయంతో భార్యాభర్తలు తమ మధ్య పరస్పర బాధ్యతలను, స్పష్టమైన వైవాహిక బాధ్యతలను న్యాయబద్ధంగా జరిగించుటకు మొదటి మెట్టు వివాహం. తొలిమెట్టుతోనే క్రమంగా కొనసాగింపు జరగాలి. ప్రతి వివాహానికి స్పష్టమైన నియమావళి ఉంటుంది. మరి ముఖ్యంగా రెండు ప్రధానమైన లక్ష్యాలు ఉంటాయి.


**1. కుటుంబ స్థాపన-నిర్వహణ**

2. దైనందిన జీవితానికి కావలసిన సహకారం, భద్రత కలిగి ఉంటూ చక్కని సాన్నిహిత్యాన్ని కలిగి ఉండటం, శ్రమ పడుతూ ఆనందించడం, జీవనానికి సరిపడు ఆస్తుల సేకరణతో పాటు వంశాన్ని కాపాడడం అనేవి ప్రధాన లక్ష్యాలు. ఈ లక్ష్యసాధనకై అంకిత భావంతో కృషి జరిగినప్పుడే గృహం-సుభిక్షంగా స్వర్గసీమగా ఉంటుంది. ఎందుకంటే, వివాహం అనేది తాత్కాలికంగా జరిగే ఒడంబడిక కాదు. వివాహం ద్వారా ఏకం కాబడే స్త్రీ-పురుషులు చివరి వరకు శాశ్వతంగా కలిసి మెలిసి తమ తమ బాధ్యతలను నిర్వహిస్తూ నివసించడానికి జరిగే పవిత్ర ఒప్పందం. అందుకే వ్యవస్థ స్థిరంగా-స్పష్టంగా-పటిష్టంగా నిర్వహించబడాలి. అప్పుడే తగు అర్థం కలిగిస్తుంది. మన దేశ సంస్కృతి సాంప్రదాయల ప్రకారం వివాహం అనేది ఒక గొప్ప పవిత్రమైన కార్యం. వివాహం అనేది కేవలం ఇంద్రియ సుఖ: ప్రాప్తికి మాత్రమే కాదు త్యాగాలకు, రక్షణకు, పరస్పర సహకార బంధాలకు ప్రతిరూపంగా ఉండాలి. వివాహం ద్వారా ఏకమైన జంట తమ బాధ్యతల్ని ఉమ్మడిగా స్వీకరించాలి. ఏకత్వంతో ఉండాలి తప్ప భిన్నత్వం కూడదు. దీనికై పరస్పర అవగాహన, ప్రాధాన్యతలను కలిగి ఉండాలి. మరీ ముఖ్యంగా తధానుభూతి, ప్రేమ, అర్థంచేసుకునే పరిపక్వత, సమయానుకూలంగా ఓపికతో నిర్ణయాలు తీసుకోవడం, అడ్జస్ట్మెంట్ మెంటాలిటీలను కలిగి ఉంటూ ప్రవర్తిస్తే సమస్యలకు తావేలేదు. అసలు పట్టింపులు వాదులాటలకు అవకాశం ఇవ్వద్దు. వాదులాడే పరిస్థితులే వస్తే మీ భాగస్వామినే ప్రేమతో గెలవనీయండి. తప్పేంటి. ఒకరు తగ్గండి, ఇక సమస్యే లేదు. ఎప్పుడూ గతం గూర్చి మాట్లాడకుండా, భవిష్యత్తు గూర్చే ఆలోచించాలి. ఏవైనా ఇబ్బందికర పరిస్థితులు గోచరిస్తే వెంటనే వాటి నుండి బయటపడేలా వేరే వ్యాపకాలను, పనులను, కార్యక్రమాలను ఎంచుకోవాలి. అన్ని విషయాలలో ఓపిక బహు గొప్ప పనితనం కలది. ఓపిక సదా లాభదాయకం కూడా! ప్రేమ, ఓర్పు ఈ రెండు సకల సమస్యలకు ఉత్తమ పరిష్కార మార్గాలు. వివాహం అతి పవిత్రమైనది దానిని అదే కోణంలో చూస్తూ కడవరకు దాని లక్ష్యసాధనకై అంకిత భావంతో నిజాయితీగా నిర్వహించే కృషి చేస్తే ఇక గృహమే స్వర్గ సీమ.

**-డాక్టర్ ఎం. ప్రభుదయాల్**
**మాజీ సెనేట్ మెంబర్ - కాకతీయ యూనివర్సిటీ**
**శాశ్వత సభ్యుడు - ఐఏటీఈ**
**మండల విద్యాశాఖ అధికారి - కొత్తగూడెం.**

భక్తి

## సువర్ణ వర్షం



'సా ఏవ అయం భగవతీ త్రిపురేతి వ్యాపత్యతే, తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్, ఆ భగవతి 'త్రిపుర' అని చెప్పబడుతుంది. 'తత్సవితుర్వరేణ్యం నుంచి 'ప్రచోదయాత్' వరకు త్రిపదా గాయత్రి అని పేర్కొన్నారు.

(త్రిపురా తాపిన్య ఉపనిషత్)

గాయత్రిని మించిన మంత్రం లేదని విజ్ఞులు చెబుతారు. దానితో లోక కల్యాణాన్ని సాధించిన ఒక మహానుభావుని వృత్తాంతం తెలుసుకుందాం. మాధవాచార్యులు హంపిలో లక్ష్మీ ప్రాప్తికై చాలా కాలంపాటు తీవ్రంగా గాయత్రీ మంత్రోపాసన చేశాడు. లక్ష్మీదేవి ప్రత్యక్షమై 'ఈ జన్మలో నీ కోరిక తీరదు. మరో జన్మలోనే!' అన్నది. వారు చేతులు జోడించి 'సన్యాసాశ్రమ స్వీకారం మరో జన్మ అని శాస్త్రాలు ఘోషిస్తున్నాయి తల్లీ! నేను సన్యసిస్తాను. ఆత్మ జ్ఞానాన్ని మించిన ఐశ్వర్యం ఏముంది?' అన్నాడు. 'నా కోసం ఇంత తపస్సు చేసి వద్దంటావెందుకు? నీవు సన్యసించినా నేను సకల ఐశ్వర్యాలూ ఇస్తాను' అన్నది లక్ష్మి. 'అమ్మా! తపస్సు చేసిన తర్వాత నా కిప్పుడు ధనం మీద కాంక్ష పూర్తిగా మాయమైపోయింది. కానీ లోక శ్రేయస్సుకై ఎప్పుడైనా నిన్ను ధ్యానిస్తే ధనాన్ని ప్రసాదించు. లేకపోతే అక్కరలేదు' అన్నాడు మాధవాచార్యులు.లక్ష్మీదేవి 'సరే' అన్నది. మాధవాచార్యులు సన్యసించి విద్యారణ్య స్వామి అయ్యాడు. శృంగేరి పీఠాన్ని అధిరోహించాడు. సనాతన భారతీయ సంప్రదాయాన్ని పునరుజ్జీవింప చేయడానికి తుంగభద్రా తీరంలో విద్యానగరం నిర్మించి బుక్కరాయలను రాజును చేశాడు. సుమారు 50 ఏండ్లు మంత్రిగా ఉన్నాడు. అప్పుడు విపరీతమైన కరువు కాటకాల వల్ల ప్రజలు కష్టనష్టాల పాలయ్యారు. రాజు ప్రాధేయపడగా విద్యారణ్యస్వామి చింతించే పనిలేదని సువర్ణాన్ని కురిపిస్తానని శపథం చేశాడు. 'ప్రజల గృహ ఆవరణలో పొలాలలో కురిసినది ప్రజలదే! నీ కోట ఆవరణలో రహదారులలో కురిసినది నీది' అని చెప్పి గాయత్రీ దేవిని ప్రార్థించి ముహూర్త కాలంలో సువర్ణ వర్షాన్ని కురిపించినాడు. ప్రజలకు అన్నపానీయాలకు లోటు లేకుండా పాడిపంటలు వర్ధిల్లినవి. అంతటి మహనీయులకు ఆలవాలమైన భారతదేశం సనాతన ధర్మానికి గురుస్థానం వహిస్తూ ప్రపంచమంతటికి ఆదర్శప్రాయమై ఉన్నది.

## బిగుతు దుస్తులు ధరిస్తున్నారా..



స్ట్రక్చర్ బాగా కనిపించాలనీ, ఫ్యాషనబుల్ లుక్ ఉండాలని చాలా మంది బిగుతు దుస్తులకు ప్రాధాన్యం ఇస్తారు. కాసేపైతే ఫర్వాలేదు కానీ, ఒంటిని పట్టేసినట్టు ఉండే వస్త్రాలు తరచూ ధరించడం అంటే రోగాలను కొనితెచ్చుకోవడమే అని చెబుతున్నారు వైద్యశాస్త్ర నిపుణులు. ఇలాంటి దుస్తులు ధరించడం వల్ల చర్మం రాపిడికి గురై కందడమే కాదు, ర్యాషెస్ వచ్చే ప్రమాదమూ ఉంటుంది. నరాలు ఒత్తిడికి గురవుతాయట.దానివల్ల ఆ భాగం తిమ్మిరెక్కి మొద్దుబారినట్టుగా అవుతుంది. గుండె, పొట్ట భాగంలో టైట్‌గా ఉండే దుస్తులు వేసుకుంటే శ్వాస అందడమూ కష్టమవుతుంది. ఇది కొద్ది సమయం పాటు బిగుతు దుస్తులు ధరించేవారి సంగతి. అదే దీర్ఘకాలం పాటు మళ్లీ మళ్లీ ఇలాంటి వస్త్రాలే వాడితే పొట్ట భాగంలో ఒత్తిడి కారణంగా ఎసిడిటీ, ఇరిటబుల్ బావెల్ సిండ్రోమ్ ఇతర జీర్ణ సంబంధిత సమస్యల బారినపడే అవకాశం ఉందంటున్నారు.గజ్జల్లాంటి ప్రదేశాల్లో గాలి ఆడక ఈస్ట్ ఇన్ఫెక్షన్ల బారిన పడతారట. నరాల మీద దీర్ఘకాలం పాటు ఒత్తిడి కొనసాగితే ఆ ప్రాంతం మొద్దు బారడమే కాదు, ముందు ముందు తీవ్రమైన నొప్పికి కారణం అవుతుంది. తర్వాత వదులు దుస్తులు వేసుకున్నా సరే, ఇది తగ్గడం అన్నది కష్టంగా మారుతుంది. ఇక, రక్తప్రసరణ సరిగ్గా జరగకపోతే క్లాట్స్ ఏర్పడే ప్రమాదం ఉంది. నడుము దగ్గర బిగుతైన బెల్టులు, బ్యాండ్‌లు ధరిస్తే నడుము, మెడ, కీళ్లు, కండరాలకు సంబంధించిన నొప్పులు వస్తాయి. ఊపిరి హాయిగా తీసుకోకపోవడం అన్నది ఎక్కువరోజులపాటు సాగితే ఎగ్జిమా, డెర్మటైటిస్‌లాంటి చర్మ సమస్యలకు

## ఎండాకాలంలో కిలోల కొద్దీ
# బరువు తగ్గించే పండ్లు



బరువు తగ్గడానికి అనువైన కాలం ఎండాకాలం. ఈ టైమ్‌లో కాస్త వర్కౌట్స్ చేసినా ఇట్టే బరువు తగ్గుతారు. దీంతోపాటు మనం తీసుకునే కొన్నిరకాల సమ్మర్ ఫ్రూట్స్ కూడా మన బరువుని అమాంతం తగ్గిస్తాయి. పైగా వీటిని తినడం వల్ల ఎండలు, ఉక్కపోతతో అలసిన శరీరానికి ఊరట లభిస్తుంది. మరి ఇన్ని లాభాలున్న పండ్లని ఎందుకు నిర్లక్ష్యం చేయడం.

**కివీ పండ్లు**

కివీ పండ్లు చూడ్డానికి చిన్నగా ఉంటాయి. వీటిని తినడం వల్ల జీర్ణశక్తి పెరుగుతుంది. ఇమ్యూనిటీ పెరుగుతుంది. మెటబాలిజ్ ఇంప్రూవ్ అవుతుంది. ఈ పండ్లని తినడం వల్ల రీఫ్రెషింగ్ ఫీలింగ్ అవుతుంది.

**బ్లూబెర్రీస్**

బ్లూబెర్రీస్‌లో ఎక్కువగా కేలరీలు ఉంటాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్, ఫైబర్‌లు ఎక్కువగా ఉంటాయి. బ్లూబెర్రీస్ తింటే కడుపు నిండుగా ఉంటుంది. వీటి వల్ల స్వీట్ క్రేవింగ్స్ కంట్రోల్ అవుతాయి.

**ప్లమ్స్**

ట్యాంగీ అండ్ స్వీట్ ఫ్లేవర్‌తో ఉండే ఈ పండ్లలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల బ్లడ్ షుగర్ లెవల్స్ రెగ్యులేట్ అవుతాయి. మెటబాలిజం పెరుగుతుంది. ఇవి హెల్దీ స్నాక్స్ అని చెప్పొచ్చు. ప్లమ్ పండ్లని నేరుగానైనా తినొచ్చు.

**పీచెస్**

పీచెస్.. ఈ పండ్లలో కూడా కేలరీలు తక్కువగా ఉంటాయి. ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. వీటిని తినడం వల్ల చాలాసేపటి వరకూ నిండుగా ఉంటుంది. దీనిని మనం నేరుగా తినొచ్చు. సలాడ్స్‌లో వేసుకుని తినొచ్చు.

**బొప్పాయి**

బొప్పాయి పండు కూడా బరువు తగ్గించే బెస్ట్ ఫ్రూట్ అని చెప్పొచ్చు. దీనిని తీసుకోవడం వల్ల కడుపు నిండుతుంది. ఇది నేచురల్‌గానే స్వీట్‌గా ఉంటుంది. పైగా ఈ పండు తింటే సులువుగా జీర్ణవుతుంది. బ్లోటింగ్ తగ్గుతుంది. వీటిని తీసుకోవడం వల్ల బరువు తగ్గడానికి హెల్ప్ అవుతుంది.

**మస్క్ మెలన్**





మస్క్ మెలన్ కూడా సమ్మర్‌లో ఎక్కువగా దొరికే పండు. ఇది చూడ్డానికి లైట్‌గా, జ్యూసీగా ఉంటుంది. ఇందులో ఫైబర్ ఉంటుంది. వీటిని తినడం వల్ల కడుపు చాలాసేపటి వరకూ నిండుగా ఉంటుంది. సరిగ్గా జీర్ణమవుతుంది. వీటిని రెగ్యులర్‌గా తింటే బరువు తగ్గడానికి హెల్ప్ అవుతుంది.

**పుచ్చకాయ**

సమ్మర్‌లో ఎక్కువగా తినే పండు పుచ్చకాయ. ఈ సీజన్‌లో ఎక్కువ లభించే ఈ పండు బాడీని హైడ్రేట్ చేస్తుంది. ఈ పండులో 90 శాతం నీటి కంటెంట్ ఉంటుంది. వీటిని తినడం వల్ల అప్పటికప్పుడు కడుపులో చల్లగా మారడతంతో పాటు కడుపు నిండుగా ఉంటుంది. క్రేవింగ్స్ తగ్గుతాయి. ఎక్కువగా జంక్ ఫుడ్ తినం. దీంతో బరువు తగ్గడం ఈజీ అవుతుంది. పుచ్చకాయలో 30 కేలరీలు ఉంటాయి. దీంతోపాటు విటమిన్ ఏ, సీ, పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఈ పండులో సిట్రులిన్ అనే రసాయనం ఉంది. ఇది జీవక్రియను మెరుగ్గా చేస్తుంది. దీంతో ఈజీగా బరువు తగ్గుతారు.

**స్ట్రాబెర్రీస్**

స్ట్రాబెర్రీస్ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్ సిలు పుష్కలంగా ఉంటాయి. వీటిని తినడం వల్ల స్వీట్స్ తినాలన్నా కోరిక కూడా తగ్గుతుంది.







## మెంతులతో తెల్ల జుట్టును
## నల్లగా మార్చుకోవచ్చు





ఈ రోజుల్లో చాలా మందికి తెల్ల జట్టు ప్రధాన సమస్యగా మారింది. ముప్పై ఏళ్లు నిండక ముందే తలంతా తెల్ల వెంట్రుకలతో కనిపించే వారు చాలా మంది ఉన్నారు. కొందరు ఈ సమస్య గురించి అంతక పట్టించుకోరు. మరికొందరు మాత్రం సీరియస్‌గా ఉంటారు. హెన్నా, హెయిర్ డై, మార్కెట్‌లో దొరికే వివిధ ప్రొడక్ట్స్ వాడి తెల్ల జుట్టు కాస్త నల్లగా మార్చుకుంటున్నారు. వెంట్రుకలు నల్లబడటానికి హెన్నా వాడకం శాశ్వత పరిష్కారం కానప్పటికీ, జుట్టు యొక్క తెల్లదనాన్ని కొంతకాలం దాస్తుంది. అయితే, మనలో చాలా మంది హెన్నా వేసి వేసి విసిగి చెంది ఉంటారు. అయితే, కొన్ని సహజ చిట్కాల ద్వారా తెల్ల జుట్టును నల్లగా మార్చుకోవచ్చని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. ఆ చిట్కాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.

**ఉసిరి, మెంతుల మిశ్రమం**

ఉసిరిలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, అవసరమైన కొవ్వు ఆమ్లాలు, వివిధ పోషకాలు మెండుగా ఉంటాయి. ఇవి జుట్టుకు పోషణ, బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఆయుర్వేద నిపుణుల ప్రకారం జుట్టు రాలే సమస్యను తగ్గించడంలో ఉసిరి ఎంతో మేలు చేస్తుంది. జుట్టు రాలడాన్ని తగ్గించడమే కాకుండా.. వెంట్రుకలు తెల్లబడకుండా ఉసిరి మెరుగ్గా పనిచేస్తుందని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. అదే విధంగా మెంతులు జుట్టు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మెంతుల్లో ప్రోటీన్, నికోటనిక్ యాసిడ్ ఉంటాయి. ఇవి జుట్టుకు అవసరమైన పోషణ ఇస్తాయి. అంతేకాకుండా జుట్టుకు బలాన్ని ఇవ్వడమే కాకుండా తెల్ల జుట్టును నల్లగా మారుస్తాయి. ఈ రెండింటిని ఎలా వాడాలో తెలుసుకుందాం.

**ఎలా తయారు చేసుకోవాలి?**

ఈ మిశ్రమాన్ని తయారుచేసుకోవడం కోసం రెండు ఉసిరికాయలను తీసుకోండి. వీటిని రసంలా చేసుకోండి. ఆ తర్వాత మెంతుల్ని తీసుకోని వాటిని దోరగా వేయించి.. పొడిలా చేసుకోండి. ఇప్పుడు ఒక టీ స్పూన్ మెంతుల పొడిని తీసుకుని ఉసిరి రసంలో కలపండి. ఈ రెండింటిని బాగా మిక్స్ చేయండి. ఆ తర్వాత ఈ మిశ్రమానికి ఒక చెంచా కొబ్బరి లేదా బాదం నూనె కలపండి. ఆ తర్వాత ఈ మిశ్రమాన్ని బాగా వేడి చేసి చల్లబర్చండి. ఈ మిశ్రమాన్ని తెల్ల జుట్టుకు డైలా ఉపయోగించవచ్చు.

**ఎన్ని సార్లు ఉపయోగించాలి?**

ఈ ప్రత్యేక మిశ్రమాన్ని వారానికి రెండుసార్లు ఉపయోగించవచ్చు. ఇది జుట్టుకు అవసరమైన పోషణను అందిస్తుంది. జుట్టు అకాల బూడిద రంగులోకి మారడం సహజంగా ఆగిపోతుంది. ఈ ప్రత్యేక మిశ్రమాన్ని జుట్టుకు ఒక గంట పాటు అప్లై చేసి అలాగే ఉంచండి. ఆ తర్వాత తేలికపాటి షాంపూతో తలస్నానం చేయండి. వారానికి రెండు సార్లు వాడటం వల్ల తెల్ల జుట్టు క్రమేపి నల్లగా మారుతుంది.


**బాదం, ఉసిరి నూనె**

బాదం, ఉసిరి రెండూ జుట్టుకు చాలా మంచి పోషకాలు. ఇందుకోసం ఒక చెంచా బాదం నూనె, ఒక చెంచా ఉసిరి నూనె కలిపి తేలికగా వేడి చేయండి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని జుట్టుకు మొత్తానికి అప్లై చేయండి. ముప్పై నుంచి నలభై నిమిషాల పాటు అలాగే ఉంచి.. ఆ తర్వాత తలస్నానం చేయండి. ఈ రెమెడీని వారానికి 2-3 సార్లు వాడండి. దీంతో తెల్ల జుట్టు నల్లగా మారుతుంది.

**బాదం, మెంతులతో కలిపి మాస్క్**

బాదం పప్పు, మెంతుల్ని తీసుకుని వాటిని మెత్తగా రుబ్బుకోవాలి. రుబ్బుకుని మెత్తగా పేస్ట్ చేయండి. తరువాత జుట్టుకు అప్లై చేసి 30 నిమిషాల తర్వాత నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇది జుట్టును మృదువుగా, మెరిసేలా చేస్తుంది. ఇది చుండ్రు, జుట్టు రాలడం వంటి సమస్యలను వదిలించుకోవడానికి కూడా సాయపడుతుంది. తెల్ల జుట్టును నల్లగా మార్చడంలో తోడ్పడుతుంది. ఇది వారానికి రెండు నుంచి మూడు సార్లు అప్లై చేస్తే మంచి ఫలితాలుంటాయి.

# పిల్లలకు ఇవి నేర్పించాలి..



**పిల్లలు బడిలో చదువుతున్నప్పుడే... తల్లిదండ్రులు వాళ్లకి చిన్న చిన్న ఇంటిపనులు చేయడం నేర్పించాలి. దీనివల్ల పిల్లలకు బాధ్యత, సహాయం చేయడం, ఆత్మవిశ్వాసం, విచక్షణా జ్ఞానం, సంఘటిత శక్తి విలువ అవగతమవుతాయి. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు దాన్ని పరిష్కరించుకునే సామర్థ్యం అలవడుతుంది.**

పిల్లలకు చిన్నతనంలోనే నేర్పించాల్సిన పనులు ఇవే...

కూరగాయలు కడగడం-కోయడం, మసాలా దినుసుల వివరాలు- వాటి వినియోగం, వంటగది గట్టు తుడవడం, భోజనం వడ్డించడం, పాత్రలు కడగడం లాంటి పనులను పిల్లలకు చెప్పి చేయించాలి.

నిద్ర లేవగానే దుప్పట్లు మడతపెట్టడం, పరుపు సర్దడం, ఉతికిన బట్టలు ఆరవేయడం-మడతపెట్టడం, బీరువాలో బట్టలు సర్దడం నేర్పించాలి.

లైట్లు, ఫ్యాన్లు, టీవీ, సోఫా, అద్దం, ఇంట్లోని అలంకరణ వస్తువులను దుమ్ము లేకుండా తుడవడం నేర్పించాలి.

ఇల్లు ఊడవడం, వ్యాక్యూమ్ క్లీనర్‌ను ఉపయోగించడం, చెత్తను పారిశుధ్య కార్మికులకు అందివ్వడం లాంటివి నేర్పించాలి.

న్యూస్ పేపర్లు, పుస్తకాలను అరల్లో సర్దడం చూపించాలి.


ఇంటికి కావాల్సిన కిరాణా సరుకుల లిస్ట్ రాయడం, బజారు నుంచి కూరగాయలు తీసుకురావడం లాంటివి నేర్పించాలి. ధరలు-నాణ్యతలపై అవగాహన కల్పించాలి

ఇంటికి వచ్చిన అతిథులను పలుకరించడం, ఆదరించడం, గౌరవించడం నేర్పించాలి.

టూత్‌బ్రష్‌లు, టూత్‌పేస్టు, షాంపూ, సబ్బులు తదితరాలను వినియోగించుకున్న తరవాత వాటిని యథాస్థానంలో ఉంచడం అలవాటు చేయాలి.

ఇంట్లో బూజులు దులపడం, మొక్కలకు నీళ్లు పోయడం, పరిసరాల్లో చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేయడం లాంటి పనులు నేర్పించాలి.

# అల్లంతో కొలెస్ట్రాల్‌కు చెక్



శరీరంలో చెడు కొలెస్ట్రాల్ చేరడం వల్ల పలు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా రక్తప్రసరణ వ్యవస్థ మందగిస్తుంది. దీంతో శరీర భాగాలకు రక్తాన్ని పంపడం కోసం గుండె ఎక్కువగా కష్టపడాల్సి వస్తుంది. క్రమంగా గుండె బలహీనమవుతుంది. ఇలాంటి పరిస్థితులకు కారణమైన చెడు కొలెస్ట్రాల్‌ను నివారించడానికి అల్లం ఉపకరిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అల్లాన్ని ఎలా వాడాలో తెలుసుకుందాం...

అల్లాన్ని శుభ్రంగా కడిగి చిన్న ముక్కలుగా కోసి మెత్తని పేస్టులా చేయాలి. ఒక గిన్నెలో ఒక గ్లాసు నీళ్లు పోసి అందులో ఒక చెంచా అల్లం పేస్టు వేసి రాత్రంతా నానబెట్టాలి. ఉదయాన్నే ఈ నీటిని బాగా మరిగించి గ్లాసులో పోసుకుని మెల్లగా తాగాలి. ఇలా వారానికి రెండుసార్లు తాగుతూ ఉంటే శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది.

స్టవ్ మీద గిన్నె పెట్టి అందులో ఒక గ్లాసు నీళ్లు పోసి అయిదు అల్లం ముక్కలు వేసి బాగా ఉడికించాలి. తరవాత ఈ నీళ్లను గ్లాసులోకి వడబోసి అందులో మూడు చెంచాల నిమ్మరసం కలుపుకొని తాగాలి. వారానికి ఒకసారి ఇలా తాగితే గుండె సిరల్లో పేరుకున్న కొలెస్ట్రాల్ కరిగిపోతుంది.

ఒక అంగుళం పొడవున్న అల్లం ముక్కను సన్నగా తురమాలి. ఈ అల్లం తురుములో ఒక చెంచా బెల్లం పొడి కలపాలి. ఈ మిశ్రమాన్ని ఉదయాన్నే ఖాళీ కడుపుతో తింటే శరీర భాగాల్లో పేరుకున్న చెడు కొలెస్ట్రాల్ తొలగిపోతుంది. బెల్లానికి బదులు తేనె కూడా కలుపుకోవచ్చు.

అల్లాన్ని చిన్న ముక్కలుగా కోసి కొద్దిగా ఆరబెట్టాలి. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో రెండు అల్లం ముక్కలను నోట్లో వేసుకుని నములుతూ రసాన్ని మెల్లగా మింగాలి. తరచూ ఇలా చేస్తూ ఉంటే శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పేరుకోదు. గుండె ఆరోగ్యంగా పనిచేస్తుంది.

ఉదయాన్నే టీ పెట్టుకునేటప్పుడు అందులో చిన్న అల్లం ముక్కను కచ్చాపచ్చాగా దంచి వేయాలి. ఈ అల్లం టీ తాగడం వల్ల కూడా శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ఏర్పడదు. ఒక గ్లాసు మజ్జిగలో కొద్దిగా అల్లం తురుము కలుపుకుని తాగినా మంచి ఫలితం ఉంటుంది.

# చెవిలో పురుగు దూరితే..!



ఒక్కోసారి చెవిలోకి చీమలు, బొద్దింకలు లాంటి చిన్న చిన్న పురుగులు దూరి ఇబ్బంది పెడుతూ ఉంటాయి. లోపలికి వెళ్లినంత సులువుగా అవి బయటికి రావు. వీటిని బయటికి రప్పించడానికి నిపుణులు చెబుతున్న చిట్కాలివి...

చెవిలోకి ఏదైనా పురుగు ప్రవేశిస్తే వెంటనే చీకటి గదిలోకి వెళ్లి టార్చ్ లేదా మొబైల్ లైట్‌ను చెవిలో చూపించాలి. వెలుగును చూసిన వెంటనే కొన్ని రకాల పురుగులు బయటికి వచ్చేస్తాయి.

చెవిలో ఆలివ్ నూనె లేదంటే బేబీ ఆయిల్ చుక్కలు వేస్తే ఆ నూనెతోపాటే పురుగు బయటికి వస్తుంది.


గోరువెచ్చని నీటిలో కొద్దిగా ఉప్పు వేసి బాగా కలపాలి. ఈ నీటిని చుక్కలుగా చెవిలో వేస్తే లోపలికి వెళ్లిన పురుగు బయటికి వచ్చేస్తుంది.

ఆల్కహాల్‌లో చిన్న దూది వుండను ముంచి దాన్ని చెవి రంధ్రం దగ్గర పెడితే ఆ ఘాటుకి పురుగు బయటికి వచ్చేస్తుంది. ఆలా రాని పక్షంలో ఒక చుక్క ఆల్కహాల్‌ని వేలితో తీసుకుని చెవిలోపల రాస్తే ఫలితం కనిపిస్తుంది.

చెవిలోకి పురుగు దూరినప్పుడు బడ్స్, పిన్నీసు, అగ్గిపుల్ల, సూది లాంటి వాటితో దాన్ని బయటికి తీసే ప్రయత్నం చేయకూడదు. ఇలా చేస్తే చెవి నొప్పి పెరుగుతుంది.

ఇన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ పురుగు బయటికి రాకపోతే వెంటనే వైద్యుని సంప్రదించాలి.

## ఎలాంటి బట్టలు వేసుకుంటే
# ఎండ తగలదు





పెరిగిన ఎండల్ని భరించడమంటే కష్టమే. ఇంట్లో ఉక్కపోతతో ఉండలేం. బయటికి వెళ్లి వడగాల్పులతో వర్రీ అవ్వలేమనట్లుగా ఉంది పరిస్థితి. ఏ కాలమైనా బయటికి వెళ్లి పనులు చేయాల్సిందే. దీంతో ఉక్కిరిబిక్కిరి చేసే ఎండల్లోనూ ఉసూరుమంటూ తిరగాలి. అలాంటప్పుడు మనం కాస్త రిలాక్స్‌గా ఉండాలంటే మన కంఫర్ట్ వేర్ వేసుకోవాలి. అవి అటు సౌకర్యంగానూ ఇటు స్టైలిష్‌గాను ఉండాలి. అందుకోసం ఎలాంటి బట్టలు వేసుకోవాలో తెలుసుకోండి.

**కాటన్**

ఎండకాలం వచ్చిందంటే చాలా మంది కాటన్ బట్టలు వేసుకోవడానికి ఇష్టపడతారు. దీనికి కారణం ఆ ఫ్యాబ్రిక్ ఇచ్చే కంఫర్ట్. వీటి వల్ల చెమట ఈజీగా బయటికొస్తుంది. గాలి తగులుతుంది. కాబట్టి, లూజ్‌గా ఉండే కాటన్ బట్టలు వేసుకోండి. ఇవి చెమటని అబ్జార్బ్ చేసుకుంటాయి. చీరలు, బ్లౌజ్‌లు, టాప్స్, షర్ట్స్ ఇలా మీకు కంఫర్ట్‌గా ఉండే బట్టలన్నీ కూడా ఉన్నాయి. కాబట్టి, హ్యాపీగా వేసుకోండి.

**షార్ట్స్, స్లీవ్‌లెస్**

సమ్మర్‌లో ఇంట్లో ఉన్నప్పుడు ఫుల్‌గా కాకుండా మీ కంఫర్ట్ చూసుకోండి. షార్ట్స్, టీ షర్ట్స్, స్లీవ్‌లెస్ వంటివి వేసుకోవచ్చు. అంతేకానీ, మరీ మొత్తం బాడీని కవర్ చేయాల్సిన అవసరం లేదు. వీటి వల్ల మీరు కాస్త ఊపిరి పీల్చుకుంటారు.

**కలర్స్**

మనం వేసుకునే బట్టల రంగు కారణంగా కూడా మనపై పడే టెంపరేచర్‌ని డిసైడ్ చేస్తుందని తెలుసా. ఎండ ప్రభావం కారణంగా మనం వేసుకునే రంగులపై కూడా పడుతుంది. కాబట్టి, ఎండాకాలంలో ముదురు రంగులు కంటే లేత రంగులు వేసుకోవాలి. బ్లాక్, బ్లూ, రెడ్ వంటి కలర్స్ ఎక్కువగా ఎండని గ్రమిస్తాయి. ఇలాంటి కలర్ బట్టలు వేసుకున్నప్పుడు ఎక్కువగా అలసిపోతారు. అలా కాకుండా లైట్ కలర్స్, పీచ్ కలర్స్ వేసుకోండి. కాస్త రిలీఫ్‌గా ఉంటుంది.

**లూజ్‌గా బట్టలు**

ఇక ఎండాకాలంలో హాయిగా ఫీల్ అవ్వాలంటే కాస్త లూజ్‌గా ఉండే బట్టలు వేసుకోండి. మరీ టైట్ బట్టలు వేస్తే వేడి పెరుగుతుంది. వేడి దద్దుర్లు, బొబ్బలు, చెమటలు పెరిగిపోతాయి. కాబట్టి, కాస్త లూజ్‌గా ఉండేవి వేసుకోండి. బ్యాగీ టైప్ బట్టలు ఇప్పుడు ఫ్యాషన్ కూడా.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

ఎండల్లోకి బయటికి వెళ్లేవారు కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి.

కాటన్ గ్లౌజెస్, కాటన్ స్కార్ఫ్లు, గొడుగు, వాటర్ బాటిల్స్, సాక్స్ వంటివి వేసుకోండి.

అదే విధంగా టాన్ అవ్వకుండా బయటికి వెళ్లడానికి ముందే సన్‌స్క్రీన్ రాయండి.

కళ్లని కాపాడుకోవడానికి కూలింగ్ గ్లాసెస్ వాడండి.

**ఎక్కువగా నీరు తాగండి.**

నీటిశాతం ఎక్కువగా ఉండే పండ్లు తీసుకోండి.

అవసరం ఉంటేనే బయటికి వెళ్లండి. లేదంటే ఉదయం 11 నుంచి 3 గంటల వరకూ ఇంట్లోనే ఉండేలా చూసుకోండి.

## వాహనాలకు హారన్లుగా భారతీయ సంగీత పరికరాల శబ్దాలు : కేంద్ర మంత్రి గడ్కరీ



కేంద్ర రోడ్డు, రవాణా శాఖల మంత్రి నితిన్ గడ్కరీ ఓ సరికొత్త ప్రతిపాదనతో దేశ ప్రజల ముందుకొచ్చారు. వాహనాలకు హారన్లు )గా భారతీయ సంగీత పరికరాల శబ్దాలు మాత్రమే వచ్చేలా త్వరలో చట్టం తేవాలని యోచిస్తున్నట్లు చెప్పారు. నవభారత్ టైమ్స్ 78వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గడ్కరీ ప్రసంగించారు. అన్ని వాహనాలకు హారన్లుగా భారతీయ సంగీత పరికరాలు ఉత్పత్తి చేసే శబ్దాలనే వినియోగించేలా చట్టం తీసుకొచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ఫ్లూట్, తబలా, వయెలిన్, హార్మోనియం వంటి వాయిద్య పరికరాల ద్వారా వచ్చే శబ్దాలు ఇందులో ఉంటాయని చెప్పారు. ఆయా ధ్వనులు వినడానికి ఎంతో హాయిగా ఉంటుందని తెలిపారు. ఇదే కార్యక్రమంలో వాయుకాలుష్యంపైకూడా నితిన్ గడ్కరీ మాట్లాడారు. దేశంలో మొత్తం వాయు కాలుష్యం రవాణా రంగం వాటా 40 శాతం వరకు ఉంటుందని చెప్పారు. దీన్ని ఎదుర్కొనేందుకు మోదీ ప్రభుత్వం మిథనాల్, ఇథనాల్‌తో నడిచే వాహనాలను ప్రోత్సహిస్తోందని తెలిపారు. ఇక భారత్‌లో ఆటోమొబైల్ పరిశ్రమ బలాన్ని కూడా గడ్కరీ హైలెట్ చేశారు. కార్లు, ద్విచక్ర వాహనాల ఎగుమతి ద్వారా దేశం గణనీయమైన ఆదాయాన్ని అర్జిస్తున్నట్లు చెప్పారు. 2014లో భారత ఆటోమొబైల్ రంగం విలువ రూ.14 లక్షల కోట్లు కాగా, ఇప్పుడు అది రూ.22 లక్షల కోట్లకు పెరిగినట్లు చెప్పారు. మన ఆటోమొబైల్ మార్కెట్ జపాన్‌ను అధిగమించి అమెరికా, చైనా తర్వాత మూడో స్థానంలో నిలిచిందన్నారు.




## ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ చీఫ్‌పై ట్రంప్ విమర్శలు.. అమెరికా స్టాక్స్, డాలర్ పతనం



**న్యూఢిల్లీ-నవభూమి:** అమెరికా స్టాక్ మార్కెట్లు మళ్లీ పడిపోయాయి. ఆ దేశ కరెన్సీ డాలర్ విలువ కూడా తగ్గిపోయింది. దేశాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్(%ఙశీఅaశ్రీ‌స ‌ఎతీబఎజూ%) వ్యవహరిస్తున్న తీరు అమెరికాను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. ఫెడరల్ రిజర్వ్ బ్యాంకు చీఫ్ జెరోమీ పావెల్ గురించి ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఆ దేశ స్టాక్ మార్కెట్లపై ప్రభావం చూపాయి. జెరోమీ పెద్ద లూజర్ అని, వడ్డీ రేట్లను తగ్గించడం లేదని ట్రంప్ విమర్శించారు. తన సోషల్ మీడియా అకౌంట్ ద్వారా ట్రంప్ ఆ వ్యాఖ్యలు చేశారు. ఆర్థిక అభివృద్ధి అంశాల్లో పావెల్ చాలా నమ్మెదిగా స్పందిస్తున్నారని ఆరోపించారు.

అమెరికా ఆర్థిక వ్యవస్థను పావెల్ సరైన రీతిలో హ్యాండిల్ చేయడం లేదని ట్రంప్ పేర్కొన్నారు. సుంకాలను పెంచుతూ ట్రంప్ తీసుకున్న నిర్ణయం .. స్టాక్ మార్కెట్లను కుప్పకూల్చాయి. ఆర్థిక సంక్షోభం వస్తుందేమో అన్న భయంలో అమెరికన్లు ఉన్నారు. అయితే ట్రంప్ చేసిన తాజా వ్యాఖ్యలతో సోమవారం ఎస్ అండ్ పీ 500 కంపెనీల్లో స్టాక్స్ పడిపోయాయి. సుమారు 2. 4 శాతం మేర స్టాక్స్ పతనం అయినట్లు మార్కెట్ వర్గాలు వెల్లడించాయి. దీంతో పుత్తడిపై ఎఫెక్ట్ పడింది. బంగారం ధర విపరీతంగా పెరిగిపోయింది.

## మార్కెట్లోకి రూ.2 లక్షల కోట్ల విలువైన షేర్లు!



**న్యూఢిల్లీ-నవభూమి:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలతో దేశీయ స్టాక్ మార్కెట్ ఇప్పటికే తీవ్ర ఆటుపోట్లకు లోనవుతోంది. ఇది చాలదన్నట్టు వచ్చే నెల రోజుల్లో దేశీయ మార్కెట్‌కు మరో ప్రమాదం కనిపిస్తోంది. ఇటీవల పబ్లిక్ ఇష్యూకి వచ్చిన 22 కంపెనీల ఐపీఓల్లో ఫర్మ్ అలాట్‌మెంట్లు పొందిన యాంకర్ ఇన్వెస్టర్లు వచ్చే నెల రోజుల్లో తమ వద్ద ఉన్న దాదాపు రూ.2.36 లక్షల కోట్ల విలువైన షేర్లను మార్కెట్లో కుమ్మరించే ప్రమాదం కనిపిస్తోంది.


**లాకిన్ పీరియడ్ కారణంగానే**

సెబీ నిబంధనల ప్రకారం ఐపీఓల్లో ఫర్మ్ అలాట్‌మెంట్ పద్దతిలో షేర్లు పొందిన యాంకర్ ఇన్వెస్టర్లు కనీసం మూడు నెలల వరకు ఆయా కంపెనీల షేర్లను అమ్మకూడదు. ఆ తర్వాత ఇష్టమైతే అమ్మి సొమ్ము చేసుకోవచ్చు. అయితే మంచి కంపెనీల ఐపీఓల్లో కొంతమంది యాంకర్ ఇన్వెస్టర్లు తమ వద్ద ఉన్న షేర్లలో కొద్ది మొత్తా న్ని అయినా అమ్మి సొమ్ము చేసుకోవాలనుకుంటారు. ఈ కారణంగానే వచ్చే నెల రోజుల్లో అనేక మంది యాంకర్ ఇన్వెస్టర్లు తమ వద్ద ఉన్న ఐపీఓ షేర్లలో పెద్ద మొత్తాన్ని సెకండరీ మార్కెట్లో కుమ్మరించే అవకాశం ఉందని భావిస్తున్నారు.

యాంకర్ ఇన్వెస్టర్ల లాక్ పీరియడ్ ముగిసే షేర్లలో హ్యుందయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ (హెచ్‌ఎం ఐఎల్) కూడా ఉంది. ఈ కంపెనీ గత ఏడాది అక్టోబరులో రూ.27,870 కోట్ల అతిపెద్ద భారీ ఐపీఓ జారీ చేసి రికార్డు సృష్టించింది. ఈ కంపెనీ యాంకర్ ఇన్వెస్టర్లకు జారీ చేసిన షేర్లలో 50.78 కోట్ల షేర్లకు వచ్చే నెల లాకిన్ పీరియడ్ ముగియబోతోంది. ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం వీటి విలువ ఎంత లేదన్నా రూ.81,821.65 కోట్ల వరకు ఉంటుంది.

హ్యుందయ్ మోటార్‌తో పాటు డాక్టర్ అగర్వాల్ హెల్త్‌కేర్, స్విగ్గీ, వారీ ఇంజినీర్స్, డెంటా వాటర్ అండ్ ఇన్‌ఫ్రా, అజాక్స్ ఇంజనీరింగ్, డిఫ్యూజన్ ఇంజనీర్స్, నివా బూపా హెల్త్ ఇన్సూరెన్స్, గోదావరి బయోరిఫైనరీస్ వంటి కంపెనీల షేర్లు కూడా ఉన్నాయి. దీంతో ఈ కంపెనీల షేర్లు సెకండరీ మార్కెట్లో తీవ్ర ఆటుపోట్లకు లోనయ్యే ప్రమాదం కనిపిస్తోంది.

## చమురు దిగుమతులు జూమ్..




**న్యూఢిల్లీ-నవభూమి:** మన దేశ చమురు దిగుమతులు ఏటికేటికి పెరిగి పోతున్నాయి. గత ఆర్థిక సంవత్సరం (2024-25) భారత్.. విదేశాల నుంచి 24.24 కోట్ల టన్నుల ముడి చమురు దిగుమతి చేసుకుంది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరం (2023-24)తో పోలిస్తే ఇది 4.2 శాతం ఎక్కువ. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మన మొత్తం చమురు అవసరాల్లో 89.1 శాతం దిగుమతుల ద్వారానే భర్తీ అయింది. అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే ఇది అర శాతం ఎక్కువ. ఇదే సమయంలో దేశీయ చమురు ఉత్పతి మాత్రం 2.94 కోట్ల టన్నుల నుంచి 2.87 కోట్ల టన్నులకు పడిపోయింది.

పెరిగిన భారం: 2024-25 ఆర్థిక సంవత్సరంలో చమురు, పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతి బిల్లు 15,630 కోట్ల డాలర్ల నుంచి 16,100 కోట్ల డాలర్లకు (సుమారు రూ.13.76 లక్షల కోట్లు) చేరింది. ఇదే సమయంలో గ్యాస్ దిగుమతులూ 15.4 శాతం పెరిగి 3,669.9 కోట్ల ప్రామాణిక ఘనపు మీటర్ల (ఎంఎంఎసీఎం)కు చేరాయి. కాగా దేశీయ గ్యాస్ ఉత్పత్తి 3,611.3 ఎంఎంఎసీఎంకు పడిపోయింది. అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే ఇది 0.9 శాతం తక్కువ.

ఇంధన స్టోరేజీలోకి రూ.4.79 లక్షల కోట్ల పెట్టుబడులు: మన దేశ ఇంధన స్టోరేజీ రంగం 2032 నాటికి భారీగా పెట్టుబడులను ఆకర్షించనుంది. ఇది ఎంత లేదన్నా రూ.4.79 లక్షల కోట్ల వరకు ఉంటుందని ఇండియా ఎనర్జీ స్టోరేజీ అలయెన్స్ (ఐఈఎసఏ) అంచనా. 2026-32 మధ్య కాలంలో ఈ రంగం ఐదింతలు పెరగనుంది. టెక్నాలజీ నవకల్పనలతో గత రెండున్నర సంవత్సరాల్లో నెలకు ఒక మెగావాట్ ఇంధన స్టోరేజీ ఖర్చులు రూ.10 లక్షల నుంచి రూ.2.5 లక్షలకు తగ్గినట్టు ఐఈఎసఏ తెలిపింది.

## 17,999 ధర నుంచి ప్రారంభమయ్యే ఓవర్ పవర్డ్ పెర్ఫార్మెన్స్ ఒప్పో స్మార్ట్‌ఫోన్

**న్యూఢిల్లీ-నవభూమి:** OPPO K13 5G స్నాప్‌డ్రాగన్ 6 Gen 4తో ఫ్లాగ్‌షిప్-గ్రేడ్ పనితీరును, 80% W SuperVooC ఛార్జర్‌తో 7000mAh గ్రాఫైట్ బ్యాటరీ, 120%Hz FHD+ AMOLED% డిస్‌ప్లే తదితరాలను అందిస్తుంది- 20K కన్నా తక్కువ ధర విభాగంలో కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేస్తోంది. ఏప్రిల్ 25, మధ్యాహ్నం 12 గంటల నుంచి ఫ్లిప్‌కార్ట్‌లో 1000 వరకు లాంచ్ డే ఇన్‌స్టంట్ డిస్కౌంట్ మరియు 6 నెలల వరకు నో-కాస్ట్ EMIతో లభిస్తుంది.

నేషనల్, ఏప్రిల్, 2025: OPPO K13 5G" OPPO India విడుదల చేసింది. ఇది విద్యుత్ సామర్థ్యం, ప్రీమియం వినియోగదారు అనుభవంతో "ఓవర్ పవర్డ్" పనితీరు అనుభవాన్ని అందించేలా తయారు చేశారు. స్నాప్‌డ్రాగన్ 6 జెన్ 4 మొబైల్ ప్లాట్‌ఫామ్‌తో నడిచే ఈ పరికరం 80%W SuperVooC ఫాస్ట్ ఛార్జర్‌తో కూడిన 7000mAh గ్రాఫైట్ బ్యాటరీ, సెగ్మెంట్-లీడింగ్ VC కూలింగ్, 120%Hz FHD+ AMOLED డిస్‌ప్లే ఇంటెలిజెంట్ నెట్‌వర్క్ ఆప్టిమైజేషన్‌ను కలిగి ఉంది - ఇది మృదువైన మల్టీ టాస్కింగ్, ఇమ్మర్సివ్ గేమింగ్, దీర్ఘకాలిక బ్యాటరీ లైఫ్‌తో పాటు నమ్మకమైన కనెక్టివిటీని అందిస్తుంది. OPPO K13 5G తన విభాగంలో పనితీరును పునర్నిర్వచించేందుకు అధునాతన ఇంజనీరింగ్, శుద్ధి చేసిన డిజైన్‌తో కలిపి అర్థవంతమైన ఆవిష్కరణకు OPPO నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

8GB+128GB వేరియంట్ ధర INR%17,999 మరియు 8GB+256GB వేరియంట్ ధర INR%19,999 కాగా, OPPO K13 5G% మరియు 25, 2025 మధ్యాహ్నం 12 గంటల నుంచి OPPO e-store మరియు Flipkartలో రెండు రంగుల ఎంపిక- ఐసీ పర్పుల్ మరియు ప్రిజం బ్లాక్‌లలో కొనుగోలుకు అందుబాటులో ఉంటుంది. ఈ స్మార్ట్‌ఫోన్‌ను కొనుగోలు చేసే వినియోగదారులు ఎంపిక చేసిన బ్యాంక్ ఆఫర్‌లతో లేదా INR1000 ఎక్ఛేంజ్ బోనస్‌తో సేల్ రోజున మాత్రమే INR 1000 తక్షణ తగ్గింపును పొందవచ్చు, దీని ప్రభావవంతమైన ధర వరుసగా %INR% 16,999 మరియు INR 18,999. అదనపు లాంచ్ ఆఫర్‌లలో ఆరు నెలల వరకు నో కాస్ట్ EMI ఉంటుంది. ఇది OPPO K13 5G మొత్తం విలువ ప్రతిపాదనను మరింత మెరుగుపరుస్తుంది.

Savio DμSouza, Head of Product Communications at OPPO India eÖ {²¢&ƒTÔáÖ, OPPO K%13ÔÃ, yûTeTT ?20,000 కన్నా తక్కువ ధర ఉన్న విభాగానికి రాజీ లేకుండా OP అనుభవాన్ని తీసుకువస్తున్నాము. ఇది ఆయా విభాగాలలో అత్యుత్తమ VC కూలింగ్‌లో ఒకటైన స్నాప్‌డ్రాగన్ 6 Gen 4 చిప్‌సెట్ అయినా లేదా మా తెలివైన గ్రాఫైట్ బ్యాటరీ టెక్నాలజీ అయినా, K13 ప్రతి అంశం దాని బరువు కన్నా ఎక్కువ పనితీరును అందించడానికి రూపొందించబడింది. శక్తివంతమైన, నమ్మదగిన సాంకేతికతను ప్రజాస్వామ్యీకరించడం మరియు ఫ్లాగ్‌షిప్-స్థాయి లక్షణాలను గతంలో కన్నా ఎక్కువ మంది వినియోగదారులకు అందుబాటులో ఉంచడం అనే OPPO దృష్టిని ఈ పరికరం ప్రతిబింబిస్తుంది" అని వివరించారు.

Saurabh Arora, Head of Mobile, Compute, and XR Business at Qualcomm India, మాట్లాడుతూ, Qualcommలో వినియోగదారు అనుభవాలను మెరుగుపరిచే ఆవిష్కరణలను అందించేందుకు మేము కట్టుబడి ఉన్నాము. స్నాప్‌డ్రాగన్ 6 జెన్ 4 ద్వారా ఆధారితమైన OPPO K13 OPPOతో భాగస్వామ్యం చేసుకోవడం ద్వారా, మొబైల్ వినియోగదారులు మరియు గేమర్‌లకు సాటిలేని పనితీరును, ప్రతిస్పందనను అందించడానికి మాకు వీలు కలుగుతుంది" అని వివరించారు. Smrithi Ravichandran, Vice President Mobiles, Flipkart మాట్లాడుతూ, "ఫ్లిప్‌కార్ట్‌లో, విలువపై రాజీ పడకుండా పనితీరు, బ్యాటరీ లైఫ్ మరియు డిజైన్‌ను మిళితం చేసే స్మార్ట్‌ఫోన్‌ల కోసం వినియోగదారుల నుంచి పెరుగుతున్న డిమాండ్‌ను మేము చూస్తూనే ఉన్నాము. OPPO K13 5G విడుదల ఈ పోకడకు అనుగుణంగా ఉంది. ఈ పరికరాన్ని భారతదేశం వ్యాప్తంగా మా వినియోగదారులకు అందించడం మాకు గర్వంగా ఉంది. OPPO విశ్వసనీయ ఆవిష్కరణతో మద్దతు అందిస్తూ, దానికి కావలసిన లక్షణాలతో, K13 వారి పరికరాల నుంచి ఎక్కువ ఆశించే వారితో- గేమింగ్, కంటెంట్ సృష్టి లేదా రోజువారీ ఉత్పాదకత కోసం అయినా బలంగా ప్రతిధ్వనిస్తుందని మేము విశ్వసిస్తున్నాము" అని తెలిపారు.

## భారతదేశపు స్ట్రీట్-స్మార్ట్ కారు

### హైదరాబాద్‌లో ప్రారంభించబడిన ఎంజీ కామెట్




**న్యూఢిల్లీ-నవభూమి:** JSW MG మోటార్ ఇండియా భారతదేశపు స్ట్రీట్-స్మార్ట్ కార్ BLACKSTORM% ఎడిషన్ MG Comet%ని విడుదల చేసింది. మెరుగుపరచబడిన స్టైల్ మరియు ఆకర్షణతో, Comet BLACKSTORMప్రధానమైన వేరియెంట్. ఇది బ్యాటరీ-ఏజ్-ఏ సర్వీస్ ప్రైస్ రూ. 7.80 లక్షలు ం2.5/కిమీతో లభిస్తోంది. స్టైలిష్ మరియు టెక్నాలజీ ఉన్న సిటీ డ్రైవింగ్ ను కోరుకునే కస్టమర్లు ఇప్పుడు హైదరాబాద్ లోని M G డీలర్ షిప్ ను సందర్శించవచ్చు మరియు రూ. 11,000/- చెల్లించి కొత్త MG Comet BLACKSTORMని బుక్ చేయవచ్చు. తమ 'స్టారీ బ్లాక్' ఎక్స్ టీరియర్స్ ద్వారా The MG Comet BLACKSTORM ఆధునికత మరియు స్టైల్ ను ప్రదర్శిస్తుంది. ఇది కారు మొత్తం ఆకర్షణను మెరుగుపరుస్తుంది. The Comet EV నేమ్ ప్లేట్ డార్క్ క్రోమ్ లో చెక్కబడింది మరియు 'ఇంటర్నెట్ ఇన్ సైడ్' చిహ్నం నలుపు రంగులో పూర్తి చేయబడి చూసే వారిని ఆకర్షిస్తోంది. నలుపు రంగు ఇతివృత్తం ఇంటీరియర్లలో BLACKSTORM పదంతో లెదర్ సీట్లపై ఎరుపు రంగు ఎంబ్రాయిడరీ చేయబడి గొప్ప ప్రీమియం అనుభవాన్ని అందిస్తోంది. సంగీతాన్ని ఇష్టపడే వారి కోసం, కంపెనీ ఇప్పుడు ట్రాఫిక్ రద్దీని ప్రశాంతం చేయడానికి Comet BLACKSTORMలో 4 స్పీకర్లు అమర్చింది. హుడ్ కింద, ఈ కొత్త ఎడిషన్ 17.4 kWh బ్యాటరీతో ఫాస్ట్-ఛార్జింగ్ కు మద్దతునిస్తోంది మరియు ధృవీకరించబడిన రేంజ్ 230 కిమీ అందిస్తోంది. కస్టమర్లు తమ Comet BLACKSTORMను విలక్షణమైన బ్యాడ్జీ, వీల్ కవర్, మరియు ఐచ్ఛికమైన స్టైలింగ్ అంశాలైన హుడ్ బ్రాండింగ్ మరియు స్కిడ్ ప్లేట్స్ తో సహా ప్రత్యేకమైన యాక్సెసరీ ప్యాక్ తో మరింత వ్యక్తిగతం చేయవచ్చు. ఈ ప్రారంభోత్సవం పై వ్యాఖ్యానిస్తూ, అభయ్ దుబే, డీలర్ ప్రిన్సిపల్, MG హైదరాబాద్ ఇలా అన్నారు, The MG Comet అనేది హైదరాబాద్ వంటి పారిశ్రామిక నగరానికి విజయవంతమైన ఉత్పత్తి. ఆధునిక భారతదేశపు బయ్యర్లు యొక్క అభివృద్ధి చెందుతున్న ప్రాధాన్యాతలలో తమ స్టైలిష్ వ్యక్తిత్వాన్ని సూచించే వాహనం కలిగి ఉంటారు మరియు MG Comet BLACKSTORM వారిని అందరిలో ప్రత్యేకంగా నిలబెడుతుంది. Comet యొక్క కొత్త ఎడిషన్ తమ స్టైలిష్ బ్లాక్ ఎక్స్ టీరియర్, ఆధునిక డిజైన్ తో రోజూవారీ ప్రయాణాలను మెరుగుపరుస్తూనే ఆధునిక టెక్నాలజీ మరియు గొప్ప యాజమాన్యపు అనుభవానికి MG నిబద్ధతను నిర్వహిస్తుంది. μμMG Comet EV పట్టణ ప్రయాణికుడు కోరుకునే స్టైల్ తో కావలసిన అవసరాలకు సురక్షితమైన మరియు స్మార్ట్ ప్యాకేజీని కలిపింది. The Comet EV అమ్మకాలు '23 కంటే CYμ 24ýË 29 వృద్ధి చెందాయి, ఇది కారు బయ్యర్లు ఎంతగానో దీనిని స్వీకరించారని సూచిస్తోంది. దీని విలక్షణమైన డిజైన్ మరియు ఆచరణీయతలు దేశవ్యాప్తంగా ఉన్న వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా నిలిచి స్టైలిష్, పర్యావరణాను కూలమైన ప్రయాణ పరిష్కారాన్ని కోరుకునే పట్టణ ప్రజలకు ప్రాధాన్యతనిచ్చే ఎంపికగా చేసింది.

## కార్పొరేట్ రంగంలో పర్యావరణహిత రవాణాకు శ్రీకారం.. సూర్య ట్రావెల్స్‌కు 35 సీఎన్‌జీ వాహనాలను అందజేసిన జేఎస్‌పీ హ్యూండాయ్




**హైదరాబాద్-నవభూమి:** పర్యావరణ పరిరక్షణలో హ్యూండాయ్ కీలక అడుగు వేసింది. కార్పొరేట్ రంగాన్ని సీఎన్‌జీ వాహనాల వైపు మళ్లించేందుకు సూర్య ట్రావెల్స్ అండ్ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో చేతులు కలిపింది. కర్బన ఉద్గారాలను తగ్గించడంతో పాటు స్థిరమైన వాహనాలను కార్పొరేట్ రంగం ఎంచుకోవడమే లక్ష్యంగా ఈ రెండు సంస్థలు భాగస్వామయ్యాయి. ఈ క్రమంలోనే కార్పొరేట్, లాజిస్టిక్స్ కంపెనీలకు సీఎన్‌జీ వాహనాలను డెలివరీ చేసిన మొదటిసారే రికార్డు సృష్టించింది. మంగళవారం ఒక్కరోజే హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని జేఎస్‌పీ హ్యూండాయ్ షోరూంలో మొత్తం 35 ఆరా సీఎన్‌జీ వాహనాలను డెలివరీ చేసింది.

ఈ కార్యక్రమంలో హ్యూండాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ తరఫున సౌత్ జోనల్ బిజినెస్ హెడ్ క్రిపా శంకర్ మిశ్రా, సౌత్ జోనల్ కో-ఆర్డినేటర్ యంగ్‌హూన్ యూన్, రీజినల్ సేల్స్ హెడ్ జి. రామ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూర్య ట్రావెల్స్ ఎండీ శ్రీనివాస్ మూర్తికి %జీస్రా% హ్యూండాయ్ ఎండీ పృథ్వీ రెడ్డి వాహనాలకు సంబంధించిన 'కీ'లను అందజేశారు.

ఈ సందర్భంగా హ్యూండాయ్ రీజినల్ మేనేజర్ శ్రీ రామ్ మాట్లాడుతూ.. స్థిరమైన రవాణా(సస్టైనబుల్ మొబిలిటీ) ప్రాముఖ్యత రోజురోజుకీ పెరుగుతుందని తెలిపారు. సీఎన్‌జీ వాహనాల ఇంధన సామర్థ్యంతో పాటు ఉద్గారాలను తగ్గించడం, ఖర్చు పొదుపులోనూ పెద్ద ప్రయోజనాలు అందిస్తాయని పేర్కొన్నారు. ఇది భవిష్యత్తు తరాల కోసం పరిశుభ్రమైన, సుస్థిరమైన వాతావరణాన్ని నిర్మించడమే తమ లక్ష్యమని చెప్పారు. స్థిరమైన రవాణా దిశగా తాము ముందుకు సాగుతున్నామని %జీస్రా% హ్యూండాయ్ మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీ రెడ్డి తెలిపారు. కార్పొరేట్ రంగానికి సీఎన్‌జీ ఆధారిత వాహనాలను అందించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తక్కువ ఖర్చుతోనే మరింత సమర్థవంతమైన పరిష్కారం చూపిస్తామని పేర్కొన్నారు. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని.. త్వరలోనే దక్షిణ భారతదేశంలోని మరిన్ని ట్రావెల్, లాజిస్టిక్స్ కంపెనీలతో భాగస్వామ్యమవుతామని చెప్పారు. భవిష్యత్తులో సుమారు 200 హ్యూండాయ్ ఆరా సీఎన్‌జీ వాహనాలను డెలివరీ చేయడమే తమ లక్ష్యమని అన్నారు. కార్పొరేట్ రంగంలో సుస్థిర రవాణా పట్ల పెరుగుతున్న ఆసక్తిని చూస్తుంటే ఎంతో ఉత్సాహంగా ఉందని సూర్య ట్రావెల్స్ ఎండీ శ్రీనివాస్ మూర్తి అన్నారు. హ్యూండాయ్ ఆరా వంటి సీఎన్‌జీ వాహనాల వాడడటం వల్ల కర్బన ఉద్గారాలను తగ్గించగలుగుతామని తెలిపారు. సంప్రదాయ ఇంధనాలకు సీఎన్‌జీ చక్కటి ప్రత్యామ్నాయమని పేర్కొన్నారు. ఇది తక్కువ ఖర్చుతో హానికరమైన ఉద్గారాలను తగ్గించడంలో దోహదపడుతుందని చెప్పారు.

## పేదింటి పెళ్లిళ్లకు పెనుభారమైన పసిడి.. తప్పని పరిస్థితుల్లో తక్కువ క్యారెట్లవైపే మొగ్గు..



**న్యూఢిల్లీ-నవభూమి:** బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. పెళ్లి కూతురి మెడలో మెరిసే పసిడి, పేదింటి తల్లిదండ్రులకు కన్నీటి చుక్కలా మారుతోంది. తులం బంగారం లక్ష రూపాయలు పలుకుతుండటంతో, సామాన్యుడికి అది అందని ద్రాక్షలా తయారైంది. ఒకప్పుడు తమ స్థాయికి తగ్గట్టుగా బంగారు ఆభరణాలు కొని కూతుళ్లకు కానుకగా ఇచ్చేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. దీంతో చాలామంది పాత బంగారం అమ్మి, తక్కువ మొత్తంలో కొత్త ఆభరణాలు కొనుగోలు చేస్తున్నారు. ఈ ట్రెండ్ పెరిగిపోవడమే కాకుండా, తక్కువ క్యారెట్ల బంగారం వైపు మొగ్గు చూపుతున్నారు. పల్లెటూర్లలో బంగారానికి ఉన్న ప్రాధాన్యత ప్రత్యేకమైనది. అది కేవలం అలంకరణ వస్తువు మాత్రమే కాదు, గౌరవానికి, సంపదకు చిహ్నం. పెళ్లిళ్లలో బంగారు ఆభరణాలు ఒక ముఖ్యమైన ఆచారం. ఒకప్పుడు పెళ్లి అంటే ఇరు కుటుంబాల వారు తమ ఆర్థిక స్థోమతను చాటుకునేందుకు పోటీపడి బంగారం కొనేవారు. కనీసం 30-40 గ్రాముల నుంచి సంపన్నులైతే కిలోల కొద్దీ బంగారం ఇచ్చేవారు. కానీ ఇప్పుడున్న ధరలతో గ్రాము బంగారం కొనాలన్నా ఆలోచించాల్సిన పరిస్థితి.


**పాత బంగారం అమ్మితే పన్నుల భారం!**

బంగారం ధరలు ఆకాశాన్నంటుతుంటే, పాత బంగారం అమ్మేవారికి మరో చిక్కు వచ్చి పడింది. పాత బంగారం అమ్మితే వచ్చే లాభంపై పన్నులు చెల్లించాల్సి ఉంటుంది. కొనుగోలు చేసిన తేదీ నుంచి మూడేళ్లలోపు విక్రయిస్తే షార్ట్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్ వర్తిస్తుంది. ఇది మీ ఆదాయపు పన్ను శ్లాబ్ ప్రకారం ఉంటుంది. ఒకవేళ మూడేళ్ల తర్వాత విక్రయిస్తే లాంగ్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్ 20 శాతం వరకు ఉండవచ్చు. అంటే, పాత బంగారం అమ్మినా కొన్నా సామాన్యుడికి కష్టాలు తప్పేలా లేవు. ఒక తులం పాత బంగారం అమ్మితే తిరిగి ఎంత వస్తుందనేది దాని స్వచ్ఛత, అప్పటి మార్కెట్ ధరపై ఆధారపడి ఉంటుంది. అయితే, పన్నుల భారం కొంత మేర రాబడిని తగ్గిస్తుంది. బంగారం ధరలు మండిపోతుండటంతో, కొనుగోలుదారులు ఇప్పుడు 22 లేదా 24 క్యారెట్ల బంగారానికి బదులుగా 14 లేదా 18 క్యారెట్ల బంగారు ఆభరణాల వైపు చూస్తున్నారు. ఇవి స్వచ్ఛత తక్కువగా కలిగి ఉండటం వల్ల ధర కూడా తక్కువగా ఉంటుంది. తక్కువ బడ్జెట్‌లో పెళ్లిళ్లు లేదా ఇతర శుభకార్యాల కోసం బంగారం కొనాలనుకునే వారికి ఇవి ఒక ప్రత్యామ్నాయంగా మారుతున్నాయి. ఒకప్పుడు స్వచ్ఛమైన బంగారానికి మాత్రమే ప్రాధాన్యత ఉండేది. కానీ ఇప్పుడు ధరల పెరుగుదల కారణంగా ట్రెండ్ మారుతోంది. చాలామంది తక్కువ క్యారెట్ల బంగారంతో చేసిన ఆకర్షణీయమైన డిజైన్ల వైపు మొగ్గు చూపుతున్నారు. ఇది బంగారం వ్యాపారులకు కూడా ఒక కొత్త మార్కెట్‌ను తెరిచింది. మొత్తానికి బంగారం ధరలు సామాన్యుడికి పెనుభారంగా మారాయి. పెళ్లిళ్లలో మెరిసే బంగారం ఇప్పుడు పేదింట కన్నీళ్లు తెప్పిస్తోంది. పాత బంగారం అమ్మితే పన్నుల భయం, కొనాలంటే ధరలు ఆకాశంలో ఉన్నాయి. దీంతో చాలామంది తక్కువ క్యారెట్ల బంగారం వైపు చూస్తున్నారు. రానున్న రోజుల్లో ఈ ట్రెండ్ ఇంకెలా మారుతుందో చూడాలి.

## చిన్నారులకు ఆర్థిక భరోసా..

**న్యూఢిల్లీ-నవభూమి:** 10 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లలకు గుడ్ న్యూస్ వచ్చింది. ఈ క్రమంలో తమ సొంత పొదుపు లేదా స్థిర డిపాజిట్ ఖాతాలను తెరవడానికి, నిర్వహించడానికి బ్యాంకులకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ క్రమంలో పిల్లలు డబ్బు ఆదా చేసుకోవడం, నిర్వహించడం వంటివి అలవర్చుకోవడానికి సహాయపడుతుందని సెంట్రల్ బ్యాంక్ విశ్వసిస్తుంది. ఏ వయసు పిల్లలైనా వారి తల్లిదండ్రులు లేదా సంరక్షకుల సహాయంతో పొదుపు లేదా స్థిర డిపాజిట్ ఖాతాను తెరవచ్చని బ్యాంకులకు పంపిన సర్క్యూలర్‌లో ఆర్‌బీఐ తెలిపింది.

## ఐటీకి గుడ్‌న్యూస్.. అదరగొట్టిన దిగ్గజ కంపెనీ..



**న్యూఢిల్లీ-నవభూమి:** భారతీయ ఐటీ రంగానికి ఇది నిజంగా శుభపరిణామం. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. దిగుమతి సుంకాలను భారీగా పెంచి, వాణిజ్య యుద్ధ భయాలను రేకెత్తించినా, ఆర్థిక మాంద్యం ముప్పు పొంచి ఉన్నప్పటికీ, భారతీయ ఐటీ కంపెనీలు అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నాయి. ముఖ్యంగా అమెరికాలోనే ఎక్కువ మార్కెట్ కలిగిన ఈ కంపెనీలు రాణించడం, ఐటీ ఉద్యోగులకు, ఫ్రెషర్స్‌కు సానుకూల సంకేతాలను ఇస్తోంది. ఇప్పటికే భారత అతిపెద్ద ఐటీ కంపెనీ టీసీఎస్ సహా ఇన్ఫోసిస్, విప్రో గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికం ఫలితాల్ని ప్రకటించగా ఇప్పుడు హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ కూడా జనవరి-మార్చి త్రైమాసిక ఫలితాల్ని ప్రకటించింది. మార్చి 31తో ముగిసిన ఈ త్రైమాసికంలో కంపెనీ ఏకంగా 8 శాతం వృద్ధితో రూ. 4,307 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో నమోదైన రూ. 3,986 కోట్లతో పోలిస్తే ఇది గణనీయమైన పెరుగుదల. ఉత్పత్తి వ్యాపారంలో బలహీనత, మార్జిన్ ఒత్తిళ్లు ఉన్నప్పటికీ, హెచ్‌సీఎల్ టెక్ ఈ స్థాయిలో లాభాలు సాధించడం విశేషం.

ఇదే సమయంలో, హెచ్‌సీఎల్ టెక్ తన వాటాదారులకు ఒక్కో షేరుకు రూ. 18 డివిడెండ్‌ను ప్రకటించింది. ఈ డివిడెండ్ చెల్లింపునకు రికార్డు తేదీ ఏప్రిల్ 28, 2025 కాగా, చెల్లింపు తేదీ మే 6, 2025గా నిర్ణయించారు.

**టీసీఎస్, ఇన్ఫోసిస్‌ను మించి పనితీరు!**

దేశంలోని ఇతర ఐటీ దిగ్గజాలైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), ఇన్ఫోసిస్ ఇటీవల ప్రకటించిన క్యూ4 ఫలితాలతో పోలిస్తే హెచ్‌సీఎల్ టెక్ మెరుగైన లాభాలను నమోదు చేసింది. ఇది హెచ్‌సీఎల్ టెక్ బలమైన పనితీరును, సమర్థవంతమైన నిర్వహణను తెలియజేస్తోంది.

**ఉద్యోగుల నియామకంలోనూ హెచ్‌సీఎల్ ముందంజ..**

క్యూ4లో హెచ్‌సీఎల్ టెక్ ఏకంగా 2,665 మంది కొత్త ఉద్యోగులను నియమించుకుంది. దీంతో కంపెనీ మొత్తం ఉద్యోగుల సంఖ్య 2,23,420కి చేరింది. ఈ స్థాయిలో నియామకాలు జరపడం ద్వారా, క్యూ4లో అత్యధికంగా ఉద్యోగులను చేర్చుకున్న ఐటీ కంపెనీలలో హెచ్‌సీఎల్ టెక్ ముందువరుసలో నిలిచింది. ఇతర ఐటీ కంపెనీల విషయానికి వస్తే, టీసీఎస్ క్యూ4లో నికరంగా 625 మంది ఉద్యోగులను చేర్చుకుంది. ఇన్ఫోసిస్ ఈ త్రైమాసికంలో 199 మంది ఉద్యోగులను మాత్రమే కొత్తగా నియమించుకుంది. ఇక విప్రో విషయానికి వస్తే, కంపెనీ క్యూ4లో 614 మంది ఉద్యోగులను తన సిబ్బందికి చేర్చుకుంది. ఈ గణాంకాలను పరిశీలిస్తే, ఈ త్రైమాసికంలో ఉద్యోగుల నియామకాల విషయంలో హెచ్‌సీఎల్ టెక్ గణనీయమైన ఆధిక్యాన్ని కనబరిచింది.

మొత్తం మీద, హెచ్‌సీఎల్ టెక్ తన క్యూ4 ఫలితాల్లో బలమైన వృద్ధిని కనబరిచింది. లాభాలు పెరగడం, డివిడెండ్ ప్రకటించడం, ఇతర దిగ్గజాలతో పోలిస్తే ఎక్కువ మంది ఉద్యోగులను నియమించుకోవడం వంటి అంశాలు కంపెనీ విజయానికి నిదర్శనంగా నిలిచిందని విశ్లేషకులు అంటున్నారు. ప్రపంచ ఆర్థిక పరిస్థితులు సవాలుగా ఉన్నప్పటికీ, భారతీయ ఐటీ రంగం స్థితిస్థాపకతను, వృద్ధి సామర్థ్యాన్ని ఈ ఫలితాలు చాటిచెబుతున్నాయి.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
11
హైదరాబాద్
బుధవారం
23 । ఏప్రిల్ । 2025



## వాహనాలకు హారన్లుగా భారతీయ సంగీత పరికరాల శబ్దాలు : కేంద్ర మంత్రి గడ్కరీ



**న్యూఢిల్లీ-నవభూమి:** కేంద్ర రోడ్డు, రవాణా శాఖల మంత్రి నితిన్ గడ్కరీ ఓ సరికొత్త ప్రతిపాదనతో దేశ ప్రజల ముందుకొచ్చారు. వాహనాలకు హారన్లు గా భారతీయ సంగీత పరికరాల శబ్దాలు మాత్రమే వచ్చేలా త్వరలో చట్టం తేవాలని యోచిస్తున్నట్లు చెప్పారు. నవభారత్ టైమ్స్ 78వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గడ్కరీ ప్రసంగించారు. అన్ని వాహనాలకు హారన్లుగా భారతీయ సంగీత పరికరాలు ఉత్పత్తి చేసే శబ్దాలనే వినియోగించేలా చట్టం తీసుకొచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ఫ్లూట్, తబలా, వయొలిన్, హార్మోనియం వంటి వాయిద్య పరికరాల ద్వారా వచ్చే శబ్దాలు ఇందులో ఉంటాయని చెప్పారు. ఆయా ధ్వనులు వినడానికి ఎంతో హాయిగా ఉంటుందని తెలిపారు. ఇదే కార్యక్రమంలో వాయుకాలుష్యంపై కూడా నితిన్ గడ్కరీ మాట్లాడారు. దేశంలో మొత్తం వాయు కాలుష్యం రవాణా రంగం వాటా 40 శాతం వరకు ఉంటుందని చెప్పారు. దీన్ని ఎదుర్కొనేందుకు మోదీ ప్రభుత్వం మిథనాల్, ఇథనాన్‌తో నడిచే వాహనాలను ప్రోత్సహిస్తోందని తెలిపారు. ఇక భారత్‌లో ఆటోమొబైల్ పరిశ్రమ బలాన్ని కూడా గడ్కరీ హైలెట్ చేశారు. కార్లు, ద్విచక్ర వాహనాల ఎగుమతి ద్వారా దేశం గణనీయమైన ఆదాయాన్ని అర్జిస్తున్నట్లు చెప్పారు. 2014లో భారత ఆటోమొబైల్ రంగం విలువ రూ.14 లక్షల కోట్లు కాగా, ఇప్పుడు అది రూ.22 లక్షల కోట్లకు పెరిగినట్లు చెప్పారు. మన ఆటోమొబైల్ మార్కెట్ జపాన్‌ను అధిగమించి అమెరికా, చైనా తర్వాత మూడో స్థానంలో నిలిచిందన్నారు.

## నరాలు దొరకడం లేదన్న టెన్షన్ వద్దు.. ఇంజెక్షన్ల టెక్నాలజీలో సరికొత్త విప్లవం



**న్యూఢిల్లీ-నవభూమి:** చాలా మందికి ఇంజెక్షన్ తీసుకోవాలంటేనే భయమేస్తుంది. ముఖ్యంగా నరాలు సరిగ్గా కనిపించక నర్సులు మళ్లీ మళ్లీ గుచ్చాల్సి రావడం మరింత బాధాకరం. అయితే, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనేందుకు శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారు. త్వరలోనే ఈ బాధలన్నీ తీరుపోతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా అభివృద్ధి చేసిన ఒక ప్రత్యేకమైన టెక్నాలజీ ద్వారా చర్మం మీద నరాలు స్పష్టంగా కనిపిస్తాయి. దీనివల్ల నర్సులు ఒకేసారి, కచ్చితంగా ఇంజెక్షన్ ఇవ్వడానికి ఛాన్స్ ఉంటుంది. ఈ టెక్నాలజీ ఎలా పనిచేస్తుందో ఓ సారి తెలుసుకుందాం. ఈ సరికొత్త పరికరం ఒక ప్రత్యేకమైన లైటింగ్, ఇమేజింగ్ టెక్నాలజీని ఉపయోగిస్తుంది. ఇది చర్మం లోపల ఉన్న రక్తనాళాలను (నరాలను) ప్రకాశవంతంగా బయటకు చూపిస్తుంది. దీని ద్వారా నర్సులు ఇంజెక్షన్ ఇవ్వాల్సిన ప్రదేశాన్ని కచ్చితంగా గుర్తిస్తారు. ఈ పరికరం కాంతిని చర్మంపై ప్రసరిస్తుంది. రక్తంలోని హీమోగ్లోబిన్ ఆ కాంతిని గ్రహించడంతో నరాలు స్పష్టంగా కనిపిస్తాయి. ఈ దృశ్యాన్ని ఒక స్క్రీన్‌పై చూడవచ్చు, తద్వారా ఇంజెక్షన్ ఇవ్వడం చాలా సులభం అవుతుంది. లెక్చరర్ ను చెప్పుతో కొట్టిన విద్యార్థిని.. వీడియో ఈ టెక్నాలజీ వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా నరాలు సరిగ్గా కనిపించని వృద్ధులు, ఊబకాయం ఉన్న వాళ్లు, చిన్న పిల్లలకు ఇంజెక్షన్ ఇవ్వడం చాలా సులభం అవుతుంది. అలాగే, ఒకేసారి కచ్చితంగా ఇంజెక్షన్ ఇవ్వడం వల్ల రోగులకు కలిగే నొప్పి, అసౌకర్యం తగ్గుతుంది. నర్సులు కూడా ఎక్కువ సమయం వెచ్చించకుండా పని పూర్తి చేయవచ్చు. ప్రస్తుతం ఈ టెక్నాలజీ అభివృద్ధి దశలో ఉంది. కొన్ని ఆసుపత్రుల్లో ప్రయోగాత్మకంగా ఉపయోగిస్తున్నారు. రాబోయే కొన్ని సంవత్సరాల్లోనే ఇది విస్తృతంగా అందుబాటులోకి రానుంది. ఒకప్పుడు ఇంజెక్షన్ అంటే భయపడినవారు కూడా ఈ కొత్త టెక్నాలజీతో ఇకపై ఎలాంటి ఆందోళన లేకుండా చికిత్స చేయించుకోవచ్చు.

## తిరుమలకు సొంత వాహనంలో జర్నీ? జిల్లా ఎస్పీ సూచన చదివారా?



**న్యూఢిల్లీ-నవభూమి:** ఏడాది పొడువునా తిరుమల పుణ్యక్షేత్రానికి వెళ్లేందుకు భక్తులు ఆసక్తి చూపుతుంటారు. మిగిలిన రోజులతో పోలిస్తే వేసవిలో ఈ జోరు మరింత ఎక్కువగా ఉంటుంది. కారణం.. పిల్లలకు స్కూళు ..కాలేజీలు సెలవులు ఉన్న నేపథ్యంలో ఎక్కువ మంది తిరుమల ట్రిప్ కు ప్లాన్ చేస్తుంటారు. తిరుమల జర్నీ వేళలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తిరుపతి ఎస్పీ హర్షవర్ధన్ కీలక సూచనలు చేశారు. తమ సొంత వాహనాల్లో వచ్చే వారు ఆయన చెప్పిన అంశాల్ని తప్పనిసరిగా పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుంది. బంగారం ఊపిరి తీసుకునే గ్యాప్ కూడా ఇవ్వట్లేదుగా.. లక్ష దాటిన గంటలోనే మరో 3 వేలు పెరుగుదల! ఇటీవల కాలంలో రెండు కార్లు తిరుమలకు వచ్చే క్రమంలో తగలబడిపోయాయి. ఈ సందర్భంగా నిపుణుల నివేదికను అందుకున్న జిల్లా ఎస్పీ.. భక్తుల్ని అలెర్టు చేస్తున్నారు. 500 కి.మీ. ప్రయాణించిన తర్వాత కార్లు అధికంగా వేడెక్కి ఉంటాయని.. ఘాట్ రోడ్డులో అలానే నడిపితే మంటలు వ్యాపించే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇలాంటి ప్రమాదాలకు అడ్డుకట్ట వేసేందుకు తిరుమల ప్రయాణానికి ముందే యాత్రికులు తమ వాహనాలకు సర్వీసు చేయించుకోవటం ఉత్తమమని స్పష్టం చేశారు. ఇంజిన్.. కూలెంట్.. బ్రేకులు.. ఏసీ.. ఆయిల్ లాంటి అంశాల్ని పూర్తిగా తనిఖీ చేసిన తర్వాతే ప్రయాణాన్ని మొదలు పెట్టాలని చెబుతున్నారు. రేడియేటర్ లీకేజీల్ని గుర్తించటం.. ఫ్యాన్ బెల్ట్ చూసుకోవటం.. బ్యాటరీ డిస్టిల్ వాటర్ తనిఖీ చేసుకోవటం.. వైర్ల చుట్టూ చేరిన తుప్పును తొలగించటం లాంటివి చేయించుకోవాలని సూచనలు చేశారు. అన్నింటికి మించిన సదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు తమ సొంత వాహనాల్ని తిరుమల ఘాట్ ఎక్కటానికి కనీసం30 నిమిషాల పాటు వాహనం ఆపి ఉంచాలని.. కొండ పైకి ఎక్కే వేళలో ఏసీ ఆపి ఉంచితే మరింత మంచిదని చెప్పారు. మొదటి ఘాట్ నుంచి కిందకు దిగే వేళలో బ్రేకులు ఎక్కువ వాడకుండా.. ఇంజిన్ బ్రేకింగ్ వినియోగించాలే తప్పించి న్యూట్రల్ చేయొద్దని చెప్పారు. తిరుమల జర్నీ సొంత వాహనాల్లో చేసే వారంతా ఈ సూచనల్ని తప్పక పాటించటం మంచిది.

## పెళ్లి గిఫ్ట్ అంటే ఇలా ఉండాలి.. చూస్తేనే భయపడాలి..ఇప్పుడిదే ట్రెండ్ !

**న్యూఢిల్లీ-నవభూమి:** ఒక పెళ్లి వేడుక ఆనందంతో నిండిపోవాల్సింది పోయి.. ఒక్కసారిగా అంతా స్టన్ అయి భయాందోళనకు గురయ్యారు. పెళ్లి కొడుకు ఫ్రెండ్స్ ఇచ్చిన ఒక వింత బహుమతి పెళ్లికి వచ్చిన వారందరినీ షాక్‌కు గురిచేసింది. ఇంతకు ఆ బహుమతి ఏమిటా అని అందరూ ఆలోచించడం మొదలు పెట్టారు. అందుకు సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ? ఉత్తరప్రదేశ్‌లోని హమీర్‌పూర్ జిల్లాలో జరిగిన ఒక పెళ్లి వేడుకలో వరుడి స్నేహితులు పెళ్లికొడుకు, పెళ్లి కూతురులకు ఇచ్చిన బహుమతి చూసి పెళ్లికి వచ్చిన అతిథులు షాక్‌కు గురయ్యారు. ఆ బహుమతి అంత వింతగా ఉండటమే కాకుండా, ఒక భయానకమైన ఘటనను గుర్తుకు తెచ్చేలా ఉండడంతో అక్కడ అంతా కాసేపు భయానక వాతావరణం నెలకొంది. పెళ్లి వేడుక జరుగుతుండగా పెళ్లి కొడుకు ఫ్రెండ్స్ ఒక పెద్ద బ్లూ కలర్ ప్లాస్టిక్ డ్రమ్‌ను మోసుకుంటూ వేదికపైకి వచ్చారు. కొందరు నవ్వుతూ ఫోటోలు తీస్తుండగా, చాలా మంది మాత్రం ఇబ్బందిగా కనిపించారు. పెళ్లికూతురు ఆశ్చర్యంతో నవ్వినా, పెళ్లికొడుకు మాత్రం కాస్త కలవరపడుతూ కనిపించాడు. ఈ పెళ్లి మంగ్రౌల్ గ్రామానికి చెందిన శైలేంద్ర రాజ్‌పుత్‌కు, రిహుంట గ్రామానికి చెందిన సీమకు జరిగింది. రథ్ పట్టణంలోని ఒక మ్యారేజ్ గార్డెన్‌లో జరిగిన ఈ వేడుకలో పెళ్లికొడుకు బాజా భజంత్రీలతో గ్రాండ్‌గా ఎంట్రీ ఇవ్వడం నుంచి పూల దండలు మార్చుకోవడం వరకు సాధారణంగానే జరిగాయి. కానీ వరుడి ఫ్రెండ్ డ్రమ్ ను గిఫ్టుగా ఇచ్చిన దగ్గర్నుంచి పెళ్లి వాతావరణం మారిపోయింది.

## పోప్ రేసులో ఉన్న టాప్-5 కార్డినల్స్.. ఏయే దేశాలకు చెందిన వాళ్లు ఉన్నారంటే?



**న్యూఢిల్లీ-నవభూమి:** కేథలిక్‌ల అత్యున్నత మత గురువు పోప్ ఫ్రాన్సిస్ 88 ఏళ్ల వయసులో సోమవారం రోజు ఉదయం.. పలు అనారోగ్య సమస్యలతో బాధ పడుతూ ప్రాణాలు కోల్పోయిన విషయం అందరికీ తెలిసిందే. అయితే పోప్ ఫ్రాన్సిస్ మృతి తర్వాత నుంచి కొత్త పోప్ ఎవరు అనే విషయంపై ప్రపంచ వ్యాప్తంగా చర్చ మొదలైంది. అసలీ ఎన్నిక ఎలా సాగుతుంది, ఈసారి పోప్‌గా ఎన్నికయ్యేందుకు ఎవరెవరు పోటీ చేసే అవకాశం ఉందని తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. అయితే ఎన్నికల్లో కేథలిక్‌లు ఎవరైనా పాల్గొనే అవకాశం ఉన్నప్పటికీ.. చాలా కాలంగా కార్డినల్స్ నుంచే పోప్‌ను ఎన్నుకుంటూ వస్తున్నారు. అత్యంత రహస్యంగా సాగే ఈ ఎన్నికలో.. ఈ ఐదుగురు కార్డినల్స్ పోటీ చేయబోతున్నారని.. వీరిలోంచే ఒకరు పోప్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉందని తెలుస్తోంది. మరి వారెవరో మనం ఇప్పుడు తెలుసుకుందామా.

**1. కార్డినల్ పీట్రో పరోలిన్**

కార్డినల్ పీట్రో పరోలిన్ ఇటలీ దేశస్థుడు. అయితే పోప్ ఫ్రాన్సిస్ తర్వాత పోప్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉన్న, అందరూ ఇష్టపడే వ్యక్తి ఈయనేనని తెలుస్తోంది. ప్రస్తుతం 70 ఏళ్ల వయసు కల్గిన ఈయన గతంలో పోప్ సెక్రటరీగా పని చేశారు. దీంతో ఆయనకు వాటికన్‌తో పాటు దౌత్యపరమైన సంబంధాలు కూడా బాగానే ఉన్నాయి. ముఖ్యంగా చైనా, మిడిల్ ఈస్ట్ దేశాలతో కూడా పీట్రో పరోలిన్ సున్నితమైన చర్చల్లో పాల్గొన్నారు.

**2. కార్డినల్ పీటర్ టర్క్‌సన్..**

కార్డినల్ పీటర్ టర్క్‌సన్ ఘనా దేశానికి చెందిన వ్యక్తి. అయితే ప్రస్తుతం 76 ఏళ్ల వయసు కల్గిన ఈయనకు పోప్ ఫ్రాన్సిస్ వారసుడు అయ్యే అవకాశం ఉన్నట్లు అనేక మంది భావిస్తున్నారు. ఆఫ్రికాలో కేథలిక్‌ల సంఖ్య పెరుగుతుడండంతో.. ఆ ఖండానికి చెందిన వ్యక్తినే పోప్‌గా నియమించాలన్న డిమాండ్లు వస్తుండగా.. పీటర్ టర్క్‌సన్‌కు ఈ అవకాశం దక్కుతుందని అనుకుంటున్నారు. కార్డినల్ పీటర్ టర్క్‌సన్‌కు హెూమోసెక్స్, సామాజిక న్యాయం, ఎకాలజీ వంటి అంశాలపై లిబరల్ అభిప్రాయాలు ఉన్నాయి.

**3. కార్డినల్ లూయిస్ ఆంటోనియో టాగ్లే..**

కార్డినల్ లూయిస్ ఆంటోనియో టాగ్లే ఫిలిప్పీన్ దేశస్థుడు. ప్రస్తుతం ఈయన వయసు 67 ఏళ్లు కాగా.. మీడియాలో ఈయనకు మంచి పేరుంది. అనేక మంది జర్నలిస్టులతో సత్సంబంధాలు సాగిస్తున్నారు. అలాగే కొత్త కొత్త విషయాలు తెలుసుకునేందుకు విపరీతమైన ఆసక్తి కనబరుస్తారు. ఈక్రమంలోనే అంతా ఈయన పోప్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉందని అనుకుంటున్నారు. ఈయనే కనుక తదుపరి పోప్ అయితే.. ఆసియా నుంచి ఎన్నికైన తొలి పోప్‌గా చరిత్రకెక్కుతారు. సామాజిక న్యాయం విషయంలో పోప్ ఫ్రాన్సిస్ మాదిరిగానే ఈయనకు అభిప్రాయులున్నాయి.

**4. కార్డినల్ పీటర్ ఎర్డో..**

కార్డినల్ పీటర్ ఎర్డో హంగేరికి చెందిన వ్యక్తి. కమ్యూనిస్టుల పాలన సమయంలో పుట్టిన ఈయనకు ప్రస్తుతం 72 ఏళ్లు కాగా.. చర్చి ప్రచారం కోసం తీవ్రంగా కష్ట పడ్డారు. యురోపియన్ బిషన్స్ కాన్ఫరెన్స్ మండలి చీఫ్‌గా కూడా ఆయన పని చేశారు. ఈక్రమంలోనే ఈయనకు పోప్ అవకాశం ఉందని, ఎక్కువ మంది మద్దతు తెలిపే ఛాన్స్ కూడా ఉందని తెలుస్తోంది. ఒకవేళ ఈయన పోప్‌గా ఎన్నికతే ఫ్రాన్సిస్ లిబరల్ విధానాలకు పూర్తి భిన్నంగా వ్యవహరిస్తారు.

**5. కార్డినల్ మైకోలా బైచోక్..**

కార్డినల్ మైకోలా బైచోక్ చిన్న వయసు కల్గిన కార్డినల్. ప్రస్తుతం 45 ఏళ్లు మాత్రమే ఉన్న ఈయన గతేడాదే కార్డినల్‌గా మారారు. ఉక్రెయిన్, రష్యా, అమెరికాలో చర్చి సర్వీసెస్‌లో పాల్గొన్న ఈయన.. రష్యాతో జరుగుతున్న యుద్ధంలో ఉక్రెయిన్ తరపున వాదనలు వినిపించారు. పోప్ ఫ్రాన్సిస్ ప్రోత్సహించిన కార్డినల్స్‌లో ఈయన కూడా ఒకరు. అన్ని విషయాల్లో ఇతడికి అందరి మద్దతు లభించినా.. వయసు తక్కువగా ఉంది కాబట్టి పోప్ అయ్యే అవకాశం కాస్త తక్కువనే చెప్పొచ్చు. చూడాలి మరి అంతా భావిస్తున్నట్లు ఈ ఐదుగురి లోనుంచే కొత్త పోప్ వస్తాడా లేక మరెవరైనా ఈ ఎన్నికల్లో గెలిచి షాకిస్తారా అనేది.


## మీ నాన్నను చంపినట్లుగానే నిన్నూ హత్య చేస్తాం..

### బాబా సిద్ధిఖీ కుమారుడికి హత్య బెదిరింపులు

**న్యూఢిల్లీ-నవభూమి:** మహారాష్ట్ర మాజీ మంత్రి, ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీని కొన్ని నెలల క్రితమే దారుణ హత్యకు గురైన విషయం అందరికీ తెలిసిందే. అయితే లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌యే ఈ దారుణానికి పాల్పడగా.. తాజాగా ఆయన కుమారుడు జీషాన్ సిద్ధిఖీకి సైతం హత్యా బెదిరింపులు వచ్చాయి. అయితే ఈయనకు బెదిరింపులు పంపించింది మాత్రం లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ కాదని అర్థం అవుతుంది. ఎందుకంటే మెయిల్స్ వచ్చింది డీ కంపెనీ నుంచి. మీ నాన్నలాగే నిన్ను చంపేస్తాం.. ప్రాణాలు కాపాడుకోవాలంటే 10 కోట్ల రూపాయలు ఇవ్వమంటూ మెయిల్స్ చేశారు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధిఖీని నిందితులు పకడ్బందీగా ప్లాన్ చేసి మరీ గతేడాది అక్టోబర్‌లో హత్య చేశారు. ఆయన తన కుమారుడి కార్యాలయంలో ఉండగా కొందరు దుండగులు ఆయనపై కాల్పులకు తెగబడ్డారు. మొత్తంగా నలుగురు నిందితులు ఆరు రౌండ్ల కాల్పులు జరిపి.. మొత్తంగా 65 బుల్లెట్లను ఆయన శరీరంలోకి దింపారు. దీంతో బాబా సిద్ధిఖీ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. అయితే ఈయనపై కాల్పులు జరుగుతున్న సమయంలోనే నవరాత్రి ఊరేగింపు జరగడం, అందులో బాణాసంచాలు కాలుస్తుండడంతో కాల్పుల చప్పుడు బయటకు వినిపించలేదు. కానీ హత్య వెలుగులోకి వచ్చాకా దేశవ్యాప్తంగా సంచలనం రేగింది. పోలీసులు కూడా కేసును చాలా సీరియస్‌గా తీసుకుని విచారణ జరిపారు. 20 మందికి పైగా అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారించారు. ప్రధాన షూటర్‌గా అనుమానిస్తున్న శివకుమార్ సైతం పోలీసులకు చిక్కాడు. ఈక్రమంలోనే నిందుతుడు యూట్యూబ్ వీడియోలు చూసి మరీ తుపాకీల ఫైరింగ్ ప్రాక్టీస్ చేసినట్లు తెలుసుకున్నారు. అలాగే బిష్ణోయ్ గ్యాంగ్‌తో తమకు సంబంధం ఉందని.. అన్మోల్ బిష్ణోయ్ సూచనల మేరకే తాము ఈ హత్య చేసినట్లు అంగీకరించినట్లు పోలీసులు వెల్లడించారు.

అయితే ఇది జరిగిన కొద్ది నెలలకే బాబా సిద్ధిఖీ కుమారు జీషాన్ సిద్ధిఖీకి హత్యా బెదిరింపులు వచ్చాయి. ముఖ్యంగా ఆయన అనేక మెయిల్స్ రాగా.. అందులో "నీ తండ్రి లాగానే నిన్ను చంపేస్తామని" రాసి పెట్టారు. అయితే ఈ హత్య జరగకూడదంటే రూ.10 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇలా ప్రతీ 6 గంటలకు ఒక బెదిరింపు మెయిల్ వస్తుండగా.. ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇందులో బిష్ణోయ్ గ్యాంగ్ హస్తం ఏమైనా ఉందా అని తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా ఈ బెదిరింపుల గురించి జీషాన్ సిద్ధిఖీ మాట్లాడుతూ.. డీ అనే కంపెనీ నుంచి తనకు ఈ మెయిల్స్ వస్తున్నట్లు వెల్లడించారు.

## పలు రాష్ట్రాల హైకోర్టులకు వరుస బాంబు బెదిరింపులు.. పోలీసుల హై అలర్ట్




**న్యూఢిల్లీ-నవభూమి:** కేరళ హైకోర్టు , గౌహతి హైకోర్టు (అస్సాం), బాంబే హైకోర్టు ఔరంగాబాద్ బెంచ్ కు మంగళవారం బాంబు బెదిరింపులు వచ్చాయి. గుర్తు తెలియని వ్యక్తులు ఆయా కోర్టులకు ఈమెయిల్ ద్వారా ఈ బెదిరింపులకు పాల్పడ్డారు. అప్రమత్తమైన అధికారులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు ఆయా కోర్టుల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సాయంతో హైకోర్టుల ప్రాంగణాలను తనిఖీ చేశారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి అనుమానాస్పద వస్తువులూ, పేలుడు పదార్థాలూ లభించలేదని అధికారులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ప్రతి 3 నిమిషాలకు ఒక మరణం..



**న్యూఢిల్లీ-నవభూమి:** నిత్యం ఏదో ఒక రోడ్డు ప్రమాదం గురించి వార్తల్లో వస్తూనే ఉంటుంది. లోయల్లో పడుతున్న బస్సులు, మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ అమాయకుల ప్రాణాలు తీస్తున్న డ్రైవర్లు, భారీ వాహనాల కింద నలిగిపోతున్న ద్విచక్రవాహనాలు వంటి హృదయ విదారక దృశ్యాలు కామన్ అయిపోయాయి. ఈ ప్రమాదాలు దేశంలో నిశ్శబ్ద సంక్షోభాన్ని సూచిస్తున్నాయి. ఒక్క 2023లోనే దాదాపు లక్షా 72 వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అంటే ప్రతి రోజు సగటున 474 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారు. అంతే ప్రతి మూడు నిమిషాలకు ఓ ప్రాణం గాల్లో కలిసిపోతుంది. లెక్చరర్ ను చెప్పుతో కొట్టిన విద్యార్థిని.. వీడియో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించిన ఈ గణాంకాలు మన రోడ్ల భద్రత పై అనేక సందేహాలు, ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. 2023లో 10 వేల మంది చిన్నారులు, స్కూళ్లు, కాలేజీల సమీపంలో జరిగిన ప్రమాదాల్లో మరో 10 వేల మంది విద్యార్థులు మరణించారు. రోడ్డు పక్కన నడిచి వెళ్లే పాదచారులు కూడా అనుకోకుండా ప్రమాదాల బారిన పడి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ఏకంగా 35 వేల మంది నడుచుకుంటూ వెళ్తుండగా జరిగిన ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదాల్లో ఎక్కువగా మరణిస్తుందని ద్విచక్ర వాహనదారులే. వీటన్నిటికీ ప్రధాన కారణం అతివేగం. అంతేకాకుండా ప్రాథమిక భద్రతా చర్యలు తీసుకోకపోవడం కూడా ప్రమాదాల తీవ్రతను పెంచుతుంది. హెల్మెట్ ధరించకపోవడం వల్ల సుమారు 54 వేల మంది మరణించారు. అలాగే సీటు బెల్టు పెట్టుకోకపోవడం వల్ల మరో 16వేల మంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. వాహనాల్లో పరిమితికి మించి బరువు (ఓవర్‌లోడింగ్) వేయడం కూడా ప్రమాదాలకు దారితీస్తోంది. దీని వల్ల 12 వేల మంది మరణించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం 34 వేల ప్రమాదాలకు కారణమైంది. 2021 గణాంకాల ప్రకారం.. 13 శాతం ప్రమాదాలు డ్రైవర్ల దగ్గర సరైన లైసెన్స్ లేకపోవడం వల్లే సంభవించాయి. వాస్తవానికి మన రోడ్ల మీద తిరుగుతున్న అనేక వాహనాలు చాలా పాతవి. వాటిలో కనీస భద్రతా ప్రమాణాలు కూడా లేవు. దీనికి తోడు, భారతదేశంలో అస్తవ్యస్తంగా ఉండే ట్రాఫిక్ వ్యవస్థ కూడా ప్రమాదకరమైన పరిస్థితులకు కారణం అవుతుంది. పట్టణాల్లో వ్యాపారులు ఫుట్‌పాత్‌లను, రోడ్లను ఆక్రమించడంతో పాదచారులు తప్పనిసరి పరిస్థితుల్లో రోడ్లపై నడవాల్సి వస్తోంది. ఇది ట్రాఫిక్‌ను మరింత క్లిష్టంగా మారుస్తుంది.

## జమ్ముకశ్మీర్‌లో టూరిస్ట్‌లపై ఉగ్రవాదుల కాల్పులు.. ఆరుగురికి గాయాలు



**జమ్ము కశ్మీర్-నవభూమి:** జమ్ము కశ్మీర్ లో ఉగ్రవాదులు రెచ్చిపోయారు. పహల్గామ్ లోని బైసరన్ లోయలో కాల్పులకు తెగబడ్డారు. పర్యాటకులే లక్ష్యంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో పలువురు గాయపడినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న భద్రతా బలగాలు, వైద్య బృందాలు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం.. బైసరన్ లోయలో ట్రెక్కింగ్ ట్రిప్ కోసం వెళ్లిన పర్యాటకులపై గుర్తు తెలియని ముష్కరులు మంగళవారం మధ్యాహ్నం సమయంలో కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో ఆరుగురు గాయపడ్డారు. గాయపడిన వారిలో ముగ్గురు స్థానికులు కాగా, మరో ముగ్గురు ఇతర ప్రాంతాలకు చెందిన వారిగా తెలుస్తోంది. ఈ ఘటన నేపథ్యంలో పహల్గామ్‌లో భద్రతను కట్టుదిట్టం చేశారు.

## రెసిడెన్షియల్ ప్రాంతంలో కూలిన ట్రైనీ విమానం.. ప్రమాదంలో పైలట్ మృతి



**అమ్రేలీ-నవభూమి** గుజరాత్‌లోని అమ్రేలీ జిల్లాలో విమాన ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో శిక్షణ పొందుతున్న ట్రైనీ పైలెట్ ప్రాణాలు కోల్పోయాడు. ప్రైవేట్ ఏవియేషన్ అకాడమీకి చెందిన శిక్షణ విమానం ఇవాళ మధ్యాహ్నం ప్రమాదానికి గురైంది. ఓ రెసిడెన్షియల్ ఏరియాపై ఆ శిక్షణ విమానం కూలింది. దీంతో మంటలు వ్యాపించాయి. ఓ చెట్టుపై విమానం కూలింది. ఆ తర్వాత ఓపెన్ ప్లాట్‌లోకి దూసుకెళ్లింది. అమ్రేలీ పట్టణంలోని గిరియా రోడ్డు ప్రాంతంలో ఉన్న రెసిడెన్షియల్ ఏరియాలో ఎయిర్‌క్రాఫ్ట్ ప్రమాదానికి లోనైంది. మధ్యాహ్నం 12.30 నిమిషాలకు ప్రమాదం జరిగింది. కారణాలు ఇంకా తెలియరాలేదు. స్పాట్‌లోనే ట్రైనీ పైలెట్ చనిపోయినట్లు అమ్రేలీ ఎస్పీ సంజయ్ ఖారత్ తెలిపారు. పైలట్ ఒంటరిగా విమానం నడుపుతున్నట్లు తెలిసింది. అమ్రేలీ విమానాశ్రయం నుంచి ఆ ఎయిర్‌క్రాఫ్ట్ టేకాఫ్ తీసుకున్నది. అమ్రేలీ విమానాశ్రయం నుంచి ఢిల్లీకి చెందిన ఏవియేషన్ అకాడమీ పైలట్లకు శిక్షణ ఇస్తోంది. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నారు. విమాన ప్రమాదం గురించి తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటల్ని ఆర్పారు. రెసిడెన్షియల్ ప్రాంతంలో విమానం కూలినా.. అక్కడ ఎవరికీ గాయాలు కాలేదు.

## ఏకంగా రూ. 400 కోట్లు.. మన పేడ విదేశాల్లో



**న్యూఢిల్లీ-నవభూమి:** సాధారణంగా మన రైతులు వారి పొలాలను సారవంతం చేసేందుకు పశువుల పేడను ఎరువుగా ఉపయోగించడం మనకు తెలిసిందే. అయితే ఇప్పుడు ఇదే ఫార్ములాను కువైట్ కు చెందిన అరబ్ షేక్‌లు కూడా నమ్ముతున్నారు. పశువుల సంఖ్య ఎక్కువగా ఉన్న మన దేశం నుంచి ఏకంగా రూ.400కోట్ల విలువైన ఆవు పేడను వారు కొనుగోలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇంతకీ వారు ఈ పేడను ఎందుకు కొంటున్నారు? దీని వెనుక ఉన్న కారణం తెలుసుకుందాం. మనదేశంలో పశువుల పేడ సహజ ఎరువుగా పరిగణిస్తుంటాం. ఇది నేల పోషక విలువలను పెంచడమే కాకుండా, పంట దిగుబడిని కూడా పెంచుతుంది. తరతరాలుగా భారతీయ రైతులు ఈ సంప్రదాయ పద్ధతినే అనుసరిస్తున్నారు. దీంతో ఇప్పుడు కువైట్‌లోని అరబ్ షేక్‌లు కూడా ఇదే విధానాన్ని పాటించాలని భావిస్తున్నారు. వారు భారతీయ ఆవుల పేడను దిగుమతి చేసుకోవడానికి ప్రధాన కారణం వారి ఖర్జూర పంటల దిగుబడిని పెంచడమే. %Also Read% - ఈ సారీ 'వారసుల'కు సారీనేనా ..! కువైట్‌లో ఖర్జూర పంటలే ప్రధానమైన వ్యవసాయ ఉత్పత్తి. అయితే, అక్కడి నేల పరిస్థితులు కొన్నిసార్లు ఆశించిన స్థాయిలో దిగుబడిని అందించడం లేదు. దీంతో భారతీయ ఆవుల పేడ సహజమైన ఎరువుగా పనిచేసి, ఖర్జూర చెట్లకు అవసరమైన పోషకాలను అందజేస్తుంది. దీనివల్ల ఖర్జూర పండ్లు పెద్దవిగా, ధిక దిగుబడితో వస్తాయని వారు నమ్ముతున్నారు. అంతే కాకుండా సహజ ఎరువులు వాడడం వల్ల పర్యావరణానికి కూడా మేలు జరుగుతుంది. మనదేశం నుంచి ఇంత పెద్ద మొత్తంలో ఆవు పేడను కువైట్ దిగుమతి చేసుకోవడం నిజంగా వింత విషయమే. ఓ వైపు మన రైతులు ఎరువుల కోసం ఇబ్బంది పడుతుంటే.. మరోవైపు మన దేశంలోని పేడకు విదేశాల్లో ఇంత డిమాండ్ ఉండడం ఆశ్చర్యం కలిగిస్తుంది. అయితే, ఈ వార్త మన రైతులకు ఒక కొత్త ఆదాయ వనరుగా మారే అవకాశం కూడా ఉంది. మొత్తానికి, భారతీయ ఆవుల పేడ కువైట్‌లోని కర్జూర పంటలకు బంగారు పంట పడిస్తుందో లేదో చూడాలి.



## సింగర్ ప్రవస్తికి బెదిరింపులు.. తోటి కంటెస్టెంట్స్‌తో లింకులు పెడుతూ..



గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ప్రారంభించిన పాడుతా తీయగా షోతో ఎంతో మంది సింగర్స్ వెలుగులోకి వచ్చారు. వారిలో ప్రవస్తి కూడా ఒకరు. చిన్న వయస్సులోనే పాడుతా తీయగా షోలో పాల్గొని అదరగొట్టి అందరి ప్రశంసలు అందుకుంది. ఇక ఇప్పుడు బాలు తనయుడు చరణ్ హోస్ట్ చేస్తున్న పాడుతా తీయగా షోలోను పాల్గొంది. అయితే రీసెంట్‌గా ప్రవస్తిని ఎలిమినేట్ చేయడంతో జఆమె తన సోషల్ మీడియా వేదికగా జడ్జెస్‌పై సంచలన ఆరోపణలు చేసింది. 'పాడుతా తీయగా' కార్యక్రమంలో న్యాయనిర్ణేతలు పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని ప్రవస్తి ఆరాధ్య ఆరోపించారు.కీరవాణి స్వరపరిచిన పాటలు పాడిన వారికే అధిక మార్కులు ఇస్తున్నారని ఆమె అన్నారు. జీవనోపాధి కోసం పెళ్లిళ్లు మరియు ఇతర కార్యక్రమాల్లో పాటలు పాడతానని చెప్పినప్పుడు, న్యాయ నిర్ణేతలు తనని కించపరిచినట్టు ప్రవస్తి వాపోయింది. సెట్‌లో తనను బాడీ షేమింగ్ చేశారని, అలానే శరీరాకృతిపై పలు వ్యాఖ్యలు చేసి మానసికంగా బాధించారని ప్రవస్తి తెలియజేసింది. తనని ఎలిమినేట్ చేయడానికి ముందుగానే ప్లాన్ చేశారని సింగర్ ప్రవస్తి ఆరాధ్య తెలియజేసింది. ఇక పలు మీడియా సంస్థలతో ముచ్చటించిన ఆమె షాకింగ్ విషయాన్ని తెలియజేసింది.తనకు బెదిరింపులు వస్తున్నాయని, సోషల్ మీడియాలో తనని కొందరు బెదిరిస్తున్నారని, తనకు సపోర్ట్ చేసిన సింగర్స్ తో సంబంధాలను అంటగడుతున్నారంటూ మీడియాలో ఈ విషయాలు వెల్లడించింది. సోషల్ మీడియాలో కొందరు వారిని వేసేస్తాం, వీరిని వేసేస్తాం అంటూ బెదిరిస్తున్నారు.

## ఆయనతో హ్యాట్రిక్ త్రిషకే సొంతం!



మణిరత్నం దర్శకత్వంలో చాలా మంది హీరోయిన్లు సినిమాలు చేసారు. అందులో ఫేమస్ అయిన రిపీటెడ్ హీరోయిన్లు కొందరున్నారు. కాంబినేషన్ సెట్ అయిందంటే? రిపీట్ చేయడం ఆయనకు అలవాటు. అలాగే చాలా మంది కొత్త నటీనటులతోనూ రొమాంటిక్ ఎంటర్ టైనర్లు ఎన్నో చేసారు. కానీ వీళ్లందరిలో స్పెషల్ ఎవరు? అంటే అందాల త్రిష అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఏకంగా ఆమె పేరిట ఓ ట్రాక్ రికార్డులా నిలిచేలా ఛాన్స్ ఇచ్చారు. వరుసగా మణిరత్నంతో ఎలాంటి గ్యాప్ లేకుండా హ్యాట్రిక్ సినిమాలు చేయడం అన్నది ఆమెకే చెల్లింది. వివరాల్లోకి వెళ్తే మణిరత్నం డ్రీమ్ ప్రాజెక్ట్ పొన్నియన్ సెల్వన్ రెండు భాగాలుగా రిలీజ్ అయిన సంగతి తెలిసిందే. ఇందులోచాలా మంది నటీనటులు నటించారు. అలాగే త్రిష కూడా సినిమాలో భాగమే. నిన్న బన్నీ..ఇప్పుడు మహేష్ ఏం జరుగుతోంది? రెండు భాగాల్లోనూ నటించింది. రెండు భాగాలు మంచి విజయం సాధించాయి. సినిమాలో త్రిషను మరింత అందంగా హైలైట్ చేసారు. తాజాగా మణిరత్నం దర్శకత్వం వహిస్తోన్న థగ్ లైఫ్ లోనూ త్రిష హీరోయిన్ గా నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో కమల్ హాసన్ కి జోడీగా ఛాన్స్ అందుకుంది. ఇలా వరుసగా మణి రత్నంతో మూడు సినిమాలు చేయడం త్రిషకే సాధ్యమైంది. ఇంత వరకూ ఈ ఆర్డర్ లో ఏ హీరోయిన్ పని చేయలేదు. దీంతో త్రిష పేరిట ఇదో రికార్డులా నిలిచింది. అలాగే అమ్మడికి సెకెండ్ ఇన్నింగ్స్ కీలక పాత్ర ధారిగాను మణిసార్ నిలిచారు. సరిగ్గా అవకాశాలు లేని సమయంలో త్రిషని మెయిన్ లీడ్ కి ఎంపిక చేసి సెకెండ్ ఇన్నింగ్స్ ను ముందుకు నడిపిస్తున్నారు. ఆ రకంగా త్రిష ఎప్పటికీ మణిరత్నం కృతజ్ఞతురాలే.

## వచ్చే జన్మలో ప్రభాస్‌కి తల్లి కావాలని ఉంది.. నటి కామెంట్స్ వైరల్



బాహుబలి సినిమాతో పాన్ ఇండియా స్టార్‌గా మారిన ప్రభాస్ ఆ తర్వాత సలార్, కల్కి వంటి సూపర్ హిట్ చిత్రాలతో ఫుల్ క్రేజ్ సంపాదించుకున్నారు. ఇప్పుడు ది రాజా సాబ్ అనే చిత్రం చేస్తున్నారు. ఈ మూవీలో సీనియర్ నటి జరీనా వహాబ్ కీలక పాత్ర పోషిస్తుంది. అయితే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న జరీనా.. ప్రభాస్ పనితీరు, ఆయన నడవడికపై ఆసక్తికర కామెంట్స్ చేసింది. ప్రభాస్ ఎంతో మంచి వ్యక్తి అని, సెట్ లో అందరితో చాలా ఫ్రెండ్లీగా ఉంటాడంటూ చెప్పుకొచ్చింది. అంతేకాక వచ్చే జన్మలో ప్రభాస్‌కి తల్లి కావాలనే కోరిక నాకు ఉందని తెలియజేసింది. జరీనా వహాబ్ కు ప్రస్తుతం సూరజ్ పంచోలి అనే కుమారుడు ఉన్నాడు.

అతను కూడా బాలీవుడ్ నటుడు. అయితే తనకు మరో జన్మ ఉంటే మాత్రం ఆ జన్మలో సూరజ్ తో పాటు ప్రభాస్ కూడా కొడుకుగా కావాలని ఆమె కోరుకుంటుంది. ప్రభాస్ చాలా అందమైన వ్యక్తి మాత్రమే కాదు ఆయన మనసు వెన్న అంటూ కూడా జరీనా చెప్పడం విశేషం. ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. ది రాజా సాబ్ చిత్రంలో ప్రభాస్- జరీనా తల్లి కొడుకులుగా కనిపిస్తారు. ఇక ఇదిలా ఉంటే సెట్‌లో ప్రభాస్ ఎలా ఉంటాడో తెలియజేస్తూ జరీనా ఆసక్తికర కామెంట్స్ చేసింది. ప్రభాస్ పార్ట్ షూటింగ్ కంప్లీట్ అయిన కూడా, షూటింగ్ చేసే సన్నివేశం లేనప్పుడు కూడా ప్రభాస్ సెట్‌లో ఉండటానికి ఎక్కువ ఇష్టపడతాడని జరీనా వహాబ్ తెలిపింది.

విరామ సమయంలో కూడా ప్రభాస్ వానిటీ వ్యాన్ వద్దకు వెళ్లరని, సెట్ లోనే చుట్టూ తిరుగుతూ తోటి నటులతో సరదాగా ఉంటారని చెప్పుకొచ్చింది జరీనా. ఇక సెట్‌లో అందరిని డార్లింగ్ అని పిలుస్తూ, ఎవరికైన ఆకలిగా ఉంటే వెంటనే ఇంటి నుండి ఫుడ్ తెప్పించి స్వయంగా ఆయనే వడ్డిస్తారని కూడా తెలియజేసింది. ప్రభాస్ మంచి భోజన ప్రియుడు అని కూడా జరీనా పేర్కొంది. ఇక మారుతి దర్శకత్వం వహించిన 'ది రాజా సాబ్'లో ప్రభాస్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నారు. ఈ చిత్రం 2025 మే నెలలో విడుదల కానుంది.

## కీరవాణి నుండి చాలా నేర్చుకోవచ్చు.. తెలుసుకోకుండా తప్పుగా మాట్లాడవద్దు అన్న సింగర్



సింగర్ ప్రవస్తి రీసెంట్‌గా సునీత, చంద్రబోస్‌లతోపాటు కీరవాణిపై సంచలన ఆరోపణలు చేయడం మనం చూశాం. ముఖ్యంగా కీరవాణిపై కూడా పలు ఆరోపణలు చేయడంతో వివాదం మరింత ముదిరింది. కొన్ని టీవీ ఛానెల్స్ అయితే ప్రవస్తిని పిలిచి మరీ డిబేట్స్ పెడుతున్నారు. ఈ క్రమంలో తాజాగా మరో లేడీ సింగర్ హారికా నారాయణ్ స్పందిస్తూ.. ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణిపై ప్రశంసలు కురిపించింది..ఓ టీవీ ఛానెల్‌లో తన వీడియో చూపించడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. కీరవాణి ఎలాంటి వారో తెలియజేసింది.

హారిక నారాయణ తన ఇన్‌స్టాలో వీడియో పోస్ట్ చేయగా, ఇందులో తాను మాట్లాడుతూ.. నేను ప్రైవేట్ సాంగ్(వీక్షణ)ని ప్రమోట్ చేసుకుంటూ వీడియో పెట్టాను. దాన్ని టీవీలో చూపించి వ్యంగ్యంగా మాట్లాడటం అస్సలు నచ్చలేదు. వ్యక్తిగత ఫొటోలు, వీడియోలు ఎలా చూపిస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది హారికా.అయితే వీక్షణ అనే తన ప్రైవేట్ సాంగ్‌ని లెజెండ్ కీరవాణి చేతుల మీదుగా ఆయన ఆశీస్సులతో విడుదల చేయడం జరిగిందని, దీన్ని రీల్ కింద పోస్ట్ చేసినట్టు చెప్పుకొచ్చింది హారికా నారాయణ్. అయితే ఒక టీవీ ఛానెల్‌లో తన వీడియోని రాంగ్ కాంటెక్స్ట్ లో వినియోగించి దానిపై జడ్జ్ మెంట్ పాస్ చేయడం నాకు ఏ మాత్రం నచ్చలేదు. ఒక లెజెండరీ పర్సన్ ఒక చిన్న మ్యూజిక్ వీడియోని సపోర్ట్ చేయడం చాలా గొప్ప విషయం. ఆయన కొత్త వారిని ఎలా ఎంకరేజ్ చేస్తారనేదానికి ఉదాహరణగా చెప్పొచ్చు

ఆ వీడియోలో కీరవాణిగారి ముందు నేను నిలుచోవడానికి కారణం ఆయన్ని తాను గురువులా భావించి ఇచ్చిన మర్యాద. కీరవాణి దగ్గర పనిచేసే ఏ సింగర్‌నైనా, ఏ మ్యూజీషియన్ ని అయినా అడగొచ్చు ఆయన ఎలాంటి వారు అనేది, ఆయన వ్యాల్యూస్ ఎలాంటివో, సాటి మనిషికి ఆయన ఇచ్చే రెస్పెక్ట్ ఎలా ఉంటుందో అని. మ్యూజిక్ మాత్రమే కాదు విలువలు, జీవితానికి సంబంధించి ఆయన వద్ద నేర్చుకోవాల్సినవి చాలా ఉన్నాయి. ఇది పూర్తిగా నా ఫీలింగ్. అలాంటి వ్యక్తి గురించి నిజం తెలుసుకోకుండా రాంగ్‌గా చెప్పడం నచ్చలేదు, అగౌరవంగా అనిపించింది. ఈ నెగటివిటీని ఇకపై ఆపేస్తారని భావిస్తున్నా అంటూ హారికా నారాయణ్ స్పష్టం చేసింది.

## అందుకే సినిమాలకు దూరం అయ్యాను : రంభ



ముప్పై ఏళ్ళ క్రితం 'ఆ ఒక్కటి అడక్కు' సినిమాతో సినీ రంగంలోకి ఎంట్రీ ఇచ్చింది స్టార్ హీరోయిన్ రంభ. ఫస్ట్ మూవీనే సూపర్ హిట్ కావడంతో రంభకు తిరుగులేని క్రేజ్ వచ్చింది. ఆ తర్వాత సూపర్ కృష్ణ, చిరంజీవి, సల్మాన్ ఖాన్, రజనీకాంత్, విజయ్, తదితర అగ్ర నటులతో నటించింది ఈ భామ. అయితే కొన్నేళ్లుగా సినీ రంగానికి దూరంగా ఉంటున్న ఆమె తాజాగా రీఎంట్రీకి సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. తాజాగా తాను సినిమాలకు ఎందుకు దూరం అయ్యాను అనే విషయాన్ని పంచుకుంది.

ఎళ్లి తర్వాత కెనడాలో సెటిల్ అయ్యానని తెలిపిన రంభ, తల్లిగా పిల్లల బాధ్యతల కారణంగా సినిమాలకు దూరమైనట్లు చెప్పారు. తనకు 14, 10 ఏళ్ల వయసు ఉన్న ఇద్దరు కుమార్తెలతో పాటు 6 ఏళ్ల కుమారుడు ఉన్నారని తెలిపింది. ప్రస్తుతం వారు తమ పనులు తాము చేసుకునే స్థితిలో ఉన్నారని వెల్లడించారు. సినిమాలపై తనకున్న ఆసక్తి గురించి తన భర్తకు తెలుసని, అందుకే మళ్లీ నటించాలన్న తన నిర్ణయాన్ని ఆయన సమర్థించారని రంభ తెలిపారు. ఇటీవల ఓ డ్యాన్స్ షోకు జడ్జిగా వ్యవహరించినట్లు చెప్పిన ఆమె, తొలుత భయపడినప్పటికీ, ఆ షో విజయవంతంగా సాగిందని, ప్రేక్షకుల చప్పట్లు తనలో ఉత్సాహాన్ని నింపాయని పేర్కొన్నారు. మళ్లీ నటనలోకి రావడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించిన రంభ, తనతో కలిసి నటించిన చాలా మంది సహ నటులు ఇంకా ఇండస్ట్రీలో కొనసాగుతున్నారని, వారి సహకారం తనకు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం తన వద్ద కొన్ని సినీ ఆఫర్లు ఉన్నాయని, త్వరలోనే తాను నటించబోయే చిత్రం గురించి వివరాలు వెల్లడిస్తానని తెలిపారు.రంభ రీ ఎంట్రీ గురించి ఇటీవల తమిళ నిర్మాత కలైపులి ఎస్.థాను మాట్లాడుతూ.. రంభ మళ్లీ సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలిపారు. రంభ ఆర్థికంగా ప్రస్తుతం స్థిరంగా ఉన్నారు. ఆమె భర్త కూడా ఒక ప్రముఖ వ్యాపారి. అయితే అతడు కొన్ని రోజుల క్రితం నన్ను కలిసినప్పుడు రంభకు ఒక గొప్ప సినిమా ప్రాజెక్ట్‌లో అవకాశం కల్పించమని కోరారు. అటువంటి అవకాశం దొరికితే ఆమెను తప్పక సంప్రదిస్తానని ఆయనకు హామీ ఇచ్చాను అని తెలిపారు. ఈ విషయంతో, ఈ నటి త్వరలో సినీ రంగంలోకి మళ్లీ అడుగుపెడుతుందని అభిమానులు ఆశిస్తున్నారు.

## జాన్వీకపూర్‌కి స్కూటీ నేర్పించిన స్టార్ నటుడు.. ఫొటోలు వైరల్



బాలీవుడ్ స్టార్ నటి జాన్వీ కపూర్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. దివంగత అలనాటి అందాల తార శ్రీదేవి కూతురుగా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన జాన్వీ.. తక్కువ సమయంలోనే స్టార్ నటిగా పేరు సంపాదించుకుంది. ధడక్ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై ఎంట్రీ ఇచ్చి.. తొలి సినిమాతోనే అగ్ర దర్శకనిర్మాతల దృష్టిని ఆకర్షించింది. సినిమాలే కాకుండా.. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ వ్యక్తిగత, వృత్తి పరమైన అంశాలకు సంబంధించిన విషయాలను ఎప్పటికప్పుడు అభిమానులతో షేర్ చేసుకుంటూ ఉంటుంది. తాజాగా జాన్వీ షేర్ చేసిన కొన్ని ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.బాలీవుడ్ స్టార్ నటుడు సిద్ధార్థ్ మల్హోత్ర .. తనకు స్కూటీ నేర్పిస్తున్న ఫొటోలను ఇన్‌స్టాలో షేర్ చేసింది ఈ భామ. పింక్ శారీలో ఉన్న జాన్వీకి సిద్ధార్థ్ మల్హోత్ర స్కూటీ పాఠాలు నేర్పించారు. ఈ ఫొటోలను షేర్ చేసిన జాన్వీ కపూర్.. 'నేను తనని రైడ్‌కి తీసుకెళ్తే పరమ్‌కి చాలా ఇష్టం' అని క్యాప్షన్ రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. జాన్వీ కపూర్, సిద్ధార్థ్ మల్హోత్ర్ జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'పరమ్ సుందరి' . దీనికి తుషార్ జలోటా దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ జులై 25న విడుదల కానుంది.రీసెంట్‌గా ఎన్టీఆర్ సరసన 'దేవర'( మూవీలో నటించి తెలుగు ప్రేక్షకులకూ పరిచయమైన ఈ భామ ప్రస్తుతం రామ్ చరణ్ సరసన 'పెద్ది' సినిమాలో నటిస్తోంది. ఉప్పెన ఫేం బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం రామ్ చరణ్ కెరీర్‌లో 16వ చిత్రంగా రూపొందుతుంది. కన్నడ సూపర్‌స్టార్ డాక్టర్ శివరాజ్ కుమార్ కీలక పాత్రలో కనిపించనున్నారు. మీర్జాపూర్ ఫేమ్ దివ్యేందు శర్మ, జగపతిబాబులు కూడా ఇందులో నటిస్తున్నారు. ఆస్కార్ అవార్డ్ గ్రహీత ఏఆర్ రెహమాన్ స్వరాలు అందిస్తుండగా మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.

## రామ్ చరణ్ ఆతిథ్యానికి ఫిదా అయిన హృతిక్ రోషన్ మాజీ భార్య



బాలీవుడ్ హీరో హృతిక్ రోషన్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. తన డ్యాన్స్‌తో ఎంతో మంది మనసులని దోచుకున్నాడు. ప్రస్తుతం ఎన్టీఆర్‌తో కలిసి వార్ 2 అనే చిత్రం చేస్తున్నాడు. అయితే హృతిక్ కెరీర్ పరంగా దూసుకుపోతూనే ఆయన పర్సనల్ లైఫ్ మాత్రం కాస్త డిస్టర్బ్ అయింది. తన భార్యతో వచ్చిన మనస్పర్థల వలన విడాకులు తీసుకున్నాడు. ఇక హృతిక్ నుండి విడిపోయిన తర్వాత మాజీ భార్య సుసానే ఖాన్ హైదరాబాద్‌తో అనుబంధం కొనసాగిస్తుండడం ఆసక్తికరంగా మారింది. సుసానే ..షారూఖ్ భార్య గౌరీఖాన్ తో కలిసి పలు వ్యాపారాలలో భాగస్వామిగా ఉంది. ఇప్పుడు వారు తమ వ్యాపారాన్ని హైదరాబాద్‌కి విస్తరించాలని అనుకుంటున్నారు.హైదరాబాద్ లో మొట్టమొదటి చార్ కోల్ స్టోర్ ని సుసానే ప్రారంభించారు. ఈ స్టోర్ లాంచ్ కి ముఖ్య అతిథిగా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హాజరయ్యాడు. అంతేకాదు సుసానే, ఆమె సోదరుడు జాయేద్ ఖాన్ లకు తన ఇంట్లో ఆతిథ్యం కూడా ఇచ్చాడు. దీనికి ఉబ్బితబ్బిబ్బయిన సుసానే, జాయేద్ అతడి ప్రేమ ఆదరాభిమానాలకు పరవశించి రామ్ చరణ్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. రియల్ సూపర్ స్టార్, లెజెండ్ అంటూ చరణ్‌ని ఆకాశానికి ఎత్తారు. కాగా రామ్ చరణ్ ఇటీవల ముంబై సెలబ్రిటీలతో ఎక్కువ ర్యాపో మెయింటైన్ చేస్తుండడం మనం చూస్తూనే ఉన్నాం. తన వ్యాపార కార్యకలాపాలని ముంబైలోను విస్తరించబోతున్నట్టు వార్తలు వచ్చాయి.అందుకే రామ్ చరణ్ ..హైదరాబాద్ కి విచ్చేసే ముంబై ప్రముఖులకు ఆతిథ్యం ఇవ్వడం, వారికి తెలుగు వారి వంటకాల్ని రుచి చూపించి వారి ప్రేమ, ఆప్యాయతలని చూరగొంటున్నాడని అంటున్నారు.

## పెళ్లిరోజునే పండంటి పాపకు జన్మనిచ్చిన స్టార్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి



**హైదరాబాద్-నవభూమి:** స్టార్ బ్యాడ్మింటన్ ప్లేయర్ గుత్తాజ్వాల , తమిళ నటుడు విష్ణు విశాల్ తమ అభిమానులకు గుడ్ న్యూస్ చెప్పారు. తాము తల్లిదండ్రులైనట్లు సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. గుత్తా జ్వాలా పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చినట్లు విష్ణు విశాల్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఇవాళ తమ 4వ వివాహ వార్షికోత్సవం అని తెలిపారు. ఇదే రోజు తమకు ఆ దేవుడు గిఫ్ట్‌గా పాపను ఇచ్చాడని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.'మాకు ఒక ఆడపిల్ల పుట్టింది. ఆర్యన్ ఇప్పుడు అన్నయ్య అయ్యాడు. ఈ రోజు మా 4వ వివాహ వార్షికోత్సవం. అదే రోజున మేము ఆ భగవంతుడి నుంచి ఈ బహుమతిని అందుకోవడం సంతోషంగా ఉంది' అంటూ ట్వీట్ పెట్టారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్ అవుతోంది. ఇది చూసిన అభిమానులు, నెటిజన్లు, పలువురు సినీ, క్రీడా ప్రముఖులు గుత్తా జ్వాలా- విష్ణు విశాల్ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.2005లో చేతన్ ఆనంద్ ని ప్రేమించి పెళ్లాడిన గుత్తాజ్వాల 2011లో విడిపోయారు. అప్పటినుంచి కెరీర్ పైనే దృష్టిపెట్టిన గుత్తా ఆ తర్వాత తమిళ హీరో విష్ణువిశాల్ తో ప్రేమలో పడింది. ఆ తర్వాత పెద్ద అంగీకారంతో 2021 ఏప్రిల్ 22న వివాహబంధంతో ఒక్కటయ్యారు. ఇక కాస్ట్యూమ్ డిజైనర్ రజనీ నటరాజ్‌తో 2011లో విష్ణు విశాల్ పెళ్లి జరిగింది. కొన్ని కారణాల వల్ల 2018లో వీరు విడాకులు తీసుకున్నారు. ఈ జంటకు ఓ కుమారుడు ఆర్యన్ ఉన్నాడు. ప్రస్తుతం ఆర్యన్ విష్ణు విశాల్ దగ్గరే పెరుగుతున్నట్లు తెలుస్తోంది.

## శ్రేయాస్ అయ్యర్‌పై ట్రోల్స్.. కౌంటర్ ఇచ్చిన శ్రేష్టా అయ్యర్



**బెంగుళూరు నవభూమి:** పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్‌పై ఆన్‌లైన్ ట్రోల్స్ ఎక్కువయ్యాయి. ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుతో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ ఓడిపోయింది. ఆ మ్యాచ్‌లో శ్రేయాస్ పెద్దగా పర్ఫార్మ్ చేయలేదు. దీంతో అతన్ని సోషల్ మీడియాలో టార్గెట్ చేశారు. కోహ్లీ ఫ్యాన్స్ శ్రేయాస్‌పై కామెంట్స్ చేశారు. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీఐ పంజాబ్ నెగ్గింది, కానీ ఏప్రిల్ 20వ తేదీన జరిగిన మ్యాచ్‌లో మాత్రం అయ్యర్ జట్టు ఓటమి పాలైంది.శ్రేయాస్‌ను టార్గెట్ చేయడాన్ని అతని సోదర శ్రేష్టా అయ్యర్ తప్పుపట్టారు. ఆమె తన ఇన్‌స్టా స్టోరీలో రియాక్ట్ అయ్యారు. కుటుంబాన్ని నిందించడం నిరుత్సాహపరుస్తుందని ఆమె పేర్కొన్నారు. స్టేడియంలో ఉన్నా.. దూరంగా ఉన్నా.. తమ మద్దతు జట్టుకు ఉంటుందన్నారు. తనపై వేలి ఎత్తి చూపడం అంటే అది మీ మైండ్‌సెట్‌ను ప్రజెంట్ చేస్తుందన్నారు. లెక్కలేనన్ని మ్యాచ్‌లను ప్రత్యక్షంగా చూశానని, ఎన్నో మ్యాచుల్లో జట్టు విజయం సాధించిందని, కనబడకుండా ట్రోలింగ్ చేయడం అంటే వాస్తవాలను గ్రహించలేకపోవడమే అని శ్రేష్టా తన ఇన్‌స్టా స్టోరీలో చెప్పింది.

నవక్రీడ

## గుజరాత్ టైటాన్స్ గెలుపు జోరు..



**కోల్‌కతా-నవభూమి** ఐపీఎల్‌లో డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్ ప్రయాణం పడుతూ లేస్తూ సాగుతున్నది. ఒక మ్యాచ్ గెలుస్తూ, మరో మ్యాచ్‌లో ఓడుతున్న కోల్‌కతా మళ్లీ అదే పంథాను అనుసరించింది. సొంత ఇలాఖాలో కోల్‌కతాకు మరోమారు చుక్కెదురైంది. సోమవారం ఈడెన్‌గార్డెన్స్‌లో జరిగిన పోరులో గుజరాత్ టైటాన్స్(జీటీ) 39 పరుగుల తేడాతో కోల్‌కతాపై ఘన విజయం సాధించింది. తొలుత కెప్టెన్ శుభ్‌మన్ గిల్(55 బంతుల్లో 90, 10ఫోర్లు, 3సిక్స్‌లు) ధనాధన్ అర్ధసెంచరీకి తోడు సాయి సుదర్శన్(36 బంతుల్లో 52, 6ఫోర్లు, సిక్స్) సమయోచిత ఇన్నింగ్స్‌తో గుజరాత్ 20 ఓవర్లలో 198/3 స్కోరు చేసింది. వీరిద్దరు తొలి వికెట్‌కు 114 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పారు.

అరోరా, రానా, రస్సెల్ ఒక్కో వికెట్ తీశారు. లక్ష్యఛేదనలో కోల్‌కతా 20 ఓవర్లలో 159/8 స్కోరు చేసింది. కెప్టెన్ రహానే(50) అర్ధసెంచరీ మినహా అందరూ ఘోరంగా విఫలమయ్యారు. ప్రసిద్ధ్ కృష్ణ, రషీద్‌ఖాన్ రెండేసి వికెట్లతో కోల్‌కతా పతనంలో కీలకమయ్యారు. గిల్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

గిల్, సుదర్శన్ ధనాధన్:

టాస్ గెలిచిన కోల్‌కతా కెప్టెన్ రహానే బౌలింగ్ ఎంచుకున్నాడు. తాను తీసుకున్న నిర్ణయం తప్పని తెలుసుకోవడానికి రహానేకు పెద్దగా సమయం పట్టలేదు. బ్యాటింగ్‌కు బాగా అనుకూలిస్తున్న పిచ్‌పై గుజరాత్ ఓపెనర్లు గిల్, సుదర్శన్ అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చారు. కోల్‌కతా బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ ఈ ద్వయం బౌండరీలతో విజృంభించారు.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**